దేశంలో పెరిగిపోతున్న మిస్సింగ్ కేసులపట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా పెల్లు బుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్ర తను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆఘ మేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక ఇటీవల చిన్నపిల్లలు పెద్ద ఎత్తున తప్పిపోతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి తప్పిపోతున్నట్లు సమాచారం. 2020లో దేశవ్యాప్తంగా దాదాపు లక్షమందికిపైగా చిన్నారులు తప్పిపోయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. తెలంగాణలో మూడువేల ఏడువందలకుపైగా అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మూడువేల మూడువందల వరకు తప్పిపోయినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే ప్రతి మే నెల25న తప్పిపోయిన చిన్నారుల అంతర్జాతీయ దినంగా జరుపుకుంటున్నారు. ఇలా పిల్లలు తప్పిపోవడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. నగరాలకు వలస వచ్చి పనివెతుక్కోవడంలో పిల్లల భద్రత పట్ల నిరుపేదలు అంతగా శ్రద్ధ చూపలేకపోతున్నారు. మరికొందరు క్లిష్టపరిస్థితుల్లో ఇల్లు విడిచివెళ్లడం, మరికొన్ని సందర్భాల్లో అక్రమ రవాణా దారుల బారినపడడం, అపహరణలు, అల్లర్లు, కుటుంబ కలహాలు తదితర కారణాలతో భయపడి కొందరు పిల్లలు పారిపోతున్నారు. ఇలాంటి వారం దరిని తప్పిపోయిన చిన్నారులుగానే పరిగణిస్తారు. ఇక పిల్లలను అపహరించి అక్రమంగా రవాణా చేసే ముఠాలు కూడా అంతకంతకు పెరిగిపోతున్నాయి. తప్పిపోయిన పిల్లల కేసులకు సంబంధించి ప్రామాణిక, విధివిధానాలు రూపొందించాలని దాదాపు దశాబ్దం క్రితమే సుప్రీంకోర్టు ఆదేశించింది. జువైనల్ జస్టిస్ చట్టం 2015వంటి చట్టాలు బాధిత చిన్నారుల సంరక్షణకు కొంతమేరకు తోడ్పాటు ఇస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ పరంగా కూడా ట్రాక్‌చైల్డ్, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు తప్పిపోయిన పిల్లల స్థితిగతులు గుర్తించేందుకు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు తప్పిపోయిన పిల్లలను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. పిల్లలను తల్లి దండ్రుల చెంతకు చేర్చేందుకు తెలంగాణ పోలీసులు ప్రత్యేక యాప్‌ను రూపొందించి కృషి చేస్తున్నారు. ఇక చిన్నపిల్లలే కాదు ఎంతోమంది పెద్దలు కూడా ఆకస్మికంగా అదృశ్యమైపోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమి జరగదని మరొకపక్క నమ్మకం పెరిగిపోతున్నది. ఇది పోలీసులకు ఇబ్బందికరమైన పరిస్థితే. అదృశ్యమైన కుటుంబ సభ్యులు కూడా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో లేక ఇతర కారణాలతోనో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడిలో ఆ బాధను మరిచిపోతుంటారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేస్తుంటారు. ఇక కొందరు పెద్దలు, ప్రముఖులు, నాయకులు తదితరులు అయితే వర్ధంతి కార్యక్రమాల పేరుతో సభలు, సమావేశాలు పెట్టి వారి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైపోతే, నెలలతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. ఇక పిల్లలు అయితే ఆ తల్లిదండ్రుల గర్భశోకం తీర్చలేనిది, మాటలకు అందదు. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికిఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? ఎప్పటికైనా తిరిగి వస్తారో, రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగురాష్ట్రాల్లో కూడా యేటా వేలాది మంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండా పోతున్నది. కుటుంబ సభ్యులు గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. అందుకు ఎంతో డబ్బు ఖర్చు అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో అందులోనూ తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేస్తారనే భయంతో ఫిర్యాదులు కూడా చేయడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసుశాఖలో దీనికో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

> తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.
>
> నెపోలియన్



> ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.
>
> గ్లాడ్‌స్టన్



## ప్రజావాక్కు

### ట్రస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేకపోయినందుకు, ప్రస్తుత పాలకులకు భిన్నంగా బ్రిటన్ ప్రధాని లిజ్‌ట్రస్ కేవలం నలభైఐదు రోజులకే పదవికి రాజీనామా చేయడం మానవతావాదులనుఆలోచింపచేసింది. ఎన్నికలముందు అలవికాని హామీలను అమలుచేయలేమని తెలిసినాఓటర్ల బలహీనతలను అడ్డుపెట్టుకొని అధికార పగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరే రాజకీయ నాయకులు 'ట్రస్'ను ఆదర్శంగా తీసుకోవలసిన అవశ్యకత ఎంతైనాఉంది. విదేశీబ్యాంకుల్లోఉన్న మననల్లధనం తీసుకువస్తాం, ఆదాయపు పన్ను పరిమితి ఐదు లక్షలకు పెంపు, ఏటా కోటి ఉద్యోగాలంటూ కేంద్రం, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల పూరింపు, మద్యపాన నిషేధం అమలు వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంప్రజలను మోసగించడం కేంద్ర, రాష్ట్రాలకు ఆనవాయితీగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం, వివిధరాష్ట్రాలు ట్రస్‌నిఆదర్శంగా తీసుకోవాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### దాడులను అరికట్టాలి

ప్రపంచంలో అత్యధిక సురక్షిత దేశాలలో ఒకటిగా పేరు పొందిన కెనడా దేశంలో ఇటీవల భారతీయులపై హిందువు ఆలయాలపై జరుగుతున్న వరుస దాడులు అక్కడి ప్రవాస భారతీయులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఇటీవల స్వామినారాయణ మందిరంపై జరిగిన దాడిలో 20మంది భారతీయులు గాయపడిన ఘటనతో ఈ దాడుల తీవ్రత తెలుస్తోంది. గత ఆరునెలల్లో జరిగినదాడులలో ఖలిస్థాన్ ఉగ్రవాదుల హస్తం ఉందని రుజువులు లభించినా అక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయులు జాగ్రత్తగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించి ఊరుకుంటే సరిపోదు. తక్షణం అక్కడి ప్రభుత్వంతో సంప్రదించి భారతీయుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకునేలా చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆలోచించుకోవాలి

ఈ మధ్యకాలంలో కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఎవరైనావారిని వారించబోతే దాడులకు తెగబడుతున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించేవాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో వాళ్లఎంత మానసిక క్షోభని అనుభవిస్తారో ఒక్కసారి ఆలోచిస్తే ఇటువంటి తప్పు చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణా, హైదరాబాద్

### జనరిక్ మందులను వాడాలి

దైనందిన జీవితంలోమందుల వినియోగం నానాటికీ పెరిగిపోతోంది. రోజువారీమందులువాడే దీర్ఘకాలిక రోగాలు పెరుగుతున్నాయి. మందుల ధరాభారం రోగుల కుటుంబాల ఆర్థికస్థితి గతులను మార్చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ ధరకు లభించే జనరిక్ మందులు సాధారణ మందులు లానే పనిచేస్తాయని చెప్పే వైద్యులు కరవయ్యారు. కంపెనీలు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి బ్రాండెడ్ మందులు మాత్రమే వాడాల్సిందిగా రోగులను ప్రేరేపిస్తున్నారు. ఫలితంగా తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు బ్రాండెడ్ మందులు కొని జనాలు జేబులు గుల్లచేసుకుంటున్నారు. జన్ ఔషధ్ కేంద్రాల పనితీరు మెరుగుపరిచి ప్రతీ మండల కేంద్రంలో కనీసం ఒక జనరిక్ మందుల దుకాణం ఉండేలా చర్యలుతీసుకోవాలి. ప్రైవేట్ ఆస్పత్రికి అనుసంధానంగా ఏర్పాటు చేసుకుంటున్న ప్రతీ మందుల దుకాణంలో జనరిక్ మందులు అందుబాటులో ఉంచి ఇక్కడ జనరిక్ మందులు లభ్యమగును అని బోర్డు కూడా ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళంజిల్లా

### ఉద్యోగులకు న్యాయం జరిగేనా?

సిపిఎస్ విధానం అనేదిఉద్యోగుల జీవితంలో చాలా మెసపూరితమైంది. 2003 డిఎస్సీకి ఇది శాపంగా మారింది. ఆరోజు విడుదలైన నోటిఫికేషన్‌లో సిపిఎస్ విధానం గురించి అందులోలేదు. ఉపాధ్యాయుల స్వార్థాన్ని అడ్డంపెట్టుకొని రాజకీయ నాయకులు ఆడిన ఆటలో సమిధులయ్యారు 2003 డిఎస్సీ ఉద్యోగులు. ఏయే రాష్ట్రాలు 2004 కంటే ముందు ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించినా ఫలితాలు ప్రకటించి రాజకీయ కారణాలచే ఆలస్యమై నియామకాలు జరగనప్పుడు వారందరికీ పాత పెన్షన్ వర్తింపచేయాలని మనదేశ అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రాలను ఆదేశించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దానికనుగుణంగా ఉద్యోగులసమాచారాన్ని సేకరించినా నేటికీ ఇంకా రాష్ట్రప్రభుత్వాలు ఈవిషయాన్ని పట్టించుకోకుండా కాలయాపన చేస్తోంది.

-సి.శేఖర్, పాలమూరు

### సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెల సకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్నపరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయోతెలియని అయోమయం. ప్రభుత్వం స్పందించి జీతాలు 1వతేదీన ఇచ్చేలా చర్యలు చేపట్టాలి.

-యాదవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్ధిపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రహసనంగా మారుతున్న ప్రజాస్వామ్యం!

**పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదన్నట్లుగా ఉంది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభ పెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలియకపోలేదు. రాజ్యం వీరభోజ్యం అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలు తు.చ తప్పకుండా అమలు చేస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మరెన్ని అడ్డదారులు తొక్కైనా మద్యం పారించో, డబ్బులు వెదజల్లో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార విద్యలన్ని ప్రదర్శించి విజయలక్ష్మిని దక్కించుకోవాలనే ఏకైక లక్ష్యంగా రాజకీయ నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులేకాదు నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను శృతిమించి పరాకాష్టకు చేరుకోవడం ఆవేదనేకాదు ఆందోళన కలుగుతున్నది. తెలంగాణలో గురువారం జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక ప్రచార సెగలు, పొగలు గ్రామాలను చుట్టుముట్టేశాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆపద మొక్కులు మొక్కుతున్నారు. ఆ ఉప ఎన్నికలో పంపిణీ చేస్తున్న డబ్బు, ఏరులైపారుతున్న మద్యం, ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా! అనే అనుమానం కలుగుతున్నది. కొందరు చోటామోటా నాయకులను వారివారి స్థాయిలను బట్టి ధర నిర్ణయించి కొనుగోలు చేసే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. బుజ్జగింపుల పర్వంలోనే కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు వార్తలు అందుతున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా రికార్డు సృష్టించబోతున్నట్టు చెపుతున్నారు. ఇప్పటికే ఇరువైకోట్ల రూపాయల నగదుకు పైగా పట్టుబడింది. వెదజల్లుతున్న దాంట్లో ఇదిఅత్యంత స్వల్పంగా చెబుతున్నారు. మద్యం, మాంసం అమ్మకాలు మూడు నాలుగు రెట్లు పెరిగిపోయాయి. అక్కడ అయిదువందలు, రెండువేలనోట్లు తప్ప వంద, రెండువందల నోట్లు కన్పించడంలేదు. చిల్లరకు కొరత ఏర్పడింది. నోట్లకట్టలు విప్పినంత సేపు కూడా ఉండడం లేదని ఓ నాయకుడు వాపోతున్నాడు. ఎన్నికల ప్రక్రియపూర్తి అయ్యేసరికి దాదాపు అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదువందల కోట్ల రూపాయలు వెచ్చించవచ్చని అంచనా. ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెడుతున్నా ఇవేమీ ఆగడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనేఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగాతెలంగాణ రాష్ట్రంలో మొత్తంపదహారువందల నలభై తొమ్మిది కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఇరవై శాతానికి మించి దాటలేదు. ప్రతి ఎన్నికల సందర్భాల్లో ఇదే పునరావృతం అవుతున్నది. చట్టాల్లో కొన్ని లోపాలు ఉన్నమాట వాస్తవమే కావచ్చు. మారిన కాలానుగుణంగా చట్టాలను కూడా మార్చాల్సిన అవసరం ఉంది. ఉన్న చట్టాలను ఏమాత్రం అమలు చేస్తున్నారు? సభలు నిర్వహించాలంటే ఇప్పుడు ఖర్చు కోట్లల్లోకి చేరింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో బుధవారం రాత్రి నలుగురు ఎమ్మెల్యేలను కొనేందుకు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్ధమైన బాగోతం ఒకటి వెలుగుచూసింది. అయితే ఇందులో నిజానిజాలు తేలాల్సి ఉంది. వీటన్నింటికంటే మించి లోపభూయిష్టంగా ఉన్న ఫిరాయింపుల చట్టాన్ని సమగ్రంగా మార్చాల్సిన అవసరం ఉంది. మూకుమ్మడిగా

**ఒక్క మాట**

కాని, ఒకరిద్దరుగా పార్టీమారినా అంతకు ముందున్న పార్టీ ద్వారా ఎన్నికైనా, లభించిన పదవులన్నింటికి రాజీనామా చేయాలి. అంతేకాదు ఐదేళ్ల కాలపరిమితికి ఎన్నికైన పదవికి మధ్యలో రాజీనామా చేస్తే ఆ నేతను ఐదేళ్లో, పదేళ్లో ఏపదవికి పోటీచేయడానికి వీల్లేకుండా అనర్హత వేసే విధంగా చట్టం రూపొందించాలి. ఆ ఉప ఎన్నిక నిర్వహణకు అయ్యే ఖర్చు ఆయన వద్ద నుండే వసూలు చేయాలి. అంతేకాదు పార్టీ ఫిరాయింపులలో స్పీకర్ నిర్ణయం కీలకంగా మారింది. అందులో కూడా మార్పులు తీసుకురావాలి. ఇలాంటి కఠినతరమైన చట్టాలు తేస్తే తప్ప ఈ కప్పదాట్లను నిరోధించలేం. ప్రస్తుతం వెలుగుచూసిన ఎమ్మెల్యేల కొనుగోళ్ల డ్రామా వ్యవహారం పరిశీలిస్తే రాజకీయాల్లో నైతిక విలువలు ఎంతటి పతనావస్థకు చేరుకున్నాయో అర్థంఅవుతాయి. అన్నింటికంటే ముఖ్యంగా దర్యాప్తులో డొల్లతనం, పోలీసువ్యవస్థ సామర్థ్యం ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఎందరో న్యాయనిపుణులున్నారు, సలహాదారులు న్నారు. నేరం రుజువు చేయలేకపోతే పోయారు. అందుకు ఎన్నో కారణాలుండవచ్చు. విచారణలో జాప్యం, సాక్ష్యాలు సహకరించకపోవడం, కొన్ని సందర్భాల్లో ఫిర్యాదుదారుడే నిందితులతో రాజీపడడం లాంటి కారణాలు ఎన్నో ఉండవచ్చు. రిమాండ్ రిపోర్టే చట్ట పరిధిలో లేకపోతే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి.? లోపం ఎక్కడ ఉంది? ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణ కేసులో నిందితులను రిమాండ్‌కు పంపడానికి న్యాయమూర్తి నిరాకరించారంటే ఎంత అస్తవ్యస్తంగా రిమాండ్ రిపోర్టు తయారు చేశారో అర్థం అవుతుంది. ఇక ఆ విషయం అలా వదిలిపెడితే ఇంత బాహాటంగా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ అటు ఓటర్ల, ఇటు నాయకుల అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతుంటే ఎలక్షన్ కమిషన్ ఏంచేస్తుందనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఒక్క మునుగోడేకాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా అదేపరిస్థితి. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలుప్రాణం వంటివి. కానీ వాటిని రాను రాను ఇలా ఖరీదైన వ్యాపారంగా మార్చివేశారు. సంపన్నుల గుత్తసొత్తుగా రూపాంతరం చెందాయి. ఓట్లకు, నేతలకు వెలకట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. అందుకే మన పెద్దలు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలో చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ప్రచారం ఎలా చేయాలి? ఎంత ఖర్చుపెట్టాలి? ఎన్నివాహనాలు వాడాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? తదితర విషయాలు స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఇంత పకడ్బందీగా నియమావళి ఉందన్న విషయం చాలా కాలం వరకు దేశంలో అధికశాతం ప్రజలకు తెలియదు. కానీ చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌గా శేషన్ నియామకం జరిగిన తర్వాత కమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు ప్రాముఖ్యత వచ్చింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా, నీతి నిజాయితీతో నిర్భయంగా వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంత పకడ్బందీగా చేయవచ్చునో ఆయన మాటలతో కాకుండా చేతల్లో చూపించారు. కొమ్ములు తిరిగిన నాయకులకు చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు అయితే పగటిపూటే కలలు తెప్పించారు. కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి. ఏతప్పు చేస్తే ఏమూల నుండి కనిపెట్టిచర్యలకు ఒడిగడతారో అనే భయం అభ్యర్థులతోపాటు వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోకపోతే తమ ఉద్యోగాలకే ముప్పు వస్తుందనే భయం అధికారులకు కూడా కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ నేతలపై చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు వెనుకాడలేదు. అయితే శేషన్ తర్వాత అంత తీవ్రస్థాయిలో వ్యవహరించలేకపోయినా క్రమేపీ తగ్గుతూ పాత పరిస్థితిని తెచ్చిపెట్టారేమోననిపిస్తున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాజకీయ వ్యవస్థమీదనే విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థపై అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. ●

# నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్న పాఠశాలలు

కామిడి సతీష్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పాఠశాలల ఖాతాల్లో నిల్వ ఉన్న నిధులను విద్యాశాఖ వెనక్కి తీసుకోవడంతో ప్రధానోపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల ఖాతాల్లో ఉన్న నిధులను గత విద్యాసంవత్సరం మార్చి, ఏప్రిల్ చివరిలో విద్యాశాఖ వాపసు తీసుకుంది. వీటిని వినియోగించుకునే అవకాశం లేకపోవడంతో వెనక్కుపంపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో విద్యాశాఖ అధికారులు రూ.వందల కోట్ల నిధులు వాపసు చేశారు. అధిక ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత నిధులు నిరుపయోగంగా ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. పాఠశాలలు ప్రారంభమై సుమారు ఐదు నెలలు అవుతున్నా నిధుల కేటాయింపు విషయంపై స్పష్టత రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులు బడి నిర్వహణపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని జిల్లాల్లో వేలాది ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలున్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో లక్షలాదిమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. బడుల నిర్వహణకు ప్రతియేటా రెండు విడతల్లో ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుంది. అన్నిజిల్లాలో రెండు సంవత్సరాలకు సంబంధించిన నిధులు వినియోగించని పాఠశాలలకు గ్రాంటు మొత్తాలు ఖాతాలో పడి ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంది. బ్యాంకుల్లో నిల్వఉన్న నగదు మొత్తానికి వడ్డీకూడా జమచేస్తారు. ఈ లెక్కన అన్ని జిల్లాల్లోని అన్ని పాఠశాలలకు కలిపి రూ.వందల కోట్లు ఉన్నట్లు సమగ్రశిక్ష అధికారులు గుర్తించారు. ఏళ్లుగా నిధులు ఉన్నా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా అధిక పాఠశాలలో వినియోగానికి నోచుకోలేదు. కొన్ని చోట్ల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీచైర్మన్లు, సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయనీ ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒకటో తరగతి నుంచి పదో తరగతివరకు ఉన్న పాఠశాలలకు గ్రాంటువిడుదల చేస్తుంది. ఒకటి నుంచి 30లోపు విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 12,500. 31 నుంచి 250 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 25వేలు. 251 నుంచి 500 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 50వేలు. 501 నుంచి 750 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 75వేలు. 751కి పైబడి విద్యార్థులున్న పాఠశాలలకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం గ్రాంటు విడుదల చేస్తుంది. ప్రతి విద్యాసంవత్సరం నవంబరు మాసంలో మొదటి విడత, మార్చి మాసంతో రెండవ విడత గ్రాంటు మంజూరు అవుతుంది. ప్రభుత్వం ప్రతియేడాది విడుదల చేసినగ్రాంటును వినియోగించుకోవడానికి అవసరమైన మార్గదర్శకాలను సూచించింది. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు అవసరమైన చాక్‌పీసులు, డస్టర్లు, రిజిస్టర్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లెక్కల జిరాక్సులు, రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవం, ఇతర జాతీయ దినోత్సవాల సందర్భంగా ఉత్సవాలు నిర్వహణకు, పాఠశాలకు అవసరమైన సందర్భాల్లో సున్నాలు వేయడం, చిన్న చిన్న మరమ్మతులకు సంబంధిత గ్రాంటునుంచి నిధులు వినియోగించుకునే అవకాశాలున్నాయి. విద్యాసంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడంతో కొన్ని పాఠశాలల్లో ఖర్చు చేయలేకపోతున్నారు. నిధులు వచ్చిన తర్వాత తీసుకోవచ్చులే అని ముందుగా ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చిస్తున్నారు. నిధులువచ్చిన తర్వాతవాటిని తీసుకోవాలని అనుకుంటే కొందరు ఎస్ఎంసి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాఠశాల నిర్వహణకు అవసరమైన నిధులవ్యయం ప్రధానోపాధ్యాయులకు కష్టతరంగా మారుతోంది. దీనికితోడు ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో గల పాఠశాలగ్రాంటు నిర్వహణ బ్యాంకు ఖాతాలకు ప్రధానోపాధ్యాయుల, ఎస్ఎంసి చైర్మన్ల రద్దు చేసుకున్నారు. కొత్త ఖాతాలను తెరవడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఎక్కువగా కెనరా బ్యాంకులో ఈసారి ఖాతాలు తెరిచారు. ప్రభుత్వపాఠశాలల నిర్వహణకు అవసరమైన గ్రాంటు సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి. గ్రాంటు లేకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల నిర్వహణ కష్టతరంగామారుతోంది. చిన్న చిన్న సమస్యలకు నిధులవ్యయం తలనొప్పిగా తయారైంది. ప్రస్తుత విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం గ్రాంటుమంజూరు చేయలేదు. అనేక జిల్లాల్లోని పాఠశాలల్లో గత యేడాది కెనరా బ్యాంకులో ప్రధానోపాధ్యాయులు, యస్ఎంసి చైర్మన్‌తో సంయుక్తంగా ఖాతా తెరవడానికి ఫొటోస్, అప్లికేషన్స్ సమర్పించారు. డబ్బులు మాత్రం జమకాలేదు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జేబులనుండి సొంత డబ్బులుఖర్చుపెడుతూ ఉన్నారు. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో బ్యాంక్ అకౌంట్ తెరచిన వారి అకౌంట్‌లో డబ్బులు జమచేయాలి. ●

# గవర్నర్ వ్యవస్థ కేంద్రం చేతిలో కీలుబొమ్మ?

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

భారత రాజ్యాంగం ప్రకారం గవర్నర్ వ్యవస్థ కేవలం నామమాత్రపు అధికారాలు గల అలంకార ప్రాయమైన పదవి మాత్రమే. ముఖ్యమంత్రి అధ్యక్షతనగల మంత్రి మండలి సలహాల ప్రకారమే గవర్నర్ నడుచుకోవాలి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఇతర శాసనసభ సభ్యులు ప్రజల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు. వారు ఉభయ సభల్లో ప్రజల సంక్షేమానికి ఉద్దేశించి బిల్లులను ప్రవేశపెట్టి, చర్చలుజరిపి మెజారిటీ సభ్యుల ఆమోదంతో పాస్ చేసిన వాటిని గవర్నర్ సంతకం కోసం పంపినప్పుడు, వాటిని గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించవలసిందే. ఏమైనా సందేహాలు వుంటే గవర్నర్ వాటిని నివృత్తి చేసుకోవచ్చు. లేదా తగిన సూచనలతో తిరిగి పునర్ విచారణ జరపమని శాసనసభకు తిప్పి పంపవచ్చు. సవరణలతో గానీ లేదా యధాతథంగా గానీ తిరిగి బిల్లును శాసనసభ ఆమోదిస్తే విధిగా గవర్నర్ ఆమోదం తెలపవలసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా ఉండవలసిన ఉన్నత రాజ్యాంగంపదవి తరచుగా ఇలా వివాదాస్పదం కావడం శోచనీయం. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన చట్టం రాజ్యాంగ బద్ధంగా లేకపోతే కోర్టులు అవి చెల్లవని తీర్పులు ఇస్తాయి. అంతేగానీ గవర్నరు రాష్ట్ర ప్రభుత్వ బిల్లులపై తీర్పులు చెప్పడం తన విధికాదు. గవర్నర్ నేరుగా రాష్ట్రపతికి బాధ్యత వహిస్తాడు. అంతేకానీ కేంద్ర హోంమంత్రికో, ప్రధాన మంత్రికో బాధ్యత వహించడు. కానీ ప్రస్తుత గవర్నర్లు పూర్వాశ్రమంలో తమ రాజకీయ పార్టీకి చెందిన వారే కావడంతో వారు స్వతంత్రంగా, స్వేచ్ఛగా పార్టీ విధేయతతో సంబంధం లేకుండా వ్యవహరించలేకపోతున్నారు. అందుకే గవర్నర్లు కేంద్ర హోంమంత్రిని, ప్రధానమంత్రిని కలిసి తగిన సూచనలతో, సలహాలతో నడుచుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ పార్టీ ప్రయోజనాల కోసం గవర్నరు వ్యవస్థను ప్రభుత్వ ఏజెంట్లుగా వాడుకుంటుంది. గవర్నర్ల నియామకం రాజకీయ పార్టీలకు అతీతంగా జరగాలి. ఆయా రంగాలలో సమాజ సేవకులను, మేధావులను, శాస్త్రవేత్తలను నియమించాలి. వారు నిష్పాక్షికంగా, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. ఉన్నత వ్యక్తిత్వంతో రాష్ట్ర ప్రథమ పౌరుడిగా నడుచుకోవాలని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలోనే సూచనలు చేసింది. గవర్నర్లు రాజకీయ పునరావాసం కోసం, వృద్ధనాయకులను తమ ఏజెంట్లుగా కేంద్రం నియమిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్దనోరుతో పెడబొబ్బలు పెడుతూ గవర్నరు ఏకపక్ష నిర్ణయాలను విమర్శించిన



చిన వారే తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే గవర్నరు వ్యవస్థను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో గల రాష్ట్రాలను ఇబ్బందులు పెడుతున్నారు. తాజాగా కేరళలో ఎల్.డి.యఫ్.ప్రభుత్వం రూపొందించిన శాసన సభ ఆమోదించిన 'విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లు'పైసంతకం చేయకుండా, పునర్ సమీక్ష కోసం సభకు తిరిగి పంపకుండా తీవ్ర జాప్యం చేయడం, పైగా తన చర్యను ప్రశ్నిస్తే గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ మంత్రులపై చర్య తీసుకుంటానని బెదిరిస్తున్నారు. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయనకు అలాంటి అధికారం లేదు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఈ విషయం తెలియదా? తెలంగాణలో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ శాసనసభ ఆమోదించిన 8 బిల్లులు సంతకం పెట్టకుండా గత ఆరువారాలుగా పెండింగ్‌లో పెట్టడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గతంలో కూడా తాను తలచుకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టగలనని, తనకు విస్తృత అధికారాలు ఉన్నాయని వ్యాఖ్యానించడం 'ఇగో'ల సమస్యగా కనపడుతుంది. 1983లో ఆనాడు ఎన్టీరామారావును పదవి నుండి తొలగించి గవర్నర్ రామ్‌లాల్ అబాసుపాలు అయ్యాడు. అలాగే 2005లో బీహార్‌లో 'బూటాసింగ్' జార్ఖండ్‌లో 'సిబ్తెరజీ' తమకు లేని అధికారాలను ఊహించుకొని గవర్నర్ వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. అలాగే గత కొంతకాలంగా గోవా, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, కర్ణాటక, మేఘాలయ, బీహార్ గవర్నర్లు తీసుకున్న నిర్ణయాల పట్ల అనేక విమర్శలు వచ్చాయి. పశ్చిమబెంగాల్‌లో మమతాబెనర్జీకి ఆనాటి గవర్నర్ 'జగదీప్ ధన్ ఖడ్' వివాదాలు అందరికీ తెలిసిందే. నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు గవర్నర్ 'భగత్‌సింగ్ కోశ్యారీ' మధ్య తలెత్తిన వివాదం గవర్నరు పనితీరుపై విమర్శలువచ్చాయి. ఇప్పుడు తమిళనాడు, పంజాబ్ ముఖ్యమంత్రులు కూడా ఆయా రాష్ట్రాల గవర్నర్లతో నిత్య వివాదాలతో మునిగితేలుతున్నారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో కీలక పాత్ర వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నరు రాజ్యాంగబద్ధంగా నడుచుకొంటేనే ప్రజాస్వామ్యం గౌరవంగా మనగలుగుతుంది. గతంలో గవర్నర్ వ్యవస్థ పనితీరుపై అనేక సంస్థలు అనేక విలువైన సూచనలను చేశాయి. వాటిని ఆచరణలో పెట్టడంమంచిది. ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించాలి. గవర్నరుకు ఇవ్వవలసిన గౌరవాన్నిచ్చితీరాలి. రాజ్యాంగపరమైన మర్యాదను, విధి, విధానాలను పాటించాలి. ముఖ్యమంత్రి రాష్ట్రపాలనకు సంబంధించిన రిపోర్టులను తప్పక గడువులోగా సమర్పించాలి. పదవులు, హోదాలు శాశ్వతం కాదు. పరస్పర గౌరవం, మానవతాసంబంధాలు ఎవరైనా పాటించాల్సిందే. ●




ప్రభాతవార్త, విశాఖపట్నం

# నవంబర్ 12న విశాఖ రైల్వేజోన్‌కు శంకుస్థాపన

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం విశాఖ రైల్వేజోన్ నెరవేరే సమయం ఆసన్నమైందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను ఆయన వెల్లడించారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సీఎం జగన్మోహన్‌రెడ్డితో కలిసి నవంబర్ 12న శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. దీంతోపాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహిం చనున్నారని అన్నారు. నవంబర్ 11, 12 తేదీల్లో విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించనున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ 3వ యూనిట్‌ను సీఎం జగన్మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారన్నారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్‌కు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ 2008లో శ్రీకారం చుట్టారని, నేడు ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పూర్తి సామర్థ్యంతో దాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. అరగుండు గంజాయి పాత్రుడు గొలుసులు తెంపుకుని మళ్లీ మొరుగుతున్నాడని మండిపడ్డారు. తెలుగు దొంగల పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లక్ష కోట్ల భూ ఆక్రమణలు జరిగాయని అన్న అయ్యన్న దమ్ముంటే వాటి సంగతి బయటపెట్టాలని డిమాండ్‌చేశారు. అయ్యన్న పిచ్చి కూతలే నిన్ను ఓడింయాలని అయినా సిగ్గు రాలేదని అయ్యన్న పాత్రుడుపై మండిపడ్డారు. కాకినాడలో ఐఐఎఫ్టీ తాత్కాలిక క్యాంపస్ ప్రారంభించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. క్యాంపస్ శాశ్వత భవనం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయడానికి కామర్స్ మంత్రిత్వశాఖకు తగినంత నిధులు తక్షణమే కేటాయించాలని కోరారు.





విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

26

# వార్త

శనివారం 29, అక్టోబర్ 2022




# అట్టుడికిన నగరం

- 2 వేల మందితో పోలీసుల భారీ బందోబస్తు
- పోలీసు వలయంలోకి రుషికొండ

(ప్రభాతవార్త-విశాఖ క్రైం)

విశాఖ నగరం పోలీసుల ఆంక్షల నడుమ అట్టుడికిపోయింది. టీడీపీ నాయకత్వం రుషికొండ సందర్శనకు పిలుపునివ్వడంతో శుక్రవారం విశాఖలో హైటెన్షన్ నెలకొంది. రెండు వేల మంది పోలీసుల రక్షణ వలయంగా ఏర్పడ్డారు. రుషికొండ పరిసర ప్రాంతమంతా పోలీసు వలయంలోకి వెళ్లిపోయింది. ఇటీవల జనసేన అధినేత పవన్ రాకతో విశాఖలో ఏర్పడిన పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని నగర పోలీసులు పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టారు. పొరుగు జిల్లాల నుంచి 1400 మంది సిబ్బందిని రప్పించింది. గురువారం సాయంత్రం నుంచే టీడీపీ నేతలు బయటకు రాకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ పార్టీ ముఖ్యనేతలు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ తదితర నేతల ఇళ్ళ వద్ద పహారా పెంచారు. దిగువ శ్రేణి నాయకుల్లో కొంతమందిని ఇప్పటికే పోలీసులు ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు. పర్యావరణ పరిరక్షణకు విరుద్ధంగా రుషికొండను తొలిచేశారని.. అందుకే అక్కడకు వెళ్తున్నామని టీడీపీ నేతలు చెప్పినప్పటికీ... అనుమతి లేకుండా ఎలా వెళ్తారంటూ అన్ని ముఖ్యకూడళ్లలో శుక్రవారం ఉదయం నుంచే పోలీసులు కాపుకాశారు. మరోపక్క గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ఓ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రానుండడంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తుండడంతో 'గీతం' పోలీసుల వలయం మధ్యే కనిపించింది. ఎన్టీఆర్ శత జయంతి నేపథ్యంలో అక్కడ ఓ కార్యక్రమం వుండడంతో రుషికొండ సందర్శనకు టీడీపీ నేతలకు అనుమతి ఇవ్వలేదని పోలీసులు స్పష్టం చేశారు.

# విశాఖలో టెన్షన్.. టెన్షన్

- పోలీసుల వలయంలో రుషికొండ - పోలీసుల కఠిన ఆంక్షలు - ఎక్కడికక్కడ టీడీపీ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలు - రుషికొండ నుంచి బీచ్‌రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను మూసివేసిన వైనం



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తెల్లవారునుంచే టీడీపీ నేతలు అరెస్టులతో పరిస్థితి టెన్షన్ టెన్షన్‌గా మారింది. ఉత్తరాంధ్ర సమస్యలపై పోరుబాట పేరుతో విశాఖ రుషికొండపై అక్రమ నిర్మాణాలపై టిడిపి నిరసనకు పిలుపునిచ్చింది. సందర్శన నిమిత్తం తెలుగుదేశం తలపెట్టిన పోరుబాటపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. నేతలెవ్వరూ విశాఖ రాకుండా ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడే పోలీసులు... అడ్డుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగానే గృహ నిర్బంధాలు చేశారు. విశాఖలో ఉన్న నాయకుల కదలికలపైనే నిఘా ఉంచి. వారు తమ కనుసన్నల్లోనే ఉండేలా చర్యలు చేపట్టారు. కీలక నేతలు చాలామందిని హౌస్ అరెస్ట్ చేశారు. కొందరిని బలవంతంగా స్టేషన్లకు తరలించారు. పోలీసులతో టిడిపి శ్రేణులు వాగ్వాదానికి దిగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా కనిపించింది.



**పోలీసుల చర్యలను నిలదీసిన టీడీపి శ్రేణులు...**

రుషికొండలో తవ్వకాలు, అక్రమ కట్టడాలు, దసపల్లా భూములు, పేదల స్థలాల ఆక్రమణ వంటి అంశాలపై పోరాటం చేస్తున్న తమపై పోలీసులు దాడులు చేయడం ఏంటని టీడీపీ శ్రేణులు పోలీసులను నిలదీశారు. విశాఖలోని మొత్తం ఆరు చోట్ల నిరసనకు టీడీపీ పిలుపునిచ్చింది. దీంతో విశాఖ సహా ఉత్తరాంధ్ర జిల్లాల

మిగతా 7లో

# గీతంలో ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవం

## ముఖ్యఅతిధిగా హాజరైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్



అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలసీతారామన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు సంక్షేమం- సుపరిపాలన అనే అంశంపై ఎన్‌టిఆర్ స్మారక ఉపన్యాసం చేశారు. అభివృద్ధిలో ముందెన్నడు వివిధ పథకాలను అమలుచేస్తోందని ఆమె తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అటల్ పెన్షన్ యోజన ద్వారా భీమా మొత్తాన్ని అందించగలిగామని అలాగే వివిధ వర్గాల ప్రజలకు కావలసిన రాయితీలు అందించామని తెలిపారు. పాతకాలం నాటి 1500కు పైగా చట్టాలు దుర్వినియోగం కాకుండా రద్దు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన ద్వారా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఉచిత పథకాలు రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందు పరచే సమయంలో అంత నిధులు ఆ రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం భరించ గలిగే స్థితిలో ఉందా లేక అప్పులతో సంక్షేమ పథకాలు అమలుచేసే ఆలోచన చేస్తోందా ప్రజలు గమనించాలన్నారు. అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పన్ను చెల్లింపు దారుల ప్రతి రూపాయిని ఆలోచించి ప్రజాప్రయోజనాలకే ఖర్చు చేస్తుందని తెలిపారు. లోకసత్తా వ్యవస్థాపకుడు

మిగతా 6లో




# ట్యాక్స్ చెల్లింపుదారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



ప్రభాతవార్త, విశాఖపట్నం

నిర్ణీత సమయంలో పన్నులు చెల్లింపు చేస్తున్న వ్యాపారస్తులు, పారిశ్రా మిక వేత్తలు దేశ రక్షణకు పాటు పడుతున్న జవాన్‌లతో సమానమని రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజేం ద్రనాథ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఉడా చిల్డ్రన్స్ థియేటర్‌లో వివిధ రంగాల పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, వాణిజ్య సంఘాల సభ్యులు, ఛార్టెడ్ అకౌంటెంట్లతో ఏర్పాటు చేసిని ట్రేడ్ అడ్వయిజరీ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పరిపాలనకు రెవెన్యూ ముఖ్య కారణమని, వ్యాపారస్తులు నిర్ణీత సమయంలో ఎవరైతే పన్ను కడుతున్నారో వారే నిజమైన దేశ భక్తులన్నారు. పన్ను చెల్లింపుదారులు పన్ను జయచేయుశాఖల అధికారులు సమన్వయంతో చర్చించేందుకు ట్రేడ్ అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై వ్యాపారస్తుల ఇబ్బందులు, సూచనలను తీసుకోవడం జరుగుతుందన్నారు. వాణిజ్య పన్నుల శాఖలో పాలనాపరమైన నిర్ణయాల అమలుకు నూతన వరవడిని తీసుకురావడం జరిగిందన్నారు. పరిశ్రమలు స్థాపించే వారికి నైపుణ్యంతో కూడిన సిబ్బందిని ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫర్ ఫైనాన్స్ ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ రెవెన్యూ రాబడి, రెవెన్యూ వసూలు చేసే విధానం, ఖర్చు చేసే విధానం తదితర అంశాలపై ప్రభుత్వ పరిపాలన ఆధారపడి ఉంటుందన్నారు. టాక్స్ చెల్లిస్తూ ప్రభుత్వ పాలనకు సహకరించే పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులకు ఇబ్బందులు ఉండకూడదని, వ్యాపారానికి అనుకూల పరిస్థితులు కల్పించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ,, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, పి.రవీం ద్రబాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ ఎం. గిరిజాశంకర్, కమిషనర్ కె.రవిశంకర్, ఫైనాన్స్ సెక్రటరీ కెవివి సత్యనారాయణ, జాయింట్ కమిషనర్ విశాఖపట్నం డివిజన్ 1 డాక్టర్ బి.నాగార్జునరావు, డివిజన్-2 ఎం.సుధాకరరావు, సిబ్బంది, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎంఆర్‌డీఎలో తాండవిస్తున్న అవినీతి

- కోట్లలో అక్రమాస్తులు కూడబెడుతున్న ఉద్యోగులు
- తాజాగా మరో అవినీతి అనకొండ యవ్వారం బట్టబయలు
- ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో శోభన్ బాబుకు భారీగా స్థిరాస్థులు
- పనిచేసిన ప్రతి చోటా ఇళ్లు... నివాస. వాణిజ్య స్థలాలు
- ఏసీబీ సోదాల్లో గుర్తించిన ఆస్తుల విలువ రూ. 10 కోట్ల పైనే
- ఏసీబీ దాడుల నేపథ్యంలో కొందరు అక్రమార్కులకు దడ



7లో

విశాఖ మహానగరం అవినీతి రొచ్చులో కూరుకుపోతోంది. ఎక్కడ చూసినా అవినీతి రాకాసి జడలు విచ్చుకుంటోంది. బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, లంచగొండితనం తదితర జాడ్యాలు పెచ్చుమీరిపోతున్నాయి. ఏదో ఒక విధంగా ధనార్జన చేయాలన్న తపనే తప్ప, నీతి నిజాయితీలతో పనిచేయడం ద్వారా ధర్మబద్ధమైన ఆర్జన చేయాలన్న తత్వం రానురాను కొడిగట్టిపోతోంది. ధనం ఎలా సంపాదించామని కాక.. ఎంత సంపాదించామన్నదే ముఖ్యమైపోయిందన్నట్టుగా తయారైంది పరిస్థితి. అందువల్లనే విశాఖలో ఎక్కడ చూసినా అవినీతి తాండవిస్తోంది. అవినీతి నీ వెక్కడ? అంటే ఇదిగో ఇక్కడే ఉన్నాగా అన్నట్టుగా, అవినీతి సర్వాంతర్యామి అయిపోతోంది. ఎక్కడో ఏ కొద్ది శాతంగానో నీతి.. అక్కడక్కడా మినుకు మినుకుమంటోంది. అవినీతి మకిలి అంటని మహానుభావులు ఎందరో ఉన్నప్పటికీ, అలాంటి మంచి వారిని మించి అవినీతిపరులే అధికమైతే మొత్తంగా అవినీతిదే రాజ్యమైపోతుంది. ముఖ్యంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఎ)లో అవినీతి తాండవిస్తోంది. తాజాగా అవినీతి నిరోధక శాఖ చేపట్టిన దాడుల్లో విఎమ్మార్డీయే ప్లానింగ్ అధికారి వర్ధనపు శోభన్‌బాబు కూడబెట్టిన అక్రమాస్తులు బయటపడ్డాయి. గతంలో కూడా వుడాలో అనేకమంది అక్రమార్కుల అవినీతి చిట్టాను ఏసీబీ బయటపెట్టింది. అవినీతి నిరోధానికి, లంచగొండుల ఆట కట్టించడానికి ఎన్నో గట్టి చట్టాలున్నా పరిస్థితిలో మార్పు ఉండడం లేదు. అవినీతిని అంతం చేసేస్తామని ప్రభుత్వాలు, పాలకులు గొప్పగా చెప్పకుంటున్నప్పటికీ ఆచరణలో మాత్రం అవినీతి అంతకంతకు పెరిగిపోతూనే ఉంది. ఎవరెన్ని చర్యలు తీసుకుంటున్నా అవినీతి జాడ్యం మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో సమసిపోకపోవడమే విచారకరం.

# తిరుపతి యాత్రికులకు శుభవార్త



శ్రీకాకుళం రోడ్- తిరుపతి మధ్య ప్రత్యేక రైలు

7లో

# నర్సింగ్ సేవలు మెరుగుపడాలి

- వైద్యులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలి
- ప్రభుత్వ సమయంలో వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ చేయరాదు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

కేజీహెచ్‌లో నర్సింగ్ సేవలు మెరుగుపడాలని, వైద్యులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కేజీహెచ్‌లోని అన్ని విభాగాధిపతులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధ్యక్షతన కేజీహెచ్‌లోని అన్ని విభాగాధిపతులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వైద్య రంగంలో అభివృద్ధి కొరకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి కేజీహెచ్‌ను మరింతగా అభివృద్ధి చేయాలని అన్నారు. కేజీహెచ్‌లో ప్రతి విభాగాధిపతి తమ పరిధిలోని అన్ని వార్డుల్లో కనీస సౌకర్యాలు ఉండేటట్టు చూసుకోవాలని ఆదేశించారు. దీనికోసం ప్రతి విభాగానికి ఒక లక్ష రూపాయలు వంతున 46 విభాగాలకు గాను మొత్తం 46 లక్షలు కేటాయిస్తున్నట్టు తెలిపారు. సమయాభావం కలగకుండా ఈ నిధులను వినియోగించి కనీస సౌకర్యాలు నిత్యం రోగులకు అందేటట్టు చేయాలన్నారు. ఏ సమస్య కలిగినా తనకు తెలియజేయాలని అన్నారు. కేజీహెచ్‌లో సమూల మార్పులు చేసి నాణ్యత కలిగిన సేవలు ప్రజలకు అందించేందుకు ప్రతి వైద్యుడు, సిబ్బంది భాగస్వాములు కావాలని అన్నారు. హెచ్.ఓ.డీలు, యూనిట్ ఇంచార్జిలు, మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది విధిగా సమయ పాలన పాటిస్తూ సేవలు అందించాలని సూచించారు. విధుల సమయంలో వైద్యులు ప్రైవేటు ప్రాక్టీసు చేసినట్టయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ప్రైవేటు ఆసుపత్రిని తనఖీ చేయాలని ఆదేశించారు. వైద్యులు గైడ్‌లైన్స్ ప్రకారం రోగులకు సంతృప్తికరమైన సేవలను అందించాలని, ప్రతి రోగి పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నర్సింగ్ సేవలు మరింతగా మెరుగు పరచాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సరిగా లేదని, సక్రమంగా చేయాలని అన్నారు. ప్రతి వార్డులో నర్సింగ్ సిబ్బంది రోగుల పట్ల అంకిత భావంతో పనిచేసి సమయానికి మందులు అందిస్తూ రోగులు త్వరగా కోలుకునేలా సేవలు అందించాలని కోరారు. వార్డు మొత్తం ఎప్పుడూ పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలని అన్నారు.

### సమయ పాలనలేని కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సిబ్బంది..

కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సిబ్బంది విధుల నిర్వహణ సక్రమంగా లేదని నర్సింగ్ సిబ్బంది చెప్పగా కలెక్టర్ అందుకు స్పందిస్తూ సంబంధిత ఏజెన్సీ సిబ్బందిని నిర్దేశిత సమయానికి పారిశుధ్య పనులు ప్రతిరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో ఏజెన్సీని రద్దు చేస్తానని హెచ్చరించారు. ప్రతి వార్డులో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని మరమ్మతులు ఉన్నట్టయితే ఎంఎస్ఐడీసీ ద్వారా ఎప్పటికప్పుడు బాగు చేయించాలని కలెక్టర్ సూపరింటెండెంట్ మైధిలికి సూచించారు. అనుమతి పొందిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. మైథిలి, ఎంఎంసీ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బిఎ నాయుడు, వైద్యాధికారులు, వైద్యులు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# గాజువాక సిఎంఆర్ సెంట్రల్‌లో ఐనాక్స్ స్క్రీన్ ఘనంగా ప్రారంభం

## ఐనాక్స్ థియేటర్లను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్





గాజువాక, అక్టోబర్ 28, ప్రభాతవార్త

గాజువాకలోని మొట్టమొదటి మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ సీఎంఆర్ సెంట్రల్‌లో అత్యాధునికమైన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఐనాక్స్ స్క్రీన్స్‌ను ఏపీ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం ప్రారంభించారు. విశాఖపట్నం మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఈ కార్యక్రామన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ పాల్గొని వివిధ స్క్రీన్లను ప్రారంభోత్సవం చేశారు. గాజువాక పరిసర ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సరికొత్తగా వినోదం, ఫుడ్, షాపింగ్ గేమింగ్, తదితర విభాగాలన్నీ ఒకేచోట సిఎంఆర్ సెంట్రల్ మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలాజీ, ఐనాక్స్ రీజనల్ డైరెక్టర్ సౌత్ మోహిత్ భార్గవ్, ఐనాక్స్ క్లస్టర్ మేనేజర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవం

5వ పేజీ తరువాయి



జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ స్వర్గీయ నందరమూరి తారకరామారావు దీర్ఘకాలిక ప్రయోజనాలతో నాడు సంక్షేమ పథకాలు అమలు చేసారని ప్రజల భాగస్వామ్యం సాధికారికత ద్వారా పథకాలు విజయవంతం కావాని భావించేవారని తెలిపారు. నేటి ప్రభుత్వాలు ఓట్లు దండుకోవడానికే సంక్షేమ పథకాలు అప్పుచేసి మరి అమలుచేయడం విచారకరం అన్నారు. ప్రభుత్వాలు తాము చేయాల్సిన పనులనుపూర్తిగా మరిచిపోయి వృధా ఖర్చు ఎక్కువ చేయడంతో పాటు ప్రజల పై మోపలేని రుణభారాన్ని పెంచుతున్నాయన్నారు కుహనా సంక్షేమ పథకాలు ప్రజల అభివృద్ధి చెందకుండా బానిసలుగా ఓటు బ్యాంకుగా మారుస్తున్నాయన్నారు. రుణాలు ద్వారా సేకరించే మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకే ఉపయోగించాలన్నారు. రానున్న ఎన్నికల అభివృద్ధి సంక్షేమ పథకాల రాజకీయ హామీలు మధ్య పరిక్షవంటివన్నారు. కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సంక్షేమం-సుపరిపాలన స్వర్గీయ నందమూరి తారక రామారావుతోనే ఆంధ్రప్రదేశ్‌లో ఊపిరి పోసుకుందన్నారు. ఎన్‌టిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంఘ సంస్కర్తగా ఎన్‌టిఆర్ రాజకీయాలలో సంస్కరణలను తీసుకువచ్చారని తెలిపారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు మహిళలకు ఆస్తి హక్కు, రిజర్వేషన్‌లు ఎన్‌టిఆర్ ప్రజల కోసం ఎంతగా తపన పడేవారో తెలియజేస్తామన్నారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను ఏడాది పాటు ఆయనకు నచ్చిన కళలతో ప్రతినెల ఒక్కొక్క జిల్లాలో నిర్వహించదలచామన్నారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్, సింబోసిస్స్ ఓ నరేష్‌కుమార్, ఇండియన్ స్కూల్ ఆఫ బిజినెస్ డీన్ మదన్ పిల్లుట్ల హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్‌ప్రతిమ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అలాగే సమాజ సేవలు అందిస్తున్న పలువురిని సన్మానించారు.





# మౌళిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయం

## మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



వార్డులో మౌళిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నట్టు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం జోన్ 5 పరిధి 57వ వార్డులో సుమారు రూ.69.80 లక్షల వ్యయంతో వార్డు అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఆడారి ఆనంద్, కార్పొరేటర్ ముర్రు వాణితో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని మాట్లాడుతూ, ప్రతి వార్డులో మౌళిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నట్టు వివరించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరంపై ఉన్న అభిమానంతో నగర అభిశృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందని, విశాఖపట్నం పరిపాలనా రాజధాని అయితే.. నగరం మరింత సుందరంగా తీర్చిదిద్దగలమన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో పాటు వైసీపీ నాయకులు కూడా పాల్గొన్నారు.



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను శుక్రవారం పోర్టు గెస్ట్‌హౌస్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

# ఘనంగా సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 39వ వార్డులో పున్న వివేకానంద వృద్ధాశ్రమంలో స్వామి వివేకానంద శిష్యురాలు సిస్టర్ నివేదిత(ఎలిజబెత్ మార్గరెట్ నోబెల్) జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ నివేదిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, భారతదేశం గొప్పతనం గురించి తెలుసుకొని.. దేశం ఔనత్యం గురించి భారతీయులందరికీ తెలియజేసిన మొదటి విదేశీ మహిళ సిస్టర్ నివేదిత అని వివరించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూరాడ అప్పారావు, డివిఎస్ ఆగర్వాల్, బాలాజీరావు, సోంబాబు, మహిళా సభ్యులు ఉమాదేవి, రాణి, స్వాతి, సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వరూపానందేంద్ర స్వామి జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథిలుగా అక్కరమాని విజయనిర్మల వెంకటరావు

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర స్వామి జన్మదినం పురస్కరించుకొని ముందుగా స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఇందిరానగర్ ఆనంద్ మార్గ ఆశ్రమంలో శుక్రవారం వార్డు ఇంచార్జ్ జగ్గుపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో చిన్నారులకు రొట్టెలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకటరావు దంపతులు హాజరై వాళ్ళ చేతుల మీదుగా చిన్నారులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ స్వామ్యానంద అవధూత, పివి నారాయణరావు, పార్టీ సీనియర్ నాయకులు వైదా నారాయణరావు, మన్యాల వెంకటరమణ, మొల్లి హేమంత్, మామిడి కన్నారావు, జనసేన రజని, మదకం కుమారి, కారుమూడి రాధా, మహంతి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 8 గంటల నుండే తెరవనున్న జూ ద్వారాలు

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని శనివారం ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల సందర్శకుల కోసం సాధారణ సమయం కన్నా ఉదయం 8 గంటలకే జూ ద్వారాలు తెరవనున్నట్లు జూ క్యూరేటర్ నందని సలారియా ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులను అనుమతిస్తున్నామని, జూ పార్కు లోపలికి ఎలాంటి బాణసంచా, పేలుడు పదార్థాలు, ప్లాస్టిక్‌లు తీసుకురావద్దని, ఈ వస్తువులను లోపలికి అనుమతించమన్నారు. నిషేధిత వస్తువులను తీసుకువచ్చినా లేదా జూ ప్రాంగణంలో ఆ వస్తువులతో కనిపించిన జరిమాన విధిస్తామని హెచ్చరించారు. అన్ని వాహనాలు మరియు సందర్శకులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతిస్తామని, పండుగ దృష్ట్యా సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసి సెక్యూరిటీని కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

# జగనన్న కాలనీ నిర్మాణాలు డిసెంబర్ నాటికి పూర్తిచేయాలి

మాకవరపాలెం అక్టోబరు 28 ప్రభాతవార్త



ఉపాధి కూలీలకు మంచి రేటువచ్చేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టరు వరిపటాన్‌శెట్టి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పెద్దిపాలెంలో జీడిమామిడి తోటలకు చుట్టూర ట్రెచ్‌లు తవ్వకాలు నేరుగా పరిశీలించారు. ఇటువంటి పనులు చేయడం వలన ఉపాధి కూలీలకు రోజువారి ఎంత వస్తుందిన అయన అడిగారు. దీనిపై సిబ్బంది సమాదానం చెబుతూ రోజువారి రూ.220 వస్తుందని చెప్పారు. దీంతో కలెక్టర్ ఒకింత ఆశ్చర్యం వ్యక్తపరుస్తూ ఇటువంటి పనులను గుర్తించి కూలీలకు గిడుబాటు ధర వచ్చేలా సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్కడ నుంచే ఉపాధి పథకం పి,డి కలెక్టర్ మాట్లాడారు. ఇటువంటి పనులు చేపట్టాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ పెద్దిపాలెం శరవేగంగా జరుగుతున్న జగనన్న కాలనీని సందర్శించి అయన అక్కడ జరుగుతున్న పనులపట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. జగనన్న కాలనీ పనులు డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిడిఓ అరుణశ్రీ ఎంపిడిఒ ఉదయశ్రీ అన్నిశాఖ అధికారులు పెద్దిపాలెం వైసిపి నాయకులు చిటికిల బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వరూపానందేంద్ర జన్మదినోత్సవం

## సేవా కార్యక్రమాల వైదికగా విశాఖ శారదాపీఠం ప్రాంగణం

పెందుర్తి ప్రభాతవార్త



స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన మహోత్సవాన్ని విశాఖ శ్రీశారదాపీఠం నిర్వహించనుంది. ఈమేరకు చినముషిడివాడలోని పీఠ ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు. చినముషిడివాడ పరిసరాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పెద్దఎత్తున ఆధ్మాతిక, సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1964 నవంబర్ 8వ తేదీన కార్తీక శుక్లపక్ష చవితి రోజున స్వరూపానందేంద్ర స్వామి జన్మించారు. ఆ రోజు స్వరూపానందేంద్ర స్వామి జన్మించారు. ఆ రోజు నాగుల చవితి కావడంతో ఏటా అదేరోజున స్వరూపానందేంద్ర స్వామి జన్మదినోత్సవాన్ని నిర్వహించడం పీఠం భక్తులు ఆనవాయితీ కొనసాగిస్తున్నారు. అవహంతి హెరీమం చేపడుతున్నారు. వేదశాస్త్రాలను అనుసరించిన ప్రాంతం సుభిక్ష మవుతుందన్న విశ్వాసంతో ఆ రోజు భారీఎత్తున వేదసభ తలపెట్టారు. తెలుగు రాష్ట్రాలను చెందిన ప్రఖ్యాత వేదపండితులు ఈ సభకు హాజరువుతారు. నాలుగు వేదాలు, వివిధ శాఖలతో కూడినపండితులంతా వేద సభలో పాల్గొంటారు. ఉదయం కూపి స్నపనంతో వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం తన ఇష్ట దైవం సుబ్రహ్మణేశ్వర స్వామికి స్వరూపానందేంద్రస్వామి విశేష అభిషేకం చేపడతారు. ఆ తరువాత రుద్ర క్రమార్చన, హెరీమాలు, పాదపూజ, స్వరూపానందేంద్ర అనుగ్రహ భాషణం, మహపూర్ణాహుతి ఉంటాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిఏటా వేలాదిమంది నిరుపేద మహిళలకు విశాఖ శ్రీశారదపీఠం చీరలు పంపిణి చేస్తుంది. ఆ మేరకు మహిళలకు కూపన్లు అందజేస్తూన్నారు. భారీఎత్తున అన్నదానం చేస్తున్నరు. ఈ ఏడాది వికలాంగులు, వయో వృద్ధులకు ఉపకరణాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రోటరీ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరం ప్రారంభమవుతుంది. తమ గురువులు జన్మదినోత్సవాన్ని వైదికంగా నిర్వమించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న విశాఖ శ్రీశారదపీఠపాలిత ఆలయాలు, ఆశ్రమాల్లో హెరీమాలు, యాగాలు చేపడుతున్నమని వివిరంచారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లో పీఠం భక్తులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

# టిడిపి నాయకులను గృహనిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

పాడేరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



రుషికొండ భూములపై తెలుగుదేశం పార్టీ నిర్వహించే ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు కుమ్మరిపుట్టు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నివాసంలో టిడిపి నాయకులను నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపిఅరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగపూజారి శివకుమార్ పేర్కొన్నారు. హౌస్ అరెస్టుకు ఖండిస్తూ గంగపూజారి శివకుమార్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి గొంతులో ఇన్ఫెక్షన్ రావడంతో వైద్యులు సలహామేరకు 15 రోజులు ఎవరితో మాట్లాడకుండా విశ్రాంతి తీసుకోవాని వైద్యులు సూచించడంతో ఆమె ఆదేశాలు మేరకు అరకు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి గంగపూజారి శివకుమార్, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ టిడిపి నాయకులను గృహనిర్బందం చేయడం దారుణమన్నారు. టిడిపి పోరుబాటను వైసిపి అడ్డుకోవడం ప్రభుత్వం అక్రమాలను బయటపడతాయనే అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోలుపర్తి గోవిందరావు, రైతు కమిటీ అధ్యక్షులు రేగం కొండబాబు, డిప్పోడివెంకటరమణ బుజ్జి, కె.శ్రీను, బి.శ్రీను, డి.మత్స్యకొండబాబు, యు.ప్రసాద్, జి.కొండబాబు, మత్స్య కొండంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, బొర్రా విజయరాణి

## గృహనిర్బంధం అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



పాడేరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

అక్రమ అరెస్టులు. గృహనిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి పేర్కొన్నారు. గురవారం ఉదయం విశాఖలో టిడిపి చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి పాడేరు మండలం కిండంగి తన నివాసం నుంచి బయటలుదేరి వెళ్తేందుకు సిద్ధం అవుతున్న సమయంలో పోలీసులు బొర్రా నాగరాజు నివాసానికి వచ్చి విశాఖ వెళ్లడానికి అనుమతి లేదంటూ గృహనిర్బ ందం చేసారు. దీంతో గత్యంతరంలేక ఈ ఇద్దరు నేతలు వారి నివాసానికే పరిమితం అయ్యారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ భూ అక్రమాలను ప్రజల ముందు ఉంచడానికి టిడిపి చేపట్టిన పోరుబాటను పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ప్రజా స్వామ్యంలో ఎవరినైనా ప్రశ్నించే హక్కు ఉందని ప్రశ్నించడానికి వెళితే గృహ నిర్బ ంధాలు చేయడం ప్రభుత్వానికి తగదన్నారు.

# ఉగ్గినపాలెంలో పశువులకు టీకాలు

కశింకోట, 28 అక్టోబర్, ప్రభాతవార్త



వ ం డ ల ం లో ని ఉగ్గినపాలెం గ్రామంక్ష ఆవులు, ఎద్దులు, ఆవుపెయ్యిలకు ముద్దచర్మ వ్యాది భారిన పడిన పడకుండా పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో శుక్రవారం టీకాలు వేశారు. ఈ కార్యక్రమం ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు ఆద్వర్యంలో పశువులకు టీకాలు వేశారు. ఈ కర్యాక్రమంలో పశు పంవర్ధక శాఖ సహాయికులు రైతులు పాల్గోన్నారు.

# భీమవరంలో రహదారి భద్రతపై అవగాహన

కశింకోట, 28 అక్టోబర్, ప్రభాతవార్త




మండలంలోని గురుగు భీమవరం గ్రామంలో వై.ఎస్.ఆర్ క్రాంతి పథం డి.ఆర్.డి.ఏ ఆద్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతు, వెంకట్, ఎమ్.పి.టీ.సి అల్లం శంకర్రవు డి.ఆర్.డి.ఏ అధికారులు పాల్గోని ప్రతి ఒక్కరూ రొడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహన దారులు సీటుబెల్ట్ పెటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ ద్వారపురెడ్డి సత్తిబాబు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# నాటుసారాతో ముగ్గురు వ్యక్తుల అరెస్టు

కొయ్యూరు, అక్టోబర్28, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలోని మంప పోలీసుస్టేషన్‌పరిధిలోని మంప, రేవళ్లగ్రామాల్లో నాటుసారా విక్రయాలపై మంప ఎస్ఐ లోకేష్ నేతృత్వంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారాను విక్రయిస్తున్న ముగ్గురువ్యక్తులను పట్టుకుని వారివద్దనుండి సుమారు 60లీటర్ల నాటుసారాను స్వాధీనపర్చుకున్నారు. నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంధర్భంగా ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ నాటుసారా విక్రయాలకుగాని. తయారీకిగాని పాల్పడితే కఠినచర్యలుతప్పవని హెచ్చరించారు.

# జివిఆర్‌నగర్‌లో ఫ్రైడే... డ్రైడే కార్యక్రమం

పాయకరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ జివిఆర్‌నగర్ ప్రాంతంలో పిహెచ్‌సి వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్యసిబ్బంది శుక్రవారం ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం చేపట్టారు. ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల వద్ద అలాగే మురికినీరు తటస్థంగా ఉన్న ప్రాంతాల వద్ద అబెట్ ద్రావణాన్ని చల్లారు. మురికినీరు నిల్వలుగా ఉండిపోవడం వల్ల లార్వాలు వ్యాపించి ధయేరియా, డెంగూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ కెశాంతరత్నం, హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి, ఏఎన్ఎం విజయ, ఆశా దేవి, ఎంఎల్‌హెచ్‌పి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు జరుపుకున్న విద్యార్థులు



పాయకరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పాయకరావుపేటలో శుక్రవారం నాగులచవితి వేడుకలను పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ ఏడాది చవితి శుక్రవారం మధ్యాహ్నం నుండి ప్రారంభమై అలాగే శనివారం 29వ తేదీ మధ్యాహ్నం 12 గంటలతో ముగిస్తుందన్న పండితుల వాక్కులను పాటించి కొంతమంది శుక్రవారం జరుపుకున్నారు. ఈ వేడుకలలో పేటపట్టణ శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు స్కూలు ఆవరణలో ఏర్పాటుచేసిన మట్టిపుట్టవద్ద నాగులచవితి వేడుకలను జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో చిన్నారులు పుట్టకు నమస్కరించారు.

# 2వేల 500 లీటర్ల సారా పులుపు ధ్వంసం

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

నాటుసారా తయారీకేంద్రాలపై జరిపిన దాడుల్లో 2వేల 500 లీటర్ల సారాపులుపు ధ్వంసం చేసినట్టు పాయకరావుపేట ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్స్‌మెంటు సిఐ తేజోవెంకటకుమార్ తెలియజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా సిఐ తేజో వెంకటకుమార్ తెలియచేస్తూ పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో జరిపిన దాడుల్లో 200 లీటర్లవాష్, అలాగే ధారకొండ పరిధిలో ఒకచోట 1000 లీటర్లు అదేప్రాంతం మరోప్రదేశంలో 1300 లీటర్లు నాటుసారా తయారుచేసే మొత్తం 2వేల 500 లీటర్ల పులుపును గుర్తించి వీటన్నింటినీ ధ్వంసం చేసినట్టు సిఐ తేజో తెలియజేశారు.

# మాకవరపాలెంలో మెడికల్ కళాశాల గ్రామీణ ప్రాంతానికి ఎంతో మేలు

మాకవరపాలెం, అక్టోబరు 28 ప్రభాతవార్త



మాకవరపాలెం బి.బి.పాలెం రెవెన్యూ పరిధిలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాల స్థలాన్ని అనకాపల్లి ఎంపి సత్యవతి కలెక్టర్ రవిపటాన్‌శెట్టితో కలిసి పరిశీలించారు. ఈమేరకు శుక్రవారం మెడికల్ కళాశాల స్థలం పరిశీలించారు. మెడికల్ కళాశాల నిర్మాణానికి 54 ఎకరాలు భూమి సేకరించిన సంగతి తెలిసిందే. రూ. 500 కోట్ల విలువతో నిర్మాణం చేయడానికి ముఖ్యమంత్రి అక్టోబరు 17వ తేదీన భూమి పూజ చేయవలసి ఉండగా అదికాస్త వాయిదా పడింది. మెడికల్ కళాశాలకు సేకరించిన భూమి సదును చేసే ప్రక్రియలో అధికారులు మరలా వేగం పెంచారు. ఈరోజు ఎం.పి కలెక్టరు పర్యటనతో మరలా పనులు వేగవంతం చేస్తున్నారు. ఈమేరకు ఎంపి కలెక్టరు పర్యటనలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్మన్ అదిలక్ష్మి వైసిపి సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం తహశీల్దార్ ప్రసాద్‌రావు, ఎంపిడిఓ అరుణశ్రీ డిడిఓ ఉదయశ్రీ పాల్గొన్నారు.

# ప్రజలకు అవసరమైన సేవలు సిబ్బంది సత్వరమే అందజేయాలి



మాకవరపాలెం అక్టోబరు 28 ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థ వలన ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులో ఉండే విధంగా సిబ్బంది పనిచేయాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాస్‌శెట్టి ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం మండంలోని పైడిపాల గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ అవరణ అంతా పరిశీలించిన అయన సిబ్బందికి పలు సూచనలు చేసారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి పలు సంక్షేమ పధకాలు ప్రతీ ఒక్కరికి అందే విధంగా సచివాలయ సిబ్బంది పూర్తి స్థాయిలో భాధ్యత తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించి, వారి పనితీరుపై ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతీ ఉద్యోగి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పైడిపాల స్వయం సహాయక సంఘాలకు రావలసిన సొమ్ము రాలేదని కొంతమంది మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అక్కడ నుంచే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే డబ్బులు వారి ఖాతాలో వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ పైడిపాల సర్పంచ్ రుత్తలజ్యోతి పైడిపాల గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ రుత్తల శ్రీను తహశీల్దార్ ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ డిడిఓ ఉయశ్రీ పంచాయితీ రాజ్ ఆర్‌డబ్యుఎస్ ఇంజనీర్లు ఎంపిఓ వరలక్ష్మి ఎపిఎం చినబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత జాతికి విక్టర్ ప్రసాద్ క్షమాపణ చెప్పాలి

## ఆర్య వైశ్య సంఘం నిరసన

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎపీ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, విశాఖ జిల్లా అధ్యక్షులు తమ్మన అమర్‌నాథ్ నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ శ్రీ విజేత స్కూల్ ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆరిలోవ ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు యేటూరి చిట్టిరాజు మాట్లాడుతూ విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలపై నిరసన తెలియజేస్తూ భారత జాతికి విక్టర్ ప్రసాద్ క్షమాపణ చెప్పాలని లేనియెడలా ఉద్యమం మరింత ఉద్రిక్తం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కార్యదర్శి రమేష్, ఆరిలోవ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జె.శ్రీనువాసరావు, కార్యదర్శి సూర్యారావు, ఉపాధ్యక్షులు సన్యాసిశెట్టి, సంతోష్, రాజు పాల్గొన్నారు.

# ఎదురుచూసేకన్నా.. చేసుకుపోతే'మిన్న'

## శ్రమదానంతో రోడ్డునిర్మించుకుంటున్న నిమ్మలగొంది గిరిజనులు

కొయ్యూరు, అక్టోబర్28, ప్రభాతవార్త



ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి సమయం వృధాచేసుకునేకన్నా, శ్రమదానంతో రోడ్డునిర్మించుకుంటే మిన్న అన్ని భావించిన ఆ మారుమూల గ్రామగిరిజనులు రోడ్డునిర్మాణానికి నడుంబిగించారు. మండలంలోని అతిమారుమూల మర్రివాడపంచాయితీ, నిమ్మలగొంది గ్రామానికి ఇప్పటికీ ఎటువంటిరోడ్డు సౌకర్యంలేక గ్రామగిరిజనులు బయటప్రపంచానికి రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. వీరు మండలకేంద్రానికి రావాలంటే కాలినడకన అటవీమార్గాన కొండలు, గుట్టలుదాటి రావాల్సిందే. గ్రామానికి కొద్దిపాటి దగ్గరలోఉన్న గూడెంకొత్తవీధిమండలం కొక్కితపాడు మీదుగా గ్రామస్థులు రాకపోకలు సాగిస్తున్నారు. చింతపల్లి, రంపుల ఆర్‌అండ్‌బిరోడ్డు నుండి కొక్కితపాడువరకు కొంతమేర రోడ్డుసౌకర్యం ఉండటంతో వీరు కొక్కితపాడువరకు తమ గ్రామంనుండి రోడ్డు నిర్మించాలంటూ పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకూ విన్నపాలు ఇచ్చి విసుగెత్తిపోయారు. గతంలో కూడా గ్రామస్థులు ఒకసారి శ్రమదానంతోపాటు చందాలరూపంతో వసూలుచేసిన సొమ్ముతో యంత్రాలు ఉపయోగించి రోడ్డునిర్మించుకున్నప్పటికీ సిమెంటువర్కులేక వర్షాలకు అనతికాలంలోనే శిధిలమైపోయింది. దీనితో మరలా రోడ్డుకష్టాలు ఎదుర్కొంటున్న గ్రామస్థులు చేసేదిలేక తాజాగా శ్రమదానంతో రోడ్డునిర్మించుకుంటున్నారు. ఇటీవల ఈ శ్రమదాన రోడ్డునిర్మాణపనులను సర్పంచ్ మాదలసత్యవతి, పంచాయితీకార్యదర్శి ఆగూరుఅశోక్‌కుమార్, సచివాలయసిబ్బంది పరిశీలించారు. కాగా ఇప్పటికైనా తమగ్రామానికి రోడ్డు మంజూరుచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కేంద్ర మంత్రి పియూష్‌గొయల్‌ను కలిసిన గుండుపల్లి సతీష్



గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త

విశాఖ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, టెక్స్‌టైల్ శాఖ మంత్రి, మాజీ రైల్వే మంత్రి పియూష్ గొయల్‌ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు గుండుపల్లి సతీష్‌కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం సింహాచలం అప్పన్న చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైల్వే మంత్రిగా వ్యవహరించినప్పుడు జెడ్ఆర్‌యూసీసీ సభ్యులుగా ఉన్నప్పుడు గల విషయాలను గుర్తు చేసినట్లు తెలిపారు. సమాజం పట్ల సతీష్‌కున్న శ్రద్ధను, ఆయన చేసిన సేవలకు గాను మంత్రి అభినందించారు.

## పర్యవరణ పరిరక్షణ కొరకు అవగాహన ర్యాలీ

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త




జీవీఎంసీ 87వ వార్డు కణితికాలనీ కళింగ వీధి డాలీప్లే స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ కొరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, పర్యావరణ కాలుష్యం అవగాహన కల్పించారు. వార్డు కార్పొరేటర్ బొండా జగన్, వార్డు వైసీపీ నాయకులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ కోసం అవగాహన కల్పించాలని పిల్లలు తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, గ్రామ కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, దుగ్గపు దానప్పలు, పాలిశెట్టి సత్యనారాయణ, సూరిబాబు, సన్యాసి, దాక సత్తిబాబు, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, పిల్లలు, తల్లిదండ్రులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తానం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడోత్సవాలు



పరవాడ, అక్టోబర్28, ప్రభాతవార్త

పరవాడ మండలం తానం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడోత్సవాలును పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూవిద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని క్రీడా ప్రతిభను వెలికి తీసి మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో తానం సర్పంచ్ కన్నూరు దేవి, పీఎంసీ చైర్మన్ రొంగలి పరమేశ్వర, వైసీపీ సీనియర్ నాయకులు పైలా శ్రీనివాసరావు, తానం పాఠశాల హెచ్ ఎం బెట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భెల్ జీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



బెల్ ఎంప్లాయిస్ రైట్స్ ప్రొటక్షన్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు ఆధ్వర్యంలో భెల్ జీఎం(హెచ్‌పీవీపీ యూనిట్) ఎస్.జితేంద్రరెడ్డి పుట్టినరోజు సందర్భంగా యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మిక సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మద్ది మునిలి రెడ్డి, కరణం దేముడు, ఎంఎస్ మూర్తి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ డ్రైడే ఫ్రైడే చేపట్టాలి:జీవీఎంఆర్



గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతకర వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తూ పలు నివారణ కార్యక్రమాలను చేపట్టడుతున్నాయని అందులో ఒకటైన డ్రైడే ఫ్రైడే పై ప్రతీ ఒక్కరూ అవగాహన ఏర్పర్చుకొని ప్రతీ శుక్రవారం ఇంట్లో అత్యవసరానికి కావల్సినంత నీటిని ఉంచుకొని మిగతా నీటి పాత్రలను ఖాళీ చేసి మరుసటి రోజు ఆయా పాత్రలను నీటితో నింపుకున్న నాడు సీజనల్ వ్యాధుల కారక దోమల నుండి రక్షణ పొందవచ్చని జీవీఎంసీ జోన్-5 కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వార్డులో పలు విభాగాల అధికారులతో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్, ఎస్ఎస్ జనార్దన్, ఏఈ కనకరాజు, జోన్ మలేరియా ఇన్స్పెక్టర్ సల్ల శ్రీనివాస్ యాదవ్, సూపర్ వైజర్ దుల్ల శ్రీనివాసరావు, మలేరియా సిబ్బంది లలితకుమారి, శ్రీదేవిలతో పాటు పలు విభాగాల జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, స్థానిక వైకాపా నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక భవనం పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ లావణ్య

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



జీవీఎంసీ 58వ వార్డు ములగాడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న సామాజిక భవనం పనులను వార్డు కార్పొరేటర్ గులిబిందల లావణ్య, అధికారులతో కలిసి పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు గులబిందల కృష్ణ, ఎఈ సత్యనారాయణ, వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపై వైసీపీ నేతలది సవతి ప్రేమ

### భూములను దోచేయడానికి కంకణం కట్టుకున్నారు

### -ఉత్తరాంధ్ర వైసీపీ నేతల తీరుపై కార్పొరేటర్ బొండా జగన్ మండిపాటు



గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రుషికొండ భూముల పై నిరసన తెలిపేందుకు శుక్రవారం వెళ్తున్న 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్‌ను దువ్వాడ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బొండా జగన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పై ఎనలేని ప్రేమను ఒలకబోస్తున్న వైసీపీ నేతలు ఇదే ప్రాంతంలో భారీ పరిశ్రమైన విశాఖ స్టీల్‌ప్లాంట్ భవిష్యత్ అంధకారంలో ఉంటే ఎందుకు మాట్లాడడం లేదని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ప్రశ్నించారు. విశాఖలో భూములను దోచేయడానికి మూడు రాజధానుల అంశాన్ని పైకి తెచ్చారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంటు కోసం నాడు భూములిచ్చిన రైతులకు నేటికీ న్యాయం జరగలేదని, ప్లాంటును ప్రైవేటుపరం చేస్తున్నట్టు కేంద్రం ప్రకటించి రెండేళ్లు దాటినా దానిపై ఎన్నడైనా మాట్లాడని వైసీపీ ఉత్తరాంధ్ర నేతలకు విశాఖపై ఒక్కసారిగా ప్రేమ పుట్టుకురావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజా ఉద్యమాన్ని అణగదొక్కడమే పనిగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రుషికొండ మంచుకొండలా కరిగిపోతుంటే దానిని అభివృద్ధి అంటారా అని ప్రశ్నించారు. అమరావతి రైతుల పాదయాత్ర పైనా లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

## ఎమ్మెల్యే నాగిరెడ్డిని కలిసిన స్టీల్‌ప్లాంట్ అడ్మినిస్ట్రేషన్ సీజీఎం లకర

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



టీబీ రోడ్డు క్యాంప్ ఆఫీస్ వద్ద విశాఖ స్టీల్‌ప్లాంట్ అడ్మినిస్ట్రేషన్ సీజీఎం(హెచ్.ఆర్) లకర గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విశాఖ విమల విద్యాలయం పరిసర ప్రాంతాల పై స్కూల్ మెయిన్ రోడ్డు పై కొత్త కల్వర్టు నిర్మించాలని, స్కూల్ పిల్లలకి ఇబ్బంది కలగకుండా స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, రోడ్డు ఇరుపక్కల ఫైపులు వల్ల ట్రాఫిక్ ఇబ్బంది పడుతుంది ఇవన్నీ పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరారు. కార్యక్రమంలో డీజీఎం రామేంద్రప్రసాద్, మేనేజర్ సింహాద్రి, మార్పుపూడి పరదేశి, గొందెశి వెంకటరమణారెడ్డి, ముటుకపల్లి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 624వ రోజు దీక్షలో ట్రాఫిక్ డిపార్టుమెంటు కార్మికులు

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న దీక్షల్లో 624వ వార్డు అయిన శుక్రవారం ట్రాఫిక్ డిపార్టుమెంటు కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. పరిపక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వ రంగంలో కొనసాగుతుందని ప్రకటించే వరుకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డిపార్టుమెంటు కార్మికులు శ్రీనివాస్‌రెడ్డి, బ్రాహ్మయ్య, గోవింద్, రాము, ఈశ్వరరావు, ఎస్ఎస్ రెడ్డి, దామోదర్, తారక్‌రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పునరుద్ధరణకు వినతి



గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త

నాతయ్యపాలెం బంగారమ్మ గుడి, సాయిబాబా గుడి, ఎలిమెంటరీ స్కూల్ వైపు నుండి ఎన్‌హెచ్-5 విశాఖ డైరీ ఆసుపత్రి, కిమ్స్ ఆసుపత్రి రోడ్డు వైపు రాకపోకలు సాగించుటకు సర్వే నెం 112, 113, 135, 136, 137ల గుండా పూర్వము రోడ్డు ఉండేదని ప్రస్తుతం రోడ్డు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు రహదారిని పునరుద్ధించుటకు ప్రజల తరుపున రీజనల్ డైరక్టర్‌కు వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. సదరు భూమి గుండా 40అడుగుల రోడ్డుకు గానూ ఈఎస్‌ఐ నుండి తమరు పరిశీలించాలని రహదారికి కావల్సిన భూమిని ఏర్పాటు చేసి సదరు రోడ్డు పనులను చేపట్టులకు ఆదేశించాలని వినతిలో కోరారు.

## రాజమండ్రిలో జరుగు కార్తీక వనసమారాధనను జయప్రదం చేద్దాంరండి

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన కులాల(బీసీ) జేఏసీ చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త, బీసీ సంఘీయుల ముద్దుబిడ్డ మార్గాని నాగేశ్వరరావు నేతృత్వంలో గౌడ శెట్టిబలిజ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9గంట లకు రాజమహేంద్రవరంలో గల దివాన్ చెరువు వద్ద ఉన్న పుష్కరవనం అతిధి గృహంలోని కార్తీక వనసమారాధనను నిర్వహించడం జరిగింది. కావున బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతీ ఒక్కరూ తమ తమ కుటుంబాలతో కలిసి ఈ కార్తీక వన సమారాధనలో పాల్గొని మన ఐక్యమత్యాన్ని దశ దశల వ్యాపింపజేయవల్సిందిగా ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత కులాల యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ బీసీ సంఘం యువ నాయకులు, వైసీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏకుల వెంకటేశ్ గౌడ్ అన్నారు. అనంతరం కరపత్రా లను విడుదల చేశారు. కార్యక్రమంలో గొర్లె సూరిబాబు, జెర్రిపోతుల గోవిందరావు, చుక్క ఈశ్వరరావు, చుక్క గణేష్‌గౌడ్, వడిసల శ్రీనివాస్, కొలుసు శ్రీనివాస్, కొలుసు గున్నరాజు, సంపంగి బుజ్జి, చెప జగదీష్ తదితర సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఈకెవైసి జాబితా ప్రచురణ

ఎస్.రాయవరం,అక్టోబర్28,ప్రభాతవార్త



మండలంలోని చినగుమ్ములూరు సచివాలయం వద్ద ఈకెవైసీ జాబితాను నోటీసు బోర్డు లో ప్రచురణ చేశారు. సర్పంచ్ గాడి అప్పల నర్సమ్మ చేతులమీదుగా సచివాలయ సిబ్బంది నోటీసు బోర్డులో ప్రచురించారు. గ్రామస్థులు పరిశీలించి, ఏమైనా అభ్యంత రాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

## ఎమ్మెల్యే బాబూరావు పరామర్శ



నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు పరామర్శించారు. మండలంలోని డిఎల్‌పురం హైస్కూల్లో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు తన వాహనంపై స్కూలుకు వస్తుండగా, రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తనతోపాటు మరో ఇరువురు చిన్నారులు కూడా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొల్లబాబూరావు అదే రహదారిలో గడపగడపకు వెలుతుండగా, వారిని పరామర్శించి మెరుగైన వైద్యంకోసం పంపించారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో లొడగల చంద్రరావు ఉన్నారు.

## అందరూ చల్లగా ఉండాలి -ఏ సమస్య ఉండకూడదు

### ఇదే జగనన్న గడప గడప లక్ష్యం

నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరూ చల్లగా ఉండాలి, మన ప్రభుత్వంలో ఏ సమస్యతో కూడా ఏ ఒక్కరూ కూడా సతమతమవకూడదని, ఏ సమస్య ఉన్నా సకాలంలో పరిష్కరించేటట్లు చూడాలని అందు కోసమే ఈ గడప గడప కార్యక్రమం అని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు శుక్రవారం గునిపూడి గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బాబూరావుకు సర్పంచ్ అయినంపూడి చినపేర్రాజు, మణిరాజు, సురేష్‌రాజులు స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు ఎమ్మెల్యే వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి అందజేస్తున్న పథకాలు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయనేది అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు మహిళలు ఇళ్లస్థలాలు, ఇళ్ల నిర్మాణాలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు శీరంనరి సింహమూర్తి, సూరకాసుల గోవిందు, గోసల రమణ, మండల కో-ఆప్షన సభ్యులు లొడగల చంద్రరావు, గొర్ల బాబూరావులతో పాటు అయినంపూడి శ్రీను తదితరులు ఉన్నారు.

## టీడీపీ నాయకులను నిర్భందించిన పోలీసులు



నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త

విశాఖలో శుక్రవారం రుషికొండను సందర్శించేందుకు వెలతారనే నేపథ్యంలో టీడీపీ నాయకులను ఆ కార్యక్రమానికి వెళ్లకుండా ఇళ్ల వద్ద పోలీసులు మోహరించారు. విశాఖ లోని రుషికొండ, అక్రమ కట్టడాలను నిరసిస్తూ, టీడీపీ పోరుబాట పేరిట నిరసన చేపట్టిన విషయం తెలిసినదే. ఈమేరకు మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు అక్కడున్న టీడీపీ నాయకులు, గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణలతో పాటు పలువురు టీడీపీ నాయకులను వెళ్లకుండా అడ్డుకున్నారు. ఎస్.ఐ శిరీషా ముందస్తుగా టీడీపీ నాయకులకు తెలిపారు. ఈ అక్రమ అరెస్టులు దారుణమని, ప్రశ్నించే హక్కు లేదా అంటూ పొలిట్ బ్యూరో సభ్యురాలు అనితను కూడా అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని కొప్పిశెట్టి వెంకటేష్ ఖండించారు.

## షాపు దగ్ధం - రూ. 10 లక్షల ఆస్థినష్టం

నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త

అనుమానస్పదంగా ఓ కిరాణా షాపు దగ్ధమైన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందింది. మండలంలోని ఉపమాక శివారు మనభవానిపాలెంకు చెందిన గొర్ల శేషు జాతీయ రహదారి ప్రక్కన కిరణాషాపు నడుపుతున్నాడు. శేషు మేనల్లుడు మనభాల శ్రీను సహాయకుడుగా ఉంటున్నాడు. ఈనెల 27వ తేదీన తునిప్రాంతానికి చెందిన అల్లుచిన్న ఫోనులో శేషువులు మేనల్లుడు మనబాల శ్రీనుతో ఘర్షన పడ్డారని, గురువారం ఉదయం షాపుదగ్గరకు వచ్చి ఘర్షణ పడ్డారని, ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంత సంఘటన జరిగి రాత్రి అయ్యే సరికి షాపు అగ్ని ప్రమాదానికి గురవడం, ఆ సమయంలో షాపు కట్టి ఇంటి దగ్గర ఉన్న నాకు ఈ సమాచారం హైవే పోలీసుల ద్వారా తెలియడం, వెళ్లి చూసే సరికి పూర్తిగా దగ్ధమయ్యిందని, సుమారు 10 లక్షల వరకు ఆస్థినష్టం సంభవించి ఉంటుందని ఆ ఫిర్యాదులో శేషువులు తెలిపారు. తక్షణమే జరిగిన సంఘటనపై విచారణ చేయాలని ఎస్.ఐ శిరీషాకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ జి.శిరీషా శుక్రవారం తెలిపారు.




**గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగామండలంలోని గునిపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి పలు సమస్యలు తెలియజేసిన మహిళలు వారితో పాటు వికలాంగులుకలసి వారి సమస్యలను తెలియజేసిన దృశ్యం. ఆయనతో పాటు వైకాపా నాయకులు అయినంపూడి చినపేరరాజు, అయినంపూడి మణిరాజు, సురేష్‌రాజు, శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, గోసల రమణలు ఉన్నారు. ( నక్కపల్లి - ప్రభాతవార్త)**

## వీఎంఆర్‌డీఏలో తాండవిస్తున్న అవినీతి

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

నిల్వ ఉన్న నీటిలో పాచి అనే చందంగా నేటి జీవితంలో అవినీతి సాధారణమనే పరిస్థితి వచ్చింది. విశాఖ ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ముఖ్యంగా వీఎంఆర్‌డీఏ శాఖలో జరుగుతున్న తంతుకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉద్యోగుల పనితీరు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లుగా తయారైంది.తద్వారా వీఎంఆర్‌డీఏ లో ఉన్న ప్లానింగ్, ఇంజనీరింగ్, అర్బన్ ప్లానింగ్, ఫారెస్ట్ డెవలప్మెంట్, అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖల్లో అవినీతి విపరీతంగా రాజ్యమేలుతుంది.

**వర్ధనపు శోభన్ బాబు అక్రమాస్తుల విలువ రూ.10 కోట్ల పైనే..**

విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి.ఎం.ఆర్.డి.ఏ) ప్లానింగ్ అధికారి వర్ధనపు శోభన్ బాబు ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ తాజాగా పంజా విసిరింది. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయనే ఆరోపణలతో ఈ నెల 26వ తేదీన తెల్లవారుజామున ఏకకాలంలో పలు ప్రాంతాలల్లో దాడులు నిర్వహించారు. లాసన్స్‌బే కాలనీలో ఆదిత్య రాయల్ ఎన్‌క్లేవ్‌లోని ఫ్లాట్, గాజువాక, భీమవరం ప్రాంతాల్లో ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లలో నిర్వహించిన తనిఖీలలో రూ.2.31లక్షల నగదు, 230 గ్రాముల బంగారం, 500గ్రాముల. వెండితో పాటు 3 ఫ్లాట్లు, ఖాళీ స్థలం, 90 సెంట్ల మామిడి తోట, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, ఖరీదైన గృహోపకరణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. శోభన్‌బాబుకు విశాలాక్షినగర్ విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంకుతో పాటు మరికొన్ని బ్యాంకుల్లో లాకర్లున్నాయని అధికారులు గుర్తించినట్టు తెలిసింది. తాడేపల్లిగూడెంలో ఖరీదైన సొంతిల్లు నిర్మించిన ఆయన కుటుంబ సభ్యుల పేరుతో నివాస, వాణిజ్య స్థలాలు కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. వీటన్నింటి విలువ రూ.2.6కోట్లు కాగా అందులో రూ.2.07 కోట్ల వరకూ ఆదాయానికి మించిన ఆస్తులుగా తేల్చారు. వాటి మార్కెట్ విలువ కనీసం రూ.10 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. శోభన్ బాబుపై కేసు నమోదుచేసి అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**తన వాటా తనకు ఇవ్వాల్సిందే..**

విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి.ఎం.ఆర్.డి.ఏ)లో ప్లానింగ్ అధికారి వర్ధనపు శోభన్ బాబు ఏ పని చేసి పెట్టాలన్నా తన వాటా తనకు ఇస్తేనే ఫైయిల్ మీద సంతకం పెట్టేవాడిని బహిరంగంగా చర్చించుకునే వాళ్లు. ఈ నేపథ్యంలో అతనిపై వచ్చిన అనేక ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ రంగంలోకి దిగి శోభన్ బాబు అక్రమాస్తులను బయటపెట్టింది .

**చిరుద్యోగిగా ప్రస్థానం.. తర్వాత చూస్తే.. !**

పట్టణ ప్లానింగ్ విభాగంలో ఒకప్పుడు శోభన్ బాబు చిరుద్యోగిగా ప్రస్థానం మొదలు పెట్టాడు. రానురాను ప్రమోషన్ మీద ప్రమోషన్ పొంది వీఎంఆర్‌డీఏలో అధికారి హోదా సంపాదించాడు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెనుమంచిలికి చెందిన శోభన్‌బాబు 1987లో టౌన్ ప్లానింగ్ విభాగంలో బిల్డింగ్ ఆఫీసర్(టీపీబీవో)గా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలో చేరారు. 1997లో సూపర్‌వైజర్‌గా, 2009లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా, 2015లో అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. 2019నుంచి వీఎంఆర్‌డీఏలో ప్లానింగ్ అధికారి హోదాలో పనిచేస్తున్నారు. రియల్టర్లు, బిల్డర్ల నుంచి రూ.లక్షలు డిమాండ్ చేస్తూ ఎక్కడికక్కడ ఆస్తులు కూడబెట్టారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, రాజమహేంద్రవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు ప్రాంతాల్లో ఇళ్లు, నివాస, వాణిజ్య స్థలాలు సంపాదించారు.విశాఖలోని గాజువాక సహా ఎక్కువ ప్రాంతాల్లో ఖరీదైన అపార్ట్‌మెంట్లలోనే ప్లాట్లు ఉండటంతో ఆయన ఏ స్థాయిలో బిల్డర్లను అక్రమాలకు ప్రోత్సహించి వాటిని వసూలు చేశారోనని ఏసీబీ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం శివారులో భోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో శోభన్‌బాబు ఇటీవలే ఒక ఫాంహౌస్ కొనుగోలు చేశారు. డెంకాడ సమీపంలో కొనుగోలు చేసిన మామిడితోట యజమానికి ఆర్‌టీజీఎస్ ద్వారా పంపిన డబ్బులు, కోట్లలో బేరమాడి ఆర్నెల్లలో రిజిస్ట్రేషన్ కోసం చేయించుకున్న అగ్రిమెంట్ సోదాల్లో లభించాయి. విశాఖ జిల్లా మధురవాడలో రూ.కోటికు అగ్రిమెంట్ చేసుకున్న ఆస్తిని కేవలం రూ.9 లక్షలకే కొనుగోలు చేసినట్లు శోభన్‌బాబు రికార్డుల్లో చూపడంతో మధ్యవర్తులు, బినామీల పాత్రపైనా అధికారులు దర్యాప్తులో తేల్చనున్నారు.

**బరితెగిస్తున్న అధికారులు..**

విశాఖలో అవినీతి చాపకింద నీరులా పాకిపోతోంది. చిన్న చిన్న పనులకు సైతం కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా లంచాలు డిమాండ్ చేస్తున్నారు. ఇందు కోసం ఏకంగా ప్రభుత్వ కార్యాలయాలనే అడ్డాగా చేసు కుంటున్నారు. ముఖ్యంగా విఎమ్మార్డీఏలో అవినీతి విపరీతంగా ఉందని తాజా ఏసీబీ దాడుల బట్టి చెప్పొచ్చు. ప్రస్తుతానికి విఎమ్మార్డీఏకు కమిషనర్ లేకపోవడంతో ఇన్‌చార్జ్‌గా కలెక్టర్ మల్లికార్జున్ వ్యవహరిస్తున్నారు. సెక్రెటరీ కూడా ఎవరూ లేకపోవడంతో జాయింట్ కమిషనర్ సురేంద్ర విఎంఆర్డీఏను నడిపిస్తునట్టు తెలుస్తుంది. కలెక్టర్ పర్యవేక్షణ కూడా లేకపోవడంతో ఇక్కడి ఉద్యోగుల తీరు మరీ దారుణంగా మారిందనే ఆరోపణలైతే ఎక్కువే ఉన్నాయి. మామూలుగానే కలెక్టర్ ఆకస్మిక తనిఖీకి వస్తే అధికారులు, సిబ్బంది గడగడలాడిపోయేవారు. కానీ విఎమ్మార్డీయేకు ఇన్‌చార్జ్ కలెక్టర్ ఉన్నప్పటికీ ఎవరూ భయపడే పరిస్థితి కనపడడం లేదు. కలెక్టర్ కూడా విఎమ్మార్డీయే తనిఖీ ముచ్చటే మర్చిపోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. తద్వారా ఎవరికివాళ్లు బాస్‌గా వ్యవహరిస్తూ లంచాల జాడ్యాన్ని కొనసాగిస్తున్నారు. అధికారి తీరు అలా ఉంటే కిందిస్థాయి సిబ్బంది కూడా విచ్చలవిడిగా వసూళ్లకు అలవాటుపడ్డారు. ఇదిలా ఉండగా తాజాగా ఏసీబీ విఎమ్మార్డీయే ప్లానింగ్ అధికారి శోభన్ బాబు అక్రమాస్తుల చిట్టా బయట పెట్టిన నేపథ్యంలో మిగిలిన అవినీతి అధికారులు, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఎప్పుడు ఎవరిపై విరుచుకుపడతారో తెలియక హడలిపోతున్నారు.

**మా రూటే సపరేటు...**

విఎమ్మార్డీయేలో ఏం జరుగుతోందనే విషయాన్ని పట్టించుకునే ఉన్నతాధికారి లేకపోవడంతో అధికారులు, సిబ్బంది బరితెగిస్తున్నారు. లంచం లేనిదే ఫైలు కదలడంలేదు. ప్రజలు కూడా తమ పని త్వరగా అవుతుందనే ఆశతో అడిగినకాడికి సమర్పించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా ఏసీబీ దాడులు సంచలనంసృష్టించినప్పటికీ కొందరు అధికారులు, సిబ్బంది ప్రవర్తనలో మాత్రం జంకుబెంకు కనపడంలేదు . యధావిధిగా కొందరు అధికారులు నేరుగా లంచం తీసుకుంటుండగా మరికొందరు కిందిస్థాయి సిబ్బంది ద్వారా, మరికొందరు బయటి వ్యక్తుల ద్వారా డబ్బులు అందుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ రూటు సపరేటని తమను ఎవరేం చేయలేరని బాహాటంగానే చెబుతున్నట్టు తెలుస్తుంది. ఏదిఏమైనా విఎమ్మార్డీయేలో పని చేస్తున్న అవినీతి జలగలను పూర్తి స్థాయిలో ఏరిపారేయాలని ఏసీబీ అధికారులను ప్రజలు కోరుకొంటున్నారు.

## విశాఖలో టెన్షన్.. టెన్షన్




5వ పేజీ తరువాయి

నాయకులు నిరసనల్లో పాల్గొనకుండా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖలోని తెలుగుదేశం నాయకుల కదలికలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు పలువురు టిడిపి నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. టిడిపి పార్టీ కార్యాలయంతో పాటు రుషికొండ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. రుషికొండకు వెళ్లే మార్గాల్లో పోలీస్ చెకింగ్‌లు ఏర్పాటు చేశారు. గాయత్రి గీతం విద్యాసంస్థలు సెలవు ప్రకటించారు. విద్యార్థులను కూడా అటువైపుగా వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. రుషికొండ నుంచి బీచ్‌రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను పూర్తిగా మూసివేశారు.



**పోలీసుల వలయంలో రుషికొండ...**

విశాఖలోని రుషికొండ పోలీసుల వలయంలోకి వెళ్లిపోయింది. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌రోడ్‌లో ఎవరిని అనుమతించడం లేదు. అదే సమయంలో విశాఖలోని తెదేపా కార్యాలయంతో పాటు ఆ పార్టీ నేతల ఇళ్ల వద్ద నిఘా పెంచారు. నేతలు బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు. పెద్దఎత్తున పోలీసులతో ఆయా నేతల ఇళ్ల వద్ద పహారా కాస్తున్నారు. తెదేపా కార్యాలయం వద్ద 100 మందికిపైగా పోలీసులను మోహరించారు. కార్యాలయం ముందు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలపై ఆంక్షలు విధించారు. అవసరమైతే అరెస్టులకు 3 భారీ వాహనాలను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ రామారావు, తెదేపా నేత పల్లా శ్రీనివాస్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పలువురు తెదేపా కార్పొరేటర్లు గృహ నిర్బంధంలో ఉన్నారు. తెలుగుదేశం నాయకుడు బండారు అప్పలనాయుడును పోలీసులు స్టేషన్‌కు తరలించారు. మేనత్త ఆస్పత్రిలో ఉందని చెప్పినా వినకుండా తీసుకెళ్లారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత, భైరెడ్డి పోతన్నరెడ్డి తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## తిరుపతి యాత్రికులకు శుభవార్త

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఉత్తరాంధ్ర వాసులకు ఈస్ట్ కోస్టు రైల్వే శుభవార్త చెప్పింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈనెల 30 నుంచి తిరుపతి-శ్రీకాకుళం రోడ్డు వరకూ ప్రత్యేక రైలును ప్రవేశపెడుతున్నట్టు ఈస్ట్ కోస్టు రైల్వే వాల్తేరు డివిజనల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. రైలు నెంబరు 07451 ప్రత్యేక రైలు ఈనెల 30న ఆదివారం రాత్రి 8గంటల 10 నిమిషాలకు తిరుపతిలో బయలు దేరి మరుసటి రోజు 9.50 నిమిషాలకు విశాఖ చేరుకుంటుంది. విశాఖ నుంచి 10 గంటల 10 నిమిషాలకు బయలు దేరి మధ్యాహ్నం 12.30 నిమిషాలకు శ్రీకాకుళం రోడ్డు చేరుకుంటుంది. ఇదే రైలు (07452) తిరిగి 31వ తేదీ సమవారం సాయంత్రం 3 గంటలకు బయలు దేరి సాయంత్రం 5గంటల 15 నిమిషాలకు విశాఖ చేరుకుని మరుసటి రోజు ఉదయం 8 గంటలకు తిరుపతి కి చేరుతుందని వివరించారు. ఈ రైలు చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తుందని ఆయన త్రిపాఠి పేర్కొన్నారు. అంతేగాకుండా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రస్తుతం విశాఖ-తిరుపతిల మధ్య నడుస్తున్న డబుల్‌డెక్కర్ రైలుకు నవంబరు 2వ తేదీ నుంచి డిసెంబరు ఒకటవ తేదీ వరకూ అదనపు బోగీ ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌పై విద్యార్థులకు అవగాహన

పాడేరు, అక్టోబర్28, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ ఆధ్వ ర్యంలో జగనన్న స్పోర్ట్స్ క్లబ్ గురించి కళాశాలలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ మాట్లాడుతూ క్రీడలు వలన ప్రతి ఒక్కరూ మానసికమైనటువంటి ఉల్లాసం కలిగి, ఏకాగ్రత కలిగి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా సెట్విస్ సీఈవో పి నాగేశ్వర రావు అల్లూరి సీతారామరాజు జిల్లా డీఎస్డీవో ఏ జగన్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు అన్ని రంగాలలో ఉన్న క్రీడా పోటీలకు శిక్షణ కల్పిస్తామని, జిల్లా రాష్ట్ర స్థాయి పోటీ లకు పంపిస్తామని జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌ను అందరూ విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి రమేష్ కుమార్ జి గౌరీ శంకర్రావు ఆక్యువేసి కోఆర్డినే టర్ పి కోటేశ్వరరావు పిడి ప్రసాద్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఈనెల 31లోగా అడ్మిషన్లు పొందాలి

పాడేరు, అక్టోబర్28,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండ్ పేజ్ డిగ్రీ అడ్మిషన్లకు అప్లై చేసిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నుండి వెబ్ ఆప్షన్ ప్రక్రియ ప్రారంభం అయింది ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి పేర్కొన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి చేసుకోవాలన్నారు. 31వ తేదీ చివరి తేదీ అన్నారు.

## స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి : జెసి శివ శ్రీనివాసు

పాడేరు, అక్టోబర్ 28,ప్రభాతవార్త

స్పందనలో అందిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు కృషి చెయ్యాలని సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు ఆదేశించారు. ఇటీవల ప్రధాన కార్యదర్శి స్పందన ఫిర్యాదులపై సమీక్షిస్తూ ఫిర్యాదులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన ఫోటోలను సచివాలయం ద్వారా స్పందన పోర్టల్‌లో అప్ లోడ్ చేయాలని, అందుకు సంబంధించిన పని ప్రారంభించినప్పుడు, పని పూర్తి అయ్యాక, ఎండార్‌మెంట్ ఫిర్యాదుదారునికి అందించినప్పుడు మూడు, నాలుగు ఫోటోలు అప్ లోడ్ చేయాలని సూచించారని తెలిపారు. అదేవిధంగా ఏదో మొక్కుబడి పరిష్కారం కాకుండా, పరిష్కారం సక్రమంగా చేయాలన్నారు. ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ముఖ్యమంత్రి ఆశించిన రీతిలో పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ స్పందనలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 31న మినీ జాబ్ మేళా

పాడేరు, అక్టోబర్ 28,ప్రభాతవార్త

31వ తేదీన కొయ్యూరు మండలం శరభన్న పాలెంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మినీ జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, ఈ జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మినీ జాబ్ మేళాలో మోహన్ స్పింటెక్స్, సెంట్రల్ ఫార్మసీ, మథర్ అండ్ ఫాథర్ హెూమ్ నర్సింగ్ సర్వీసెస్ అనే మూడు సంస్థలు పాల్గొంటాయని వాటి ద్వారా 125 ఖాళీలు భర్తీ చేయటం జరుగుతుందని వివరించారు. ఆసక్తి గల 5 నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఎఎన్ఎమ్, ఎంపిహెచ్ డబ్ల్యు, జిఎన్ఎమ్, బి.ఎస్.సి నర్సింగ్ శిక్షణ పొందిన 18 నుండి 35సం.ల వయసు గల యువతీ యువకులు డబ్ల్యుడబ్ల్యుఏపీ ఎస్ఎస్‌డిసి.ఇన్ అనే వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, లేదా నేరుగా హాజరు కావచ్చని కలెక్టర్ సూచించారు. ఎంపికైన అభ్యర్థులు విజయవాడ, విశాఖపట్నంలలో పని చేయాల్సి ఉం టుందని, వారి అర్హతలు, ఎంపికైన సంస్థ ఆధారంగా రూ.7,500 నుండి రూ.15,000ల వరకు జీతం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. జాబ్ మేళాకు హాజరయ్యేవారు వారి దరఖాస్తు, విద్యా ర్హతల జిరాక్స్ ప్రతులు, ఆధార్, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మూడేళ్ల పాలనలో రూ.98 కోట్ల వ్యయంతో అరకు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు**
**-ముంచంగిపుట్టు మండలంలో గడపగడపకు కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ**

ముంచంగిపుట్టు అక్టోబర్ 28 ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం ముంచిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ ఏనుగు రాయి నడు మూరు గాదెల బూరుగు అల్లాముల, గిద్దల పుట్టు, బోండా పుట్టు గ్రామాల్లో 277 గడపల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీయడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సమస్యలను ఆయన నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరకు నియోజకవర్గం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమైంది నేటి వరకు తన నియోజకవర్గ పరిధిలో 6 మండలాల్లో 39 సచివాలయాల పరిధిలో ఉన్న 20 వేల 239 గడపలను 79 రోజుల్లో సందర్శించడం జరిగిందని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై గిరిజనులను అడిగి తెలుసుకుంటామని ఇప్పటివరకు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై అంతా సంతృప్తికరంగా ఉన్నారని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం హాయంలో మూడేళ్ల పాలనలో తన నియోజకవర్గ పరిధిలో రూ.98 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా మన్యం లో గిరిజనుల అభివృద్ధి కోసం జగనన్న ప్రభుత్వం కోట్లాది రూపాయలు వ్యయంతో మారు మూల గిరిజనులకు ప్రధానంగా అవసరమైన త్రాగునీరు విద్య, వైద్యం రహదారి విద్యుత్తు వంటి ప్రధాన మౌలిక సదుపాయాలు వసతులు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు వెచ్చించి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలో ఏ సమస్య ఉన్న తక్షణమే స్పందిస్తున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఏకమై మరల రానున్న 2024 ఎన్నికల్లో అఖండ విజయాన్ని చేకూర్చాలని ఆయన కోరారు. అరకు ఎమ్మెల్యేతో పాటు మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ మండల అధ్యక్షులు పాంగి పల్లికార్జున్ ఏనుగురాయి సర్పంచ్ నరసింగరావు ఎంపిటిసీలు సుబ్బలక్ష్మి పిఏసిఎస్ చైర్మన్ కూడా మచ్చలింగం వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు జగబందు జోలపుట్టు ఎంపిటిసి కమల నోట్ బిసి సెల్ డైరెక్టర్ వారణాసి మణి, ఎండి సులేమాన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వంతాల కొండలరావు జ్యాలపుట్ సర్పంచులు జనం తిరుపతి నీలకంఠం ఎంపిడీవో కిరణ్ కుమార్ వీఆర్వో జీవంద రమేష్ సీనియర్ నాయకులు సన్యాసి జయో అప్పారావు కూడా దాసు పులిరాజు పెద్దబాబు ఉదయ్ సిత్తుబాస్ బాలరాజు ప్రసాద్ రఘునాథ్ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## 108వాహనంలో ప్రసవం

జి మాడుగుల, అక్టోబర్ 28 ప్రభాతవార్త



పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణీని 108వాహనం తరలిస్తుండగా మార్గ మధ్యలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. మండలంలోని బీరం పంచాయతీ తాడివీధి గ్రామానికి చెందిన ఎస్ రాణి శుక్రవారం పురిటి రావడంతో కుటుంబ సభ్యులు 108వాహనానికి సమాచారం అందించారు. దీంతో రాణిని 108వాహనంలో తరలిస్తుండగా మార్గ మధ్యలో గుడలం వీధి సమీపాన ప్రసవించినట్లు ఇఎమ్‌టి శ్రీను తెలిపారు. రాణికి ఇది రెండో కాన్పని ఆయన తెలిపారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని జి మాడుగులలోని పీహెచ్‌సీకి వైద్యం నిమిత్తం తరలించినట్లు ఆయన చెప్పారు.

## అరకులోయలో టీడీపీ నేతలు హౌస్ అరెస్ట్

అరకులోయ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ తలపెట్టిన పోరు బాటకు ఆ పార్టీ చెందిన నాయకులు విశాఖకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకు న్నారు. దీనిలో భాగంగా శుక్రవారం తెల్లవారు నుంచే టీడీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. ఉత్తరాంధ్ర సమ స్యలపై పోరుబాట పేరుతో విశాఖ రుషి కొండపై అక్రమ నిర్మాణాలపై టీడీపీ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలెవ్వ రూ విశాఖకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుని, నాయకులు, కార్యకర్తలను ముందస్తుగానే గృహ నిర్బంధాలు చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర, పెదల బుడు మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ విజయనిర్మల, సీనియర్ నాయకులు ఉపర అర్జున్, వంతల రాము, కే సుబ్బారావు, పాడి చందు, బలరాం, మధు, బాలరాజు, త్రినాథ్, కుమార్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

## టిడిపి నేతలను గృహ నిర్బంధాలు చేయడం తగదు

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం**

అరకులోయ అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర సమస్యలు, విశాఖ రుషికొండ సమస్యపై నిరసన తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు విశాఖకు బయలుదేరిన టిడిపి నాయకులను పోలీసులు గృహనిర్బంధాలు చేయడం తగదని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం అన్నారు. శుక్రవారం విశాఖకు బయలుదేరిన శివేరి అబ్రహంను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన ఫోన్లో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులను హౌస్ అరెస్టులు చేయడం తగదని చెప్పారు. ఉత్తరాంధ్ర సమస్యలు, అలాగే విశాఖ రుషికొండ ఆక్రమణలపై పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను గృహ నిర్బంధాలు చేయడం మంచి పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. గృహనిర్బంధాలు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై టిడిపి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## పోలీసుల అదుపులో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత పైలా ప్రసాదరావు

మాడుగుల అక్టోబరు 28 ప్రభాతవార్త



తెలుగుదేశం విశాఖ కార్యాలయానికి వెళ్తున్న మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావుతో సహా పలువురు నేతలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. రుషికొండ అక్రమ తవ్వకాల నేపథ్యంలో నిరసనకు పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం పైలా ప్రసాదరావు పార్టీ కార్యాలయం లోనికి ప్రవేశిస్తున్న క్రమంలో అక్కడ మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. తమ పార్టీ కార్యాలయంలోకి వెళ్ళకుండా అడ్డుకోవడం ఏమిటి అని పైలా ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, పైలాకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పైలాను పోలీసులు బలవంతంగా వాహనం ఎక్కించారు. ఈ సందర్భంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన పలువురు మహిళా నేతలను కూడా బలవంతంగా పోలీసులు వాహనంలోకి ఎక్కించారు.ఈ సందర్భంగా పైలా మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ నిర్బంధ చర్యలకు పాల్పడుతున్నదని అన్నారు. పోలీసుల సాయంతో అక్రమ అరెస్టులకు దిగడం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గుర్తించారని చెప్పారు. శాంతియుతంగా నిరసన చేసే హక్కును అణచివేయడం ఘోరమని వైకాపా ప్రభుత్వ తీరును పైలా ఖండించారు. తొలుత పైలాతో పాటు పలువురు టిడిపి నేతలను రెండో పట్టణ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళిన పోలీసులు అక్కడ కొద్ది సేపు వుంచి మరలా వేరే ప్రాంతానికి తరలించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

మాడుగుల అక్టోబర్ 28 ప్రభాతవార్త

రైతులు వ్యవసాయంలో చెనియందు గట్టు పుట్టల వద్ద కరుణించి ,కాపాడు నాగరాజాని పుట్టలో నీకు పాలు గుడ్లతో నైవేద్యం పెట్టి పూజించెదము అంటూ పలు గ్రామాలలో కులవృత్తులతో పాటు రైతులు శుక్రవారం ఘనంగా నాగుల చవితి వేడుకలు నిర్వహించారు. ప్రతి కుటుంబం జరుపుకునే నాగులచవితి వేడుకలు ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో ఇంటి వద్ద పితృదేవతలకు పిండివంటలతో వడ్డేనలు చేసి తదుపరి పొలాల్లో గుట్టల్లో ప్రకృతి సిద్ధంగా వెలసియున్న పుట్టల వద్దకు తమ తమ కుటుంబాలతో తరలి వెళ్లి పుట్ట వద్ద పరిశుభ్ర పరిచి ఆవుపేడతో శుద్ధిచేసి ముగ్గులు వేసి పండ్లు సరివిడి సిమ్మిడి దీప దూప నైవేద్యాలతో నాగేంద్రునికి గుడ్లు పాలు పోసి పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ పూజా నిర్వహణలో బోని వారి కుటుంబంతో పాటు యడ్ల వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

మాడుగుల అక్టోబర్ 28 ప్రభాతవార్త



కంటి విషయంలో ఎటువంటి సమస్య తలెత్తునా అలసత్వం ఉండకూడదని వెంటనే సంబంధిత డాక్టర్‌లను సంప్రదించి తగిన సలహాలు సూచనలు తీసుకోవాలని కోటపాడు జెడ్పిటిసి, ఎంపీపీ ఈర్లే అనురాధ, రెడ్డి జగన్మోహన్‌లు అన్నారు. మండల కేంద్రం కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూప నందేంద్ర సరస్వతి స్వామి జన్మ దినో త్సవ వేడుకలను పురస్కరించుకొని విశాఖపట్నం నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇన్స్టిట్యూట్ సీఈవో కెబిఎన్ మణిమాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పాట పాడు ఎంపీపీ, జెడ్పిటిసి ప్రారంభించారు. ఆప్తమాలజిస్ట్ డాక్టర్ యశస్విని రోగులను పరీక్షించారు. ఈ శిబిరానికి సుమారు 300 మంది హాజరవుగా వీరిలో 30 మంది వరకు కంటి ఆపరేషన్ అవసరాన్ని గుర్తించారు. వీరికి శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ అండ్ ఇన్స్టిట్యూట్ జనరల్ మేనేజర్ కె.బంగార్రాజు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె.వి. వేణుగోపాల్ తెలిపారు. జెడ్పిటిసి ఈర్లే అనురాధ మాట్లాడుతూ మారుమూల గ్రామాల సైతం ఎంతోమందికి కంటి వెలుగులు అందిస్తూ, అవసరాన్ని బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్న శంకర్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఎంపీపీ రెడ్డి జగనన్న మోహన్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఇక్కడ నిర్వహించి ఉచితంగా కంటి తనిఖీలతో పాటు మందులు, శస్త్ర చికిత్సలు, అందించడం పట్ల శంకర్ ఫౌండేషన్ను అభినందిస్తూ ఈ ప్రాంత కంటి రోజులు మంచి సదా అవకాశమని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ ఆస్పటల్ అండ్ ఇన్స్టిట్యూట్ జనరల్ మేనేజర్ కె.బంగార్రాజు మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్ సంస్థ కంటి వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పరిశోధనా దిశగా ముందడుగు వేస్తుందని అన్నారు.ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటికి 3,93,151 యొక్క కంటి సత్ర చికిత్సలు చేసామని అన్నారు. ఈ ఏడాదిలో మొదటి అర్థ సం. నుండి 17,357 మందికి కంటి శస్త్రచికిత్సలు, 90 వేల 454 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని బంగారు రాజు అన్నారు. ఈశిబిరంలో శంకర్ ఫౌండేషన్ సిబ్బంది 15 మంది పాల్గొన్నారు.

## చెకుముఖి టాలెంట్ టెస్ట్ ప్రారంభం

మాడుగుల అక్టోబర్ 28 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రారంభం అయ్యింది. 28 నుండి 2వ తేదీ వరకు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 1000 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. శుక్రవారం ఆర్ సీఎం పాఠశాలలో ప్రారంభం జరిగింది. నవంబర్ 18న మండల స్థాయి, డిసెంబర్ 11,12 తేదీల్లో జిల్లా స్థాయి, జనవరి 8,9 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయి. జన విజ్ఞాన వేదిక డివిజన్ కమిటీ అధ్యక్షులు సురేష్ శాంతో, ప్రధాన కార్యదర్శి తాళ్లపురెడ్డి నాగచంద్ర, కార్యదర్శి జాగాని ఈశ్వరరావు, చంద్రశేఖర్, ఆర్‌సిఎం హెచ్‌ఎం సుజాత డొమినిక్, ఉపాధ్యాయులు సుజాత, ప్రశాంతి పాల్గొన్నారు.

## నాటు సారా బట్టీలపై మహిళా పోలీసుల ఉక్కుపాదం

మాడుగుల అక్టోబర్ 28 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం వెల్లంకి పరిసర ప్రాంతాలలో మహిళా పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 800 లీటర్ల బెల్లపు పులుపు ధ్వంసం చేశారు. నాటు సారా తయారు చేసిన విక్రయించిన ఎంతటి వారి కైనా కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ దాడులలో తురువోలు మహిళా పోలీస్ జి.సుజాత, చుక్కపల్లి మహిళా పోలీస్, భవాని అర్జున్ గిరి మహిళా పోలీస్, మనీషా వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

యలమంచిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో పంచరాత్రులు ఉత్సవాలను జరుపుకోవాలని యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గఫూర్, పట్టణ ఎస్సై కె. పాపినాయుడితో కలిసి శుక్రవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో ప్రసిద్ధి చెందిన భూలోకమాంబ అమ్మవారి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లను దర్శించుకునేందుకు పంచరాత్రుల మహోత్సవాలలో చివరి రోజైన శనివారం భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు తరలివస్తారు కాబట్టి శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు పట్టణంలో పలు ట్రాఫిక్ ఆంక్షలు విధించామన్నారు. అనకాపల్లి నుంచి యలమంచిలి వచ్చే వాహనాలు రేగుపాలెం జాతీయ రహదారి నుంచి యలమంచిలి లోకి ప్రవేశించాలని అలాగే అచ్యుతాపురం నుంచి పట్టణంలోకి ప్రవేశించే వాహనాలను గాజువాక బైపాస్ రోడ్డు వద్ద ఆపేస్తున్నామని ప్రజలు గమనించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా ఇద్దరు సిఐలు, 10మంది ఎస్సైలు, సుమారు 100మంది కానిస్టేబుళ్లు, హెూమ్ గార్డులతో కలిపి గస్తీ నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పూర్తిగా పోలీసులకు సహకరించాలని కోరారు.

## తెదేపా కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పద్మనాభం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న ఆదేశాలు మేరకు శుక్రవారం జరిగినటువంటి రుషికొండ నిరసన తెలియజేయడానికి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ పద్మనాభం మండల అధ్యక్షులు కోరాడ రమణ రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర రావు భీమిలి నియోజకవర్గం టి.ఎన్.ఎస్.ఎఫ్. ఉపాధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడుని ముందుగా పద్మనాభం పోలీస్ స్టేషన్‌వారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

## అయ్యప్ప భక్తులకు భిక్ష పెట్టిన ముస్లిం సోదరి

మాడుగుల అక్టోబరు 28 ప్రభాతవార్త



ఓ ముస్లిం సోదరి అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేసి తన మానవత్వాన్ని మత సామరస్యాన్ని చాటిచెప్పింది. వివరాలు పరిశీలిస్తే మాడుగుల గ్రామానికి చెందిన ముస్లిం సోదరి మండల కోప్షన్ నెంబర్ అయిన షేక్ ఉన్నీషా బేగం మాడుగులలో అయ్యప్ప దీక్షపట్టిన సుమారు 40 మంది స్వాములకు శుక్రవారం భిక్ష పేరుతో విందు భోజనం ఏర్పాటు చేసింది. అంతేకాకుండా హిందూ సంప్రదాయ ప్రకారం స్వాముల పాదాలకు నమస్కరించి తాంబూలం ఇచ్చి ధన్యవాదాలు తెలిపింది. ఇది తెలుసుకున్న వారంతా ఉన్మిషాని అభినందించి మతసామరస్యానికి ఒక ఆదర్శంగా చెప్పుకొచ్చా రు. అయితే పూర్వ నుంచి కూడా మాడుగులలో హిందూ ముస్లింలు కలిసి మెలసి ఉంటారు. తరతరాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతుండగా నూతన వరవడికి శ్రీకారం చుడుతూ గతం లో ఎవరు చేయని విధంగా అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయం అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## సీతంపేటలో డ్రై డే - ఫ్రై డే కార్యక్రమం

పి.ఎం.పాలెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం నగర పరిధిలో గల మధురానగర్, సీతం పేట ప్రాంతాల్లో డ్రై డే - ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ నివారణ పద్దతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజి శుభ్రంగా ఉంచుకోవాలని, స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కలుగచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహనిర్భంధాలతో ఉద్యమాలు ఆపలేరు : కోరాడ రాజబాబు

ఆనందపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబును శుక్రవారం అనందపురం పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ గృహనిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరన్నారు. ఋషికొండలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడానికి వెళ్తారని తెలిసి ఆ కార్యక్రమానికి వెళ్లకుండా 48 గంటల ముందే గృహ నిర్బంధం చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు వైఎస్సార్ ప్రభుత్వం పాల్పడుతుందని దీనిని అందరూ ఐక్యంగా తిప్పుకొట్టాలన్నారు. ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ప్లా కార్డులతో నిరసన తెలియజేశారు. రాజబాబుతో పాటు విశాఖ పార్లమెంట్ కార్యదర్శులు పిట్ట సురేష్ చిలక నర్సింగరావు నియోజకవర్గం యువత కార్యదర్శి పొంతపల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలలో ఇద్దరి మృతి

యలమంచిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణ, గ్రామీణ పిఎస్‌ల పరిధిలో శుక్రవారం రోడ్డు ప్రమాదాలలో జాతీయ రహదారిపై గల గ్రీన్ సిటీ వద్ద మట్టా చేతన్ కుమార్(31) మృతి చెందగా, రేగుపాలెం జాతీయ రహదారి వద్ద అడబాల రాజేష్(28) అనేవ్యక్తి మృతి చెందినట్లు పట్టణ ఎస్సై పాపినాయుడు, రూరల్ ఎస్సై సన్నిబాబులు తెలిపారు. ఈ ఘటనలపై పోలీసులు తెలిపిన వివరాలు మేరకు యలమంచిలి జాతీయ రహదారిపై మట్టా చేతన్ కుమార్, కుర్మానా వాసులు గురువారం మధ్యాహ్నం యలమంచిలి నుంచి తుని వైపు బైకుపై వెళ్తున్న వారి బైక్ గ్రీన్ సిటీ వద్ద అదుపు తప్పి డివైడర్‌ని ఢీకొనడంతో ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మట్టా చేతన్ కుమార్ అనే వ్యక్తి గురువారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. యలమంచిలి మండలం కొక్కిరాపల్లి వెంకటాపురం గ్రామానికి చెందిన అడబాల రాజేష్ అనే వ్యక్తి శుక్రవారం ఉదయం తన వ్యక్తిగత పనుల నిమిత్తమై యలమంచిలి నుంచి గోకులపాడుకి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు రేగుపాలెం కూడలి వద్ద తుని నుంచి అనకాపల్లి వైపు వెళ్తున్న ఎయ్చుర్ వ్యాను డ్రైవర్ అతి వేగంగా ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా యలమంచిలి వైపుకు మలుపు తిప్పుతుండగా ఎదురుగా తన ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీకొట్టడంతో ఎ.రాజేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు రూరల్ ఎస్సై కె. పాపినాయుడు తెలియజేశారు. ఈ ఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## శానిటరీ విభాగానికి స్వచ్ఛ విశాఖ పురష్కారం-2022

భీమునిపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

జీవీఎంసీ భీమిలి జోన్‌కు చెందిన శానిటరీ విభాగానికి స్వచ్ఛ విశాఖ పురష్కారం-2022 ఎంపిక అయ్యారు. విశాఖ జీవీఎంసీ అడిషనల్ కమీషనర్ (ఎ.డి.సి.) సన్యాసిరావు చేతులు మీదుగా జీవీఎంసీ భీమిలి జోన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.మహాలక్ష్మి నాయుడు, మేస్త్రీ రేగాని రవి, వర్కర్స్ పాడుగు వెంకటలక్ష్మి, సబ్బి తాతారావు, పితల అప్పారావు, సచివాలయం శానిటరీ విభాగం సెక్రట రీస్ రాజేష్, కిరణ్ అందుకొన్నారు. భీమిలి జోనల్ కమీషనర్ వెంకటరమణ వారిని అభినందించారు.

## ఎల్లమ్మ కుటుంబానికి న్యాయం చేస్తాం

**సిపిఎం పార్టీ, ముత్తం శెట్టి మహేష్ చొరవతో సమస్య పరిష్కారం**

ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఐకమత్యంగా ఉండడంతోనే ఎల్లమ్మ కుటుంబానికి భూ నిర్వాసితులకు న్యాయం జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు లోకనాదం పేర్కొన్నారు. ఆనందపురం పంచాయితీ, పొడుగు పాలెంలో వృద్ధురాలు శినగం ఎల్లమ్మను జెసిబితో తొక్కించిన ఘటనలో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ మేరకు బాధితులు సిపిఎం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నారు. శుక్రవారం ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు లోక్నాథం, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గు నాయుడు, భీమిలి డివిజన్ నాయకులు ఆర్ఎస్ఎస్ మూర్తి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మొత్తం శెట్టి మహేష్, మజ్జి వెంకట్రావు, సినగం రామారావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాల తరఫున స్థానిక తహశీల్దార్ రామారావుతో సంప్రదింపులు జరిపారు. తహశీల్దార్ బాధితులకు ప్రభుత్వం భూములను తీసుకోకుండా, అంగన్వాడీ కేంద్రాన్ని వేరేచోటికి ఏర్పాటు చేస్తామని, భూ నిర్వాసిత బాధితులు సర్వేనెంబర్ 43/6లో 38 సెంట్లు ప్రస్తుతం ఉన్న 20 కుటుంబాలకు పట్టాలు ఇప్పిస్తామని తెలిపారు. కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని, ఒకరికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు చేపడతామని, ఎల్లమ్మ మృతికి కారకులైన కాంట్రాక్టర్ జెసిబి డ్రైవర్‌పై చట్టపరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. మృతురాలు ఎల్లమ్మ కుటుంబానికి న్యాయం చేసి ఆదు కోవాలని భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ తహశీల్దార్ రామారావుతో సంప్రదించారు. వైఎస్ఆర్సిపి నాయకులు మజ్జీ వెంకటరావు, బంక సత్యనారాయణ, బిఆర్‌బి నాయుడు పాల్గొన్నారు.

## కత్తితో గాయపరిచినందుకు ఏడాది శిక్ష ఖరారు

పద్మనాభం, అక్టోబర్ 28ప్రభాతవార్త

తలపై కత్తితో గాయపరిచిన వ్యక్తికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష పడినట్లు పద్మనాభం సీఐ, ఎన్.సన్యాసినాయుడు తెలిపారు. ఇచ్చిన వివరాలు ప్రకారం 2016లో రెడ్డిపల్లి గ్రామపంచాయితీలో ఉన్న షేక్ నాగూర్ చికెన్ దుకాణం వద్ద బాలాజీకి షేక్ నాగూర్ మధ్య జరిగిన గొడవలో షేక్ నాగూర్ పల్లా బాలాజీపై కత్తితో దాడి చేశాడు. దీనిపై పల్లా బాలాజీ పద్మనాభం పోలీస్ స్టేషన్లో షేక్ నాగూర్ పై ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు విశాఖపట్నం 11వ మెట్రోపాలిటియన్ కోర్టు వారు సాక్షుల విచారణ అనంతరము నేరం రుజువు కావడంతో షేక్ నాగూర్‌కు ఒక ఏడాది పాటు జైలు శిక్ష విధించారని పద్మనాభం స్టేషన్ సిఐ సన్యాసినాయుడు తెలిపారు.

## విద్యుత్ బిల్ కౌంటర్‌ను పునరుద్ధరించాలి : కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

ఆనందపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ బిల్లు కౌంటర్‌ను పునరుద్ధరించాలని వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాటాడుతూ మండలంలో 26 పంచాయితీలు ఉండగా స్థానికంగా విద్యుత్ బిల్లు చెల్లింపులకు కౌంటర్ లేకపోవడంతో ప్రజలు అన్నారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. గతంలో ఇక్కడే చెల్లింపులు జరిగేవని అయితే గత ఏడాదిగా కౌంటర్ మూసివేయడంతో ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి కౌంటర్‌ను పునరుద్ధరించాలని నవీన్ జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు.



నక్కపల్లి మండల సిహెచ్.ఎల్.పురం, పెద్దతినార్ల, చందనడా, ఎన్.నర్సాపురం గ్రామాలలో 2 కోట్ల 19లక్షలతో జలజీవన్ మిషన్ వాటర్ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేసిన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆయనతోపాటు సర్పంచ్ మైలపల్లి శ్రీను ఎంపిటీసీ ఎం.నాగేశ్వరరావు సీరం నరసింహామూర్తి పల్లా నాగరత్నం చిన్నబ్బాయిలు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

శ్రీకాకుళం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 29 అక్టోబర్ 2022

# సమయానికి రాని సచివాలయం సిబ్బంది

-వడ్డితాండ్రలో లబ్ధిదారులు ఎదురుచూపులు






**సంతబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని వడ్డితాండ్ర గ్రామ సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. స్థానికంగా ఉండరు సరికదా 11 గంటల సమయం దాటినా కొంత మంది సిబ్బంది హాజరు కాని పరిస్థితి ఉంది. ఇక్కడ సిబ్బంది పనితీరుపై మీడియా బృందం శుక్రవారం చేసిన పరిశీలనలో వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడింది. ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే కాకుండా మరింత చేరువు చేయాలని ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకు వచ్చింది. అయితే వడ్డితాండ్ర సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. ఉదయం 11 దాటినా ఫిషరీస్ అసిస్టెంట్, ఎఎన్ఎం తప్ప మిగతా ఎవరు విధులకు హాజరు కాకపోవడం, 11 అయినా సచివాలయం తెరవకపోవడం, సచివాలయానికి వచ్చిన వారిని పట్టించుకోకపోవడం స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అప్పిని రత్నాలమ్మ కొన్ని మంజువేణి, యజ్జల రాములు, తేజేశ్వర్ బెహరాతో పాటు పలువురు వివిధ పనులపై వడ్డితాండ్ర సచివాలయానికి 10 గంటలకు వచ్చి పడిగాపులు కాయగా 11 గంటలకు వచ్చిన ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, కంప్యూటర్, ప్రింటర్ మరమ్మతులలో ఉందని పలు కారణాలు చెబుతూ దండుగోపాలపురం సచివాలయానికి వెళ్లమని ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం. ఈ సచివాలయంలో బయోమెట్రిక్ విధానం కూడా తూతూ మంత్రంగానే చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో సిబ్బంది ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారని, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన లబ్ధిదారులు వారి కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. ఎంతకీ రాకపోవడంతో మరుచటి రోజుకి ఆ పని వాయిదా వేసుకోవడం తప్పడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని కోరుతున్నారు. వడ్డితాండ్ర సచివాలయం 11 గంటల వరకు సిబ్బంది రాకపోవడంతో ఎంపిడిఓ ఉమాసుందరిని వివరణ కోరగా సమయపాలన పాటించకుండా, విధులు సమయానికి సక్రమంగా నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటానని మెమోలు జారీ చేస్తానని తెలిపారు.

# మున్సిపాలిటీలో ఎఈలను నియమించండి



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మున్సిపాలిటీలో ఏఈ పోస్టులు ఖాళీగా ఉండడంతో అభివృద్ధి పనులు జరగడం లేదని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రాజారావు అర్బన్ హెల్త్ క్లీనిక్ పనులు ఎఐఐబి ప్రాజెక్ట్ పనులు పరిశీలించారు. 14, 15వ ఆర్థిక సంఘం పనులు జరగడం లేదని వెంటనే ఏఈలను నియమించాలని కోరారు. ఈ పర్యటనలో ఇఇ సుగుణాకరరావు, డిఇ సుధాకర్, ఇన్‌చార్జ్ ఎఇ పృధ్వీ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థిని ప్రతిభ



**పాలకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బండారు రామ్‌బాయి రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తోంది. పట్టణం లోని స్థానిక వడమకాలనీకి చెందిన ఈ విద్యార్థిని ఈనెల 21 నుండి 23వరకు ఏలూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో 800 మీటర్ల పరుగుపందెంలో రెండోస్థానం సాధించి పాఠశాల పేరును నిలబెట్టింది. ఈ సందర్భంగా రామ్‌బాయిను పాఠశాల హెచ్ఎం సూర్యనారాయణతో పాటు ఐటిడిఎ డిపిఒ సతీష్‌కుమార్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ గురుబల్లి రవికుమార్‌లు అభినందనలతో ముంచెత్తారు.

# భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలి!



**రేగిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.రామ్మూర్తి నాయుడు, సిఐటియు రేగిడి మండల మహాసభలో పిలుపునిచ్చారు. ఉంగరాడ మెట్ట వద్ద జరిగిన మండల మహాసభను ఉద్దేశించి రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ సిఐటియు విజయనగరం జిల్లా 10వ మహాసభలు నవంబర్ 20, 21 తేదీల్లో ఎస్.కోటలో జరుగుతాయని, ఈ మహాసభల్లో జిల్లాలో ఉన్న సమస్యలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, ఉద్యోగ సమస్యలు పరిష్కారానికై ఐక్య ఉద్యమాల వారధి, పోరాటాల సారధి సిఐటియు నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**గార, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని వైఎస్ఆర్ సీపీ నేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం పంచాయతీలో జరిగిన గడపగడపకు వైసిపి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి అర్హులైన పేదలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా, చేయూత, విద్యాదీవెన, విద్యా కానుక వంటి ఎన్నో పథకాలు అందిస్తున్న ఘనత జగన్‌దేనన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొండు రఘురాం, సర్పంచ్ గొలివి వెంకటరమణ, గొండు కృష్ణమూర్తి, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి




**మందస, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేలా సృజనాత్మకతను వెలికి తీసేలా పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్ సంబరాలను మండలంలో గల పట్టణ సిరిపురం ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వారు మండలస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికవుతారని పాఠశాల సైన్స్ విభాగ ఉపాధ్యాయులు ఎస్.సోమనాథం, ఎస్.నారాయణరావు, తనూజ, హరితరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సింహాచలం, భీమారావు, సుశాంత్‌కుమార్, మోహనరావు, ఢిల్లీరావు, శశి, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మజ్జి శ్రీనివాసరావుకు అరుదైన పురస్కారం




**వీరఘట్టం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విజయవాడలోని లబ్బిపేట, ఎస్. కన్వన్షన్ హాలులో శుక్రవారం ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర గవర్నర్ బి.విశ్వ భూషణ్ హరిచందన్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డును ఉత్తరాంధ్ర సీనియర్ వైకాపా నాయకులు, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య నాయకులు, విజయనగరం జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అరుదైన పురస్కారం అందుకున్నారు. రక్తదానాన్ని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషించిన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావుకు అరుదైన గౌరవమే దక్కింది. ఆయన ప్రతిష్టాత్మక ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డుకు ఎంపికయ్యి ఈ ప్రాంత గౌరవాన్నే ఇనుమడింపజేశారు. జిల్లా వ్యాప్తంగా రక్తదానాన్ని ప్రోత్సహించడంలో ముఖ్య భూమిక పోషించారు. ఈ బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పెద్దమొత్తంలో విరాళాలను సమకూర్చడానికి కృషి చేయడమే కాకుండా, రక్త దానాన్ని, లైఫ్ మెంబర్లను పెద్దసంఖ్యలో చేర్పించినందుకు 2020-21 సంవత్సరానికి గానూ ఆయన ఈ గౌరవాన్ని పొందారు ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, మజ్జి పుష్పాంజలి, కుమార్తె మజ్జి సిరి సహస్ర, కుమారుడు మజ్జి శ్రీసాయి, మోహిత్‌లు పాల్గొన్నారు. చిన్న శ్రీనుకు అరుదైన అవార్డు లభించడం పట్ల రాజ కీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు, అభిమానులు అభినందనలతో ముంచెత్తారు.

# అటవీ హక్కుల చట్టంపై కమిటీ సభ్యులు అవగాహన సదస్సు



**కొత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని మహసింగి గ్రామాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుంటూ పలు మండలాల్లో గిరిజన రైతులు, గిరిజన మహిళలనే లక్ష్యంగా చేసుకుంటూ పని చేస్తున్న వెలుగు అసోసియేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ శుక్రవారం తమ శిక్షణా కార్యాలయంలో అటవీ హక్కుల చట్టంపై కమిటీ సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో ముఖ్యంగా అటవీహక్కుల చట్టం 2006 సవరించిన నిబంధనలు 2012తోపాటు ఉపాధిహామీ చట్టంతో సంక్రమించిన హక్కులు, బాధ్యతలు, విధులు వాటిని పొందే మార్గాలు ఎలా కాపాడుకోవాలి తదితర అంశాలు అలాగే వీటిలో మహిళల పాత్ర అవకాశాలు గురించి పూర్తిస్థాయి అవగాహన కల్పించినట్లు వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బి.సంజీవరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బి.సంజీవరావు, ఏరియా కోఆర్డి నేటర్ ఎ.నాగరాజు, రిసోర్సు పర్సన్ కె.దాసునాయుడు, బి.వెన్నెల, పీసీ టి.మిన్నారావు, సిఓ పార్వతి పాల్గొన్నారు.

# ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ని సందర్శించిన ఎంపీడిఓ, ఈఓపిఆర్‌డి



**సోంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** సోంపేట మండలం మామిడిపల్లి గ్రామంలో సగంలో ఆగిపోయిన ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ని స్థానిక ఎంపిడిఓ బి.వెంకటరమణ, ఈఓపిఆర్‌డి వాసుదేవులు సందర్శించి త్వరగా పూర్తి చేయాలని స్థానిక సర్పంచ్, సచివాలయ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లును సూచించారు. ప్రక్కన ఉన్న స్థానిక బిసి హాస్టల్‌ను సందర్శించి అక్కడ గత సంవత్సరం నుంచి పని చేయని బోర్‌ని తక్షణమే మరమ్మతు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాధవరావు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువులకు భరోసాగా రాజేష్



**కవిటి, అక్టోబరు 28ప్రభాతవార్త :** ఐదుగురు పేద విద్యార్థుల చదువులకు భరోసాగా నిలిచారు ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేననేత లోళ్ళ రాజేష్.ఇటీవల కాలంలో ఇసుకలపాలెం సర్పంచ్ బైపల్లి ఈశ్వరరావు కుమారుడు బైపల్లి హర్షిత్ జ్ఞాపకార్థం ఈ పేద విద్యార్థులకు భరోసా కల్పిస్తున్నట్లు రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురువారంనాడు కవిటి కళ్యాణి విద్యాసంస్థల్లో చదువుతున్న ఐదుగురు పేద విద్యార్థుల చదువులకుగాను 50వేల రూపాయిల చెక్కును ప్రిన్సిపాల్‌కు అందించారు.ఇకపై ప్రతి ఏటా ఐదుగురు పేద విద్యార్థుల చదువులకు తాను భరోసాగా నిలిస్తానని అన్నారు.ఈ కార్యక్రమములో జనసేన రాష్ట్ర జాయింట్ కార్యదర్శి బైపల్లి ఈశ్వరరావు,దాలయ్య,కాళీలతోపాటు పలువురు జనసేన సైనికులు,ప్రతినిధులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# బూర్జ మండలంలో ప్రతి గ్రామం అభివృద్ధి చేయడమే లక్ష్యం



**బూర్జ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** బూర్జ మండలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని, గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయడమే గడప గడపకూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆమదాలవలస ఎంఎల్ఎ, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. శుక్రవారం బూర్జ మండలం పెద్దపేట సచివాలయ పరిధిలో జగన్నాధపురం, బొమ్మిక గ్రామంలో బూర్జ మండల వైసిపి క్యాడర్‌తో కలసి స్పీకర్ నిర్దేశిత గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమంలో హాజరై అక్కడ ప్రజా సమస్యలపై ఆరా తీశారు. గత మూడున్నర సంవత్సరాలుగా సిఎం జగన్మోహనరెడ్డి చేపట్టిన పలు జనరంజిక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలుపై అవగాహన పరిచారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపిపిలు బుడుమూరు సూర్యా రావు, కరణం కృష్ణంనాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుమ్మిడి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక ఎంపిటిసి ఖండాపు నవీన, స్థానిక నాయకులు వావిలపల్లి గోవిందరావు, దుప్పాడ వెంకటనాయుడు, సవర బాపన్న, రామారావు, ఆనందరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# అసంపూర్తి రైల్వే వంతెనను పూర్తిచేయండి : ఎంపి రామ్మోహన్‌నాయుడు



**కవిటి, అక్టోబరు 28ప్రభాతవార్త :** మండలం బెలగాం పంచాయితీ జాడుపూడి ఆర్ఎస్‌లో అంసపూర్తి రైల్వే బ్రిడ్జ్‌ను తక్షణమే పూర్తిచేసి న్యాయం చేయాలంటూ ఎంపి రామ్మో హన్‌నాయుడుతోపాటు బెలగాం, జాడుపూడి ఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రతినిధులు గురువారంనాడు భువనేశ్వర్‌లోగల డిఆర్ఎం రింకేయేశ్రామ్‌కు వినతిపత్రం అందించి ఇక్కడ సమస్యలు వివరించారు.అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే దీనిపై పూర్తి వివరాలు సేకరించి ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో జాడుపూడి,బెలగాంకు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# 31న జీ తెలుగులో ప్రారంభం కానున్న అమ్మాయిగారు ధారావాహిక

**అరసవల్లి అక్టోబర్ 28 ప్రభాత వార్త :**

అందరినీ ఆకట్టుకునే కథాంశం విశాఖపట్నం తండ్రి ప్రేమ కోసం తప పడే కూతురు, కూతురిని దూరంగా పెట్టే తండ్రి సన్నివేశాలతో అందరినీ ఆకట్టుకునే విధంగా విభ్ని కథాంశంతో అమ్మాయిగారు అనే సరికొత్త ధారావాహిక సీరియల్ ఈ నెల 31న జీ తెలుగులో ప్రారంభం కానున్నదని జీ నిర్వాహకులు తెలిపారు. నేటితరం తండ్రి కూతురు అనగానే అందరికీ గుర్తుకు వచ్చే సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుమార్తె సితార లాంచ్ ప్రోగ్రాంలో డైలాగ్స్ చెప్పారు.

# టీడీపీ మాజీ మంత్రి కళా వెంకటరావు హౌస్ అరెస్ట్



**రాజాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** రాజాంలో కళా వెంకటరావు హౌస్ అరెస్ట్ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అప్పుడు 1977లో ఎమర్జెన్సీ ప్రకటించారు. మళ్లీ ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమర్జెన్సీ అమలవుతుంది. ప్రభుత్వాన్ని జగన్మోహన్‌రెడ్డిని ఓటమి రూపంలో బంగాళాఖాతంలో పడేసే పరిస్థితి వస్తుంది. ఇందిరాగాంధీ టైంలో ఎమర్జెన్జీ పరిస్థితి చవిచూసింది నువ్వు కూడా చవి చూస్తావ్ ఇంకా చీ అనే రోజులు వస్తాయి. విశాఖపట్నం ఒక అందాల సిటీ రిషికొండనుపాడు చేసి విశాఖ అందాలను విఘాతం చేస్తున్నారు. విశాఖ భూములను మీహెచ్ మేన్లు ఆక్రమించారు. ప్రభు త్వం భూములన్ని మొత్తం దోచేశారు. ఏం చేసినా ప్రజాస్వామ్యం కోసం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ పోరాడుతుంది. మీరు వెలిగే సూర్యుడిని అరచేత్తో అడ్డుకోలేరు తాటాకు చప్పులకు పోలీస్ టోపీలకు భయపడేది లేదు. మూడు పువ్వులు, ఆరు కాయలు కోసం నువ్వు ఎప్పుడు ఎన్నికలకు వచ్చినా నీ దుంప తీస్తారు, నీ అంతు చూస్తారు.

# గోప్యంగా నాడు-నేడు పనులపై సమావేశం



**ఆమదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులపై సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గోప్యంగా నిర్వహించారు. సచివాలయ పరిధిలో గల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిఆర్‌పిలతో కలిపి నిర్వహించిన ఈ సమావేశంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలో నిర్వహిస్తున్న పనులు అధికారుల పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నట్లు పలువురు ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న పనులు సకాలంలో నిర్వహించకపోవడం వలన తరగతులకు అంతరాయం కలుగుతుందని పలువురు అంటున్నారు. పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పనులు గ్రామస్థాయిలో నిర్వహించడం వలన నాణ్యత ప్రమాణాలు అంతంత మాత్రమే చెప్పుకోవచ్చును. పాఠశాలలో చేపట్టి నాడునేడు పనులపై విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తే పలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు.

# చైత్రకు అభినందించిన ఆశ్రమ నిర్వాహకులు



**కంచిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కంచిలి ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె చైత్రకు వానప్రస్థ ఆశ్రమంలో పలువురు ఆశీర్వదించారు. చిన్నారి చైత్ర జన్మదినం సందర్భంగా కంచిలి మండలం తలతంపర గ్రామం వద్ద వానప్రస్థాన ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, అభాగ్యులకు చైత్ర కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రతి వృద్ధులకు, అభాగ్యులకు మిఠాయిలు, పళ్లతో పాటు చలికాలం సందర్భంగా దుప్పట్లు, స్టీల్‌ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారికి ఆశీర్వదిస్తూ జన్మదిన పండుగను అనాధల వద్ద చేసుకోవడం గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టెక్కలి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సీఎం సమీక్ష



**టెక్కలి, అక్టోబర్28 ప్రభాతవార్త**

తాడేపల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి టెక్కలి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిఎంతో టెక్కలి పట్టణంలో బాగా త్రాగునీటి కొరత ఉన్నందున ఇంటింటికి కొళాయి కనెక్షన్లు కల్పించాలని వాటికి నిధులు మంజూరు చేయాలని సుమారు మూడు నాలుగు కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందని వారికి సిక్స్ స్టెప్ వాల్యుడేషన్ చేస్తున్న సచివాలయ పరిధిలో ఆన్‌లైన్ కారణాలు తొలగించడం లేదు కావున లబ్ధిదారులకు నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వ పథకాలు అందడం లేదని వారికి అవకాశం కల్పించాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో రాష్ట్ర కళింగ కోమటి కులస్తులకు వసతి సముదాయానికి స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పని చేస్తున్న పలువురు డాక్టర్లు దూరప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల వారు సెలవు పెట్టి ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నందున, ఎవరు ప్రాంతాల్లో పని చేస్తున్న డాక్టర్లు ఆయా ప్రాంతాల్లో కొనసాగించాలని తద్వారా ప్రభుత్వం చేపట్టిన వైద్యంపై మంచి ఫలితాలు అందుతాయని ప్రజలకు కూడా సహాయం చేసినట్టు ఉంటుందని, రోగులకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ విషయాలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ వీటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చియున్నారు.

# పోలీసుల త్యాగాలు మరువలేనివి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కాశీబుగ్గ డిఎస్పీ శివరామిరెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మండలం జర్జంగి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాఠశాల నుంచి అన్నెపుపాపారావు వీధి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం జీవించి మరణించే ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టారని ఆ సమయంలో ఎంతో మంది సైనికులు అమరులయ్యారని, ఆరోజులు పురస్కరించుకుంటూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధులను స్మరించుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట సిఐ రాము, స్థానిక ఎస్సై షేక్ ఖాదర్‌బాషా, గ్రామపెద్దఅన్నెపు రామారావు, పోలీసులు చింతాడ దుర్గారావు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి



**సాలూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలు శక్తిని మించి ఆపరేషన్లు చేయించుకున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం ఉదయం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొర నివాసం వద్ద ఉన్న క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరు చేసిన చెక్కులను లబ్ధిదారులకు రాజన్నదొర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ చేసుకుని ఎంతో మంది ఆరోగ్యం జీవిస్తున్నారని సిఎం జగన్ ఎప్పుడు పేదల గురించి ఆలోచిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మక్కువ గ్రామానికి చెందిన నారం శెట్టి మనీషాకు మూడు లక్షలు, సాలూరు పట్టణ బంగారు కాలనీకి చెందిన పొలిశెట్టి పద్మకుమారికి 60 వేలు అలాగే కన్నంపేట గ్రామానికి చెందిన నక్క ల్మోణకు 70 వేలు రూపాయలు చెక్కును డిప్యూటీ సిఎం చేతుల మీదుగా అందించారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుర్తుతెలియని యువకుడు హత్య...?



**బొబ్బిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో కలవరాయి పంచాయితీ పరిధిలో గుర్తితెలియని యువకుడు హత్యకు గురయ్యాడు. శుక్రవారం బొబ్బిలి మండలం కలవరాయి పోడు భూములులలో నేల బావిలో గుర్తు తెలియని శవం ఉన్నట్లు విఆర్ఓ లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేసారు. దీనితో బొబ్బిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎస్సై జ్ఞాన ప్రసాదులు, సత్యనారాయణ, ఎస్సై సన్యాసిరావు.తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం డిఎస్పీ మెహనరావు పరిశీలించాక నేలబావిలో మెడకు సర్వేరాయి కట్టి కాళ్ళ కట్టేసి ఉన్న గళ్ళ షర్టు ఆప్ లిక్కరు వేసుకొన్న సుమారు(25)ఉన్న యువకుని శవం ను బయటికితీసి శవపంచనామ చేసి అక్కడే పొలంలో పూడ్చి పెట్టారు.దీనిపై కేసు నమోదు చేసి ధర్యాప్తుచేస్తామని డిఎస్పీ మెహనరావుతెలియజేసారు.ఈకార్యక్రమంలో కలవరాయి గ్రామ సర్పంచ్ బొత్స నటరాజు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యువజనోత్సవాలు

**పార్వతీపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి యువజనోత్సవాలను నవంబర్ 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు యువజన సర్వీసులశాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బి.రామానందం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యువజనోత్సవాల్లో భాగంగా జానపద నృత్యాలు, జానపదగీతాలు, ఓన్ యాక్ట్‌ప్లే (హిందీ/ఇంగ్లీషు), వకృత్వ పోటీలు సాంప్రదాయ గాత్రం, సాంప్రదాయ నృత్యాలు మణిపురి ఒడిసా భరతనాట్యం, కూచిపూడి, కథక్, సాంప్రదాయ వాయిద్యాలు, పిల్లనగ్రోవి, వీణ, సితార తదితర సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో 15-29 సంవత్సరాల మద్య వయస్సున్న యువతీయువకులు సఖిగ్రూఉలు పాల్గొనవచ్చని ఆయన చెప్పారు.మరిన్ని వివరాలకు 8247554334కు సంప్రదించాలన్నారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి!



**శృంగవరపుకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవర నుంచి తాటిపూడి వెళ్లే ప్రదాన రహదారిలో జాతీయ రహదారికి సంబందించి రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి అదే విధంగా కాలువ పనులు కూడా జరుగుతున్నాయి. అయితే పనులు జరుగుతున్న ప్రదేశం వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలేదు దీంతో వాహనాల రాకపోకలలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రివేళల్లో నానా ఇబ్బందులు పడుతున్నామని వాహనాల రాకపోకలు సాగిస్తున్న డ్రైవర్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రాకపోకలలో ఏ సమయంలో ఏం జరుగుతుందేమోనని వాహనదారులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బొడ్డవర సమీపంలో ఎమ్మెల్సీ రఘురాజు నివాసం దగ్గరలో జరుగుతున్న కాలువ మరమ్మతులు పనులు వద్ద బారీ లోడ్‌తో లారీ వెళుతూ పక్కకు ఒరిగి పెనుప్రమాదం నుంచి బయట పడింది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి పనులు జరుగుతున్న ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## విద్యార్థులతో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం



**రామభద్రపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విద్యార్థులకు ఆయుధాలపై రామభద్రపురం పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ సురేంద్ర నాయుడు గురువారం అవగాహన కల్పించారు. పోలీసులు వాడే ఆయుధాలు, వాటి పేర్లు, అవి వాడిన తీరు, అవి ఎలా పని చేస్తాయి, ఎటువంటి జాగ్రత్త తీసుకోవాలో వివరించారు. పోలీసులు విధులు ఎలా ఉంటాయో వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హౌస్ అరెస్టు!



**కొత్తవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విశాఖపట్నంలో జరిగే నిరసన కార్యక్రమానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలజీ అప్పల రాంప్రసాద్ వెళ్ళేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తమ నివాసం వద్దనే స్థానిక పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గజపతినగరం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** గంట్యాడ మండలంలోని నరవ గ్రామానికి చెందిన సుంకరి శంకర రావుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.75 వేలు ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పీటీసీ, ఎఎంసి చైర్మన్, క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.ఎల్.ఎన్ రాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ పి.నారాయణమూర్తి ఎస్.సి సెల్ అద్యక్షులు జైహిందకుమార్, నరవ సర్పంచ్ బాస్కరరావులు పాల్గొన్నారు.

## నేడే హజరత్ ఖాదర్ బాబా 126వ జయంతోత్సవం

- భారీ అన్నసమారాధన

- ఘనంగా ఏర్పాట్లు : ముతవల్లి డా.ఖలీల్ బాబు



**విజయనగరం (ప్రభాతవార్త) :** సూఫీ సెహన్షా ఆధ్యాత్మిక చక్రవర్తి హజరత్ సయ్యద్ ముహమ్మద్ బాబా కాదర్ వలి 126వ జయంతోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించ నున్నట్లు ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి (ధర్మకర్త) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షా తాజ్ ఖాదరీ సాబరీ తెలిపారు. ఖాదర్ బాబా ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బాబామెట్ట దర్గా దర్బార్ షరీఫ్‌లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది ఖాదర్ వలి బాబా భక్తులు, ఆయన ప్రియ శిష్యులు హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా శిష్య బృందం ఈ వేడుకలకు విచ్చేస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జయంతోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఖాదర్ బాబా దర్గాలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరుగుతాయని చెప్పారు. సాయంత్రం ఆరు గంటల నుంచి దర్బారలో ప్రత్యేక వేడుకలు, భారీ కేక్ కటింగ్‌తో పాటు, ఏడు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వేలాది మంది భక్తులకు, ప్రజలకు భారీ దివ్యన్న సమారాధనను నిర్వహించనున్నట్టు తెలిపారు. భక్తులు, స్థానిక ప్రజలతో పాటు అనేక మంది ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారు లకు ఖాదర్ బాబా జయంతోత్సవ వేడుకలకు ఆహ్వానించినట్టు దర్గా, దర్బార్ ధర్మకర్త ఖలీల్ బాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొని బాబా వారి దివ్యశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు.

## టిడిపి కురుపాం నాయకులు విశాఖలో అరెస్టు!



**కురుపాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విశాఖపట్నంలో గల రుషికొండ వద్ద టిడిపి నాయకులు తలపెట్టిన నిరాశ కార్యక్రమానికి వెళుతున్న కురుపాం టిడిపి నాయకులు విశాఖ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. విశాఖ వద్ద గల రుషికొండ పూర్తిగా అక్రమాలకు గురైందని దీనిని రక్షించుకునేందుకు ఉత్తరాంధ్ర పరిరక్షణ కమిటీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి హాజరు అవుతున్న తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికారప్రతినిధి కోలా రంజిత్‌కుమార్‌లను విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అదిష్టానం పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి వెళుతున్న కార్యకర్తలను నాయకులను అరెస్టు చేయటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే అన్నారు. ఇది అన్యాయమన్నారు.

## రైతుభరోసా కేంద్రాల్లో ఇక్రాప్ జాబితాల ప్రదర్శన



**పాచిపెంట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో గల రైతుభరోసా కేంద్రంలో ఇక్రాప్ జాబితాలు ప్రదర్శన చేసినట్లు వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో గొట్టురు పంచాయతీ పరిధిలో గల కుడుమూరు రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖాధికారులతో సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు, రైతు ఇకెవైసి పూర్తయిపోయిన రైతులకు తమ పంటల వివరాలు తెలియాలనే ఉద్దేశ్యంతో అలాగే ఏవైనా తప్పులు జరిగిఉంటే సరిదిద్దుకునే చివరి అవకాశం ఈ పంట నమోదు చేసిన రైతుల జాబితాలను రైతుభరోసా కేంద్రంలో సిద్ధం చేసి ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ జాబితాలను పరిశీలించి తప్పులు ఉన్నట్లయితే గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలని కోరారు. ఇ-పంట నమోదు ఆధారంగనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో జరుగాయని పంటల బీమా పంట నష్టపరిహారాలు చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఇ పంట నమోదులో విస్తీర్ణం గాని నీటి సదుపాయ వివరాలు గాని పంటల వివరాలలో గాని తప్పులు దొర్లినట్లయితే వాటిని సరిదిద్దుకునే ఆఖర అవకాశమే ఈ సోషల్ ఆడిట్ అని కాబట్టి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వై.కె.ఘూర్గ సేవలు ప్రశంసనీయం



**గరివిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ గర్భాం మైనింగ్ విభాగంలో జిఎంగా పనిచేస్తూ ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న వై.కె.ఘూర్గ్‌కి శుక్రవారం ఘన సత్కారం జరిగింది. మైన్ అదికారులు, ఉద్యోగులు కార్మికులు ఘూర్గ్‌ని దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. గర్భాం మైన్స్, సారిపల్లి సాండ్‌మైన్స్ మేనేజర్ వివేకానంద విజయ్ వివేకానంద నేతృత్వంలో సహ ఉద్యోగులు జిఎం ఘూర్గ్‌ని సన్మానించి ఆయన సేవల్ని కీర్తించారు. గత 30 ఏళ్ళుగా స్టీల్ ప్లాంట్‌కు అమూల్యమైన సేవల్ని అందించిన ఆయన ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుని ఆదర్శ జిఎంగా నిలిచారని వక్తలు కీర్తించారు. స్ఫూర్తి వంతమైన సేవలు అందించిన ఘూర్గ్ నేటితరం ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తారని వక్తలు పేర్కొన్నారు. వీడ్కోలు సత్కర కార్యక్రమంలో శ్రామిక వర్గం, ఉన్నతోద్యోగులు, సహోద్యోగులు ఆయన సేవలు శ్లాఘనీయమన్నారు. పుష్పగుచ్చాలు అందించి అబినందనలతో ముంచెత్తారు.

## వల్లూరు గ్రామ సచివాలయ భవనానికి ప్రారంభోత్సవం



**నెల్లిమర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త :** మండలంలోని వల్లూరు గ్రామ సచివాలయ భవనానికి గ్రామ సర్పంచ్ పంచాది జయలక్ష్మి శుక్రవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. పాత భవనంలో నిర్వహణకు పలు సమస్యలు ఎదురుకావడం వల్ల సిబ్బంది ఇటీవల కొత్త భవనంలో కార్యాలయ నిర్వహణ ప్రారంభించారు. ఇదిలా ఉండగా భవనంపై అంతస్తుకు సర్పంచ్ జయలక్ష్మి, తదితరులు కొబ్బరి కాయలు కొట్టి అడుగు పెట్టారు. అలాగే ప్రత్యేక గదులకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీ లెంక నాగేశ్వరి మాట్లాడుతూ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించి గ్రామ సమస్యలు పరిష్కరించడం ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని అన్నారు. అయితే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి గాని, సిబ్బంది గాని పాల్గొనకపోవడం వారి నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ నాయకులు లెంక సన్యాసిరావు, పంచాది జగన్నాధం, పంచాది రామునాయుడు,మంగం శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ వైసిపి నాయకుడు కంది శ్రీను విలేకర్లతో మాట్లాడుతూ త్వరలో ఈ భవనానికి ఎంఎల్ఎ, జెడ్‌పి చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయాలని నిర్ణయించామని, ఈ సమయంలో సర్పంచ్ ఆకస్మికంగా ప్రారంభోత్సవం చేయడం విచారకరమని అన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 29 అక్టోబర్ 2022

### మంచినీటి సరఫరాపై
## అధికారపార్టీ పాలకవర్గ సభ్యులు ధ్వజం





**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** నగరంలో మంచినీటి సరఫరాపై అధికార పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. మంచినీటి సరఫరా అస్తవ్యస్థంగా ఉందని, పైప్‌లైన్ లీకేజీ ద్వారా మంచినీరు వృధాగా పోతోందని వారు చెప్పారు. శుక్రవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంచినీటి సరఫరాపై వైఎస్ఆర్‌సీపీ నగర అధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యులు ఆశపు వేణు, కార్పొరేటర్లు ఎస్‌వివి రాజేష్, మీసాల రమాదేవి, అల్లు చాణక్య మండిపడ్డారు. నగరంలోని 50 డివిజన్లలో మంచినీటి సరఫరా అస్తవ్యస్థంగా ఉందని, ఫలితంగా ప్రజలు మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించి మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ తాగునీటి పంపిణీలో జాప్యం, ఇతర నిర్వహణా లోపాలు ఎందుకు జరుగుతున్నాయో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ఎంసి ఇఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ నెల్లిమర్ల, మదుపాడ రిజర్వాయర్ ద్వారా నగరానికి మంచినీటి పంపిణీ జరుగుతుందన్నారు. అయితే మదుపాడ రిజర్వాయర్ నుంచి వస్తున్న నీటి పంపిణీలో ఒక్కొక్కసారి సాంకేతికపరమైన ఇబ్బందులు జరుగుతున్నాయని, వీటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 40 అంశాలను అజెండాలో పొందుపరచగా రెండు అంశాలు మినహా మిగతా వాటిని సమావేశం ఆమోదించింది. ఇందులో ఒక అంశాన్ని తిరస్కరించగా మరో అంశాన్ని వాయిదా వేశారు. అనంతరం జరిగిన అత్యవసర సమావేశంలో రెండు అంశాలను ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతిదేవి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రతిపక్ష సభ్యురాలు అడిగిన ప్రశ్నకు
## సమాధానం ఇవ్వని అధికారులు

**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** గాజులరేగలో డయేరియా వ్యాప్తి చెంది 25 మంది అస్వస్థతకు గురవ్వగా మరో వ్యక్తి మృతి చెందారని, కేవలం మంచినీటి సరఫరా కలుషితం కావడం వల్లే ఈ విధంగా జరిగిందని తెలుగుదేశం పార్టీకి చెందిన 40వ వార్డు కార్పొరేటర్ కర్రోతు రాధామణి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణ నివారణా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అయితే సమావేశంలో ఉన్న కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడుకానీ, మున్సిపల్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు కానీ సమాధానం ఇవ్వకపోవడం విశేషం. అదేవిధంగా గాజులరేగ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, పారిశుద్ధ్య నిర్వహణ కూడా ఏమాత్రం బాగోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని సమావేశం దృష్టికి ఆమె తీసుకువెళ్లారు. దీనిపై సమాధానం చెప్పవలసిన అధికారులు నోరు మెదపకపోవడం దారుణం. నాలుగైదు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా జరుగుతోందని, రంగుమారిన నీరు సరఫరా జరగడం వల్ల ప్రజలు త్రాగలేక ఇబ్బందులు పడుతున్నారని కొంతమంది రోగగ్రస్తులు అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్ల నిర్వహణ కూడా అస్తవ్యస్థంగా ఉందని, వీధిలైట్లు వెలగకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె కోరినప్పటికీ అధికారులు స్పందించలేదు.

## జెడ్‌పి చైర్మన్‌కు రెడ్‌క్రాస్ అవార్డు



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు రెడ్‌క్రాస్ అవార్డు లభించింది. విజయవాడలో శుక్రవారం రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డును శ్రీనివాస రావు అందుకున్నారు. ఈ అరుదైన పురస్కారాన్ని పొందిన ఆయనకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అభినం దనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రక్తదానాన్ని ప్రోత్సహించడంలో శ్రీనివాసరావు ముఖ్య భూమిక పోషించారు. అంతేకాకుండా చీపురుపల్లిలో సుమారు రూ.80 లక్షలతో నిర్మితమవుతున్న బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు జెడ్‌పి చైర్మన్ కృషి చేశారు. ఈ బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పెద్ద మొత్తంలో విరాళాలను సమకూర్చడానికి కృషి చేయడమే కాకుండా రక్తదానాన్ని, లైఫ్ మెంబర్లను పెద్ద సంఖ్యలో చేర్పించినందుకు 2020-21 సంవత్స రానికిగాను ఆయన ఈ గౌరవాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ చైర్‌పర్సన్‌కు గ్రాడ్యుయేషన్ పట్టా



**విజయనగరం (ప్రభాత వార్త) :** విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో జరిగిన 16వ గ్రాడ్యుయేషన్ డే (పట్టా ప్రధానోత్సవ కార్యక్రమం)లో ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీలో పట్టభద్రుల పట్టాను అందుకున్నారు. చైర్మన్ ఎన్ఎబిహెచ్ అండ్ డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ డాక్టర్ మహేష్ వర్మ, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డీన్ డాక్టర్ రబీంద్ర ఎస్ నాయక్, గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ ఎం.శ్రీభరత్, గీతం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు, గీతం వైస్ చాన్సలర్ డాక్టర్ గీతాంజలి చేతుల మీదుగా పట్టా ప్రధానోత్సవం జరిగింది.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ఘనంగా క్షీరాభిషేకం



అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం నిర్వహించు క్షీరాభిషేకం శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు నిర్వహించారు. ఈ పూజలో 10మంది ఉభయ దాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతీ శుక్రవారం నిర్వహిం చబడును పూజా రుసుము రూ.500లు చెల్లించిన యెడల ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును. పై పూజ మరియు ఇతర వివరాలకు 08912566514, 2711725 నెంబర్లలో సంప్రదించాలని ఆలయ కార్యనిర్వాహణాధి కారిణి కోరారు.

### చల్లని మంచినీటి కూలర్ బహూకరణ

విశాఖపట్నం వాస్తవ్యులు రొంగల జై భరత్‌కుమార్ శ్రీ అమ్మవారికి దేవస్థానం యొక్క అన్నప్రసాద వితరణ విభాగము నకు ఆలయంలో చల్లని మంచినీటి కూలర్ విరాళంగా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఏం ధనలత, బి అనురాధ, వి మారుతిప్రసాద్, ఎస్ సురేష్, ఆలయ ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్‌వి రమణ, సహాయ ఇంజనీరు కెవిఎస్ఎస్ మూర్తి, పర్యవేక్షకులు ఏం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి : ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



భారత్ వికాస్ పరిషత్ విశాఖ శాఖ భారత్ వికాస్ పరిషత్ నారీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్సిటీ డా.బిఆర్ అంబేద్కర్ అసెంబ్లీ హాల్‌లో జిల్లా స్థాయిలో జాతీయ దేశ భక్తి గాతాల బృందగాన పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఏయూ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పిఎస్ అవధాని జ్యోతిని వెలగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంశించారు బహుమతి ప్రధానోత్వ సభ కార్యక్రామనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏయూ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని అన్నారు. భారత దేశ స్థాయిలో విద్యార్థుల కోసం చేపడుతున్నసేవా కార్యక్రమాలను అభినందించారు. నిర్వాహకులు అభినందనలు తెలిపారు. బివిపి జాతీయ స్థాయి ప్రతినిశులు ఆర్ సి జైన్, డిహెచ్‌పి శాస్త్రి, బివిపి దక్షిణ ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎం వి వి సత్యనారాయణ, ప్రాంతీయ స్థాయి అధ్యక్షులు వి సన్యాసిరాజు, కార్యదర్శి వి సుబ్రహమణ్యం తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఆచార్య పివిజిడి ప్రసాదరరెడ్డి చేతుల మీదుగా విజేతలైన విద్యార్థులకు బహుమతలు అందజేయడం జరిగింది పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రము పాఠశాలకు ప్రోత్సాహక జ్ఞాపిక అందజేశారు. బివిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేకర్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది.జ ఈ సభ ప్రోగ్రామ్ కన్వీనర్ సిహెచ్ వి సత్యనారాయణ వందన సమర్పిణతో ముగిసింది.నగరానికి చెందిన పలువురు సంగీత ప్రముఖులు పై కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో భారత్ వికాష్ పరిషత్‌విశాఖ అధ్యఓఉలు పంపాన వెంకటేశ్వరరావు, భారత్ వికాస్ పరిషత్ నారీ శాఖ అధ్యక్షులువి సాయినిర్మల, కోశాధికారి ఎంఎస్ఎల్ శైలజ, ప్రోగ్రామ్ కన్వీనర్ సిహెచ్ వి సత్యనారాయణ బివిపి రాష్ట్ర సంస్కార ప్రముఖ్ ఎంవి రాజశేఖర్, ప్రతినిధులుజిఎస్‌వి మాణిక్యాలరావు, పేర్ల భాస్కరరావు, భువన సుందరి, డా.సిహెచ్ నిర్మల ఎంవి రావు, ఎన్ బంగారురాజు, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించిన ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



కిక్ బాక్సింగ్ జాతీయ పోటీలలో పాల్గొనేందుకు క్రీడాకారులకు ఆర్థిక సహాయం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అందజేశారు. 62వ వార్డు పరిధిలో త్రినాదపురం నందు గల బొంగు కల్పిత, బొంగు హర్షిత కిక్ బాక్సింగ్ వాకో ఇండియా ఇంటర్నేషనల్ పోటీలకి సెలెక్ట్ అయ్యారు ఈ నేపథ్యంలో వారి ఆర్థిక పరిస్థితి సహకరించనందున ఢీల్లీలో జరగబోవు పోటీలకు హాజరుకాలేక, ఆ విషయాన్ని వార్డు కార్పొరేటర్ వారా ద్వారా ఆనంద్ దృష్టికి తీసుకురగా వెంటనే వారు పోటీలో పాల్గొనేందుకు అయ్యే ఖర్చు 70వేల రూపాయలను తన సొంత నిధులను సమకూర్చి క్రీడలో మరింత ఉన్నతంగా రాణించాలని కొరుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మాణరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కులం చూడం, మతం చూడం, పార్టీలు చూడం అర్హత మాత్రమే ప్రామాణికం అదే రాజన్న రాజ్యం

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



60వ వార్డు నందు స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ పి వి సురేష్ ఆధ్వర్యంలో వుడా కాలనీ-3, సచివాలయం పరిధిలో 38వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి 400గడప లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పధకాల గురించి , వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమానికి స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలదిండి నాగుశ్వరరావు, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు, , 59వ వార్డు ఇంచార్జి రేవల్లు సత్యనారాయణ, 63వ వార్డు ఇంచార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి, 90వ వర్డు నాయకులు నమ్మి శ్రీనివాస్, స్థానిక పార్టీ నాయకులు గుల్లల అప్పలరాజు, దాడి సత్యనారాయణ, పుల్లేటికుర్తి సూర్యారావు, బిల్డర్ సంతోష్, నేవీ అనిల్, మాతా వెంకరమణ, అంగా వర్మ, నూకరాజు బొద్దపు శేషు, వాడ్ర సత్తిబాబు, హనుమంతరావు, నియోజకవర్గపు సోషల్ మీడియా కోకన్వీనర్ స్పందన బాబురావు, కిరణ్‌రెడ్డి , డ్వాక్రా ఏపీడి పద్మావతి, కో మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతం దంతకళాశాల పట్టభద్రుల దినోత్సవం



### 286 మందికి దంత వైద్య డిగ్రీల ప్రదానం

రుషికొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయానికి అనుబంధంగా గల గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ఆధ్వర్యంలో 16వ పట్టభద్రుల దినోత్సవా నిన శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (బిడిఎస్), మాస్టర్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (ఎండిఎస్) కోర్సులు పూర్తి చేసుకున్న 286మంది వైద్య విద్యార్థులకు ఈ సంద ర్భంగా డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గ సభ్యుడు గురుగోవిందిసింగ్ ఇంద్రప్రస్థ విశ్వ విద్యాలయం (న్యూఢిల్లీ) వైస్ ఛాన్సలర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మహేష్ వర్మ స్నాతకోత్తర డిగ్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ, ఐటిలతో దంత వైద్యంలో సహితం నూత న ఆవిష్కరణలకు అవకాశం ఏర్పడుతోందన్నారు. వైద్య వృత్తిలో విలువలను కాపాడుకుంటూ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఆరోగ్య సేవలకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రజలకు చేరువ కావడానికి అంకిత భావంతో వైద్య వృత్తిని నిర్వహించడంతో పాటు పరిశోధనాత్మకంగా నూతన చికిత్స విధానాలను అభి వృద్ధి చేయాని పిలుపునిచ్చారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాం తాలలో దంత వైద్యానికి ప్రాచుర్యం కల్పించడం ద్వారా అవకాశాలను పెంచుకోవాలన్నారు. వైద్య రంగంలో నూతన పరిజ్ఞానం అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే వైద్యుల పరిధి విస్తరిస్తుందని లేని పక్షంలతో పెరు గుతున్న పోటీ ప్రపంచంలో కనుమరుగైపోవడం జరుగుతుందన్నారు. గీతం దంత వైద్య కళాశాల ద్వారా పరి శోధనలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. జరిగిన ఈ పట్టభద్రుల దినోత్సవంలో 21మందికి బంగారు పతకాలను అందజేశారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సీతారామరాజు కళాశాల వార్షిక నివేధికను సమర్పిస్తూ ఎన్ఐఆర్ఎఫ్ జాతీయ ర్యాంకుల పట్టకలో గీతం దంత కళాశాల 33వ స్థానంలో నిలిచిందని తెలిపారు. కోవిడ్ సమయంలో గీతం దంత వైద్యులు వైద్యవిద్యార్థులు విశాఖలోని పలు ప్రాంతాలలో విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. రానున్న రోజులలో విశాఖ నగర పరిధిలలోని పాఠశాల లను దత్తత స్వీకరించి దంత వైద్య శిభిరాలను నిర్వహించనున్నామని తెలిపారు. గీతందంత విద్యార్థులు పలు జాతీయ పరీక్షలలో ప్రతిభను కనబరిచారని తెలిపారు. కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (బెంగలూరు) దంత వైద్య శాస్త్ర విభాగం డీన్ డాక్టర్ రబీంద్ర, ఎస్ నాయక్, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి, కార్యదర్శి ఎమ్ భరద్వాజ, పాలకమండలి సభ్యులు, దంత కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర ప్రభాకర్‌రావు, డాక్టర్ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు. దంత కళాశాల సహాయ ప్రిన్సిపాల్ డాక్టర్ వై ఎస్ శశిధర్ విద్యార్థులతో విలువలతో వైద్య వృత్తిని నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్





అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

57వ వార్డు నందు ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి ముఖ్య అతిధిగా తుమ్మద పాలెం, ఆశావానిపాలెం, భవాని గార్డెన్స్, సుభాష్‌నగర్ , గణేష్ నగర్ నందు సుమారు 70లక్షల రూపాయల విలువచైన సిసి రోడ్లు , డ్రైనేజీ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. తదనంతరం 56వ వార్డు నందు ఆదారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముఖ్యఅతిధిగా గవర కంచరపాలెం నందు 20లక్షల రూపాయలు విలువైన సిసి లైన్స్ డ్రైనేజీ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, రాష్ట్ర రెడ్డి గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల వెంకట నరసింహారావు జోనల్ కమిషనర్ రవికృష్ణ, కోరుబిల్లి సురేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 93వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన ఇండియా అపెరల్ సిటీ





అచ్యుతాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా ఆపెరల్ సిటీ కార్యక్రమం ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరానికి అనేక మంది కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారు వచ్చి శుక్రవారం కంటి పరీక్షలు చేయించుకుని ఉచిత అద్దాలను అందించి మిగతా వారి మందులు ఇవ్వడం జరిగిది. ఈ శిబిరంలో పరీక్ష నిర్వహించిన అనంతరం 39మంది రోగులను ఇంటికి పంపించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇండియా పార్ట్‌నర్ దొర బ్రాండిక్స్ మాట్లాడుతూ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలి



### కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్

ప్రభాతవార్త, విశాఖపట్నం

జాతీయ ఆహార భద్రత చట్టం - 2013 లక్ష్యాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాంద్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదని ఆయన ఆరోపించారు. ఈ మేరకు విశాఖపట్నం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరా లశాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్‌కు అందజేసిన వినపతిపత్రంలోని వివరాలను శుక్రవారం వెంకటరమణ మీడియాకు విడుదల చేశారు. ఆహార భద్రత చట్టం, లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు, ఫిర్యాదుల స్వీకరణ, సమస్యల పరిష్కారం, పర్యవేక్షించడానికి తక్షణం ప్రభుత్వం ఆదేశాల మేరకు నియమితులైన అధికారుల పేర్లు, హోదాలు, చిరునామాలు, ఫోన్ నెంబర్లు, ఈమెయిల్ వివరాలు కలిగిన బోర్డులు ప్రజలకు కనిపించేలా జిల్లా పౌరసరఫరాల అధికారి, ఏఎస్‌వో, సర్కిలాఫీసులు, రేషన్ డిపో, తహశీల్దార్, ఆర్డీఓ కార్యా లయాల వద్ద ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ ఆదేశాలు వెలువడి ఏడేళ్ళు దాటినా స్పందించకపోవడం విచారకరమన్నారు. రాజకీయ ఒత్తిళ్ళకు తావులేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు విజిలెన్స్‌కు కమిటీల నియా మకం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ ఆహారభద్రతా చట్టం-2013 ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మేలు రకం, నాణ్యమైన దినుసులు ఖచ్చితమైన పరిమాణంలో లబ్ధిదారులకు అం దేలా నిఘా వ్యవస్థను పటిష్టం చేసి సరఫరాను చక్కదిద్దడానికి జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ దళాలను రాష్ట్ర ప్రభు త్వం ఏర్పాటుచేస్తూ వెలువడిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. జాతీయ ఆహార భద్రత చట్టం సెక్షన్ 28 ప్రకారం సామాజిక తనిఖీ జరగాలని, నిత్యావసరాలు, కూరగాయలను పూర్తి స్థాయిలో అందు బాటులో ఉంచడం, రైతు బజార్లలో ధరల నియంత్రణ కోసం ప్రభుత్వం మే 31న ప్రకటించిన ధరల పర్య వేక్షణ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికీ బలవర్ధకమైన ఫోర్ట్‌ఫైట్ పోషక బియాన్ని తక్షణం పంపిణీ చేయాలని కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ అందించిన వినతిపత్రంలో కోరారు.

## ప్రమాదాలకు నివారణకు అవగాహన ముఖ్యం

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

డ్రైవర్లు పాదచారులకు పూర్తి అవగాహన కల్పించాలి అవసరమైనచోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయాలి రోడ్లపై ఆక్రమణలను తొలగించాలి అని జిల్లాలో ప్రమాదాలు నివారణకు డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహనాలు పాదచారులకు కూడా లోతైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికా రును ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనిఖీలు ఎక్కువగా చేయాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలు, పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై లంకెలపాలెం, కొప్పాక బ్రిడ్జి, నూకాలమ్మ దేవాలయం జంక్షన్, కొత్తూరు కసింకోట, బయ్యవరం, తాళ్లపాలెం, ప్రాంతాలలో తీసుకున్న చర్యలను గూర్చి సమీక్షించారు. నూకాలమ్మ గుడి అప్రోచ్ రోడ్ లో స్పీడ్‌బ్రేకర్లు స్పష్టంగా కనిపించేలా రంగులు వేయాలన్నారు. అనుమతి లేకుండా డివైడర్లను తెరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యోగులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. ప్రభుత్వ రహదారులపై అక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలన్నారు. అనంతరం రహదారి ప్రమాద బాధితులకు సమాయం చేయడం మనందరి బాధ్యత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి వెంకటరమణ, జిల్లా రవాణతా అధికారి వీర్రాజు, డిఎంఅండ్ బిఈఈ రమేష్, డీఆర్‌డిఎపిడి లక్ష్మీపతి, జీఎండీఐసీ శ్రీధర్ పోలీసు అధికారులు రవాణా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలు గృహనిర్భంధం

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఋషికొండలో పర్యావరణ రహితంగా చేపడుతున్న నిర్మాణాలకు వ్యతిరేకంగా అలాగే రుషికొండ ప్రాంతంలో జరుగుతున్న భూ కుంభకోణాలపై జాతీయ తెలుగు దేశం పార్టీ నాయకుల పిలుపు నిచ్చిన నేపథ్యంలో శుక్రవారం టీడీపీ నిర్వహించిన రుషికొండ పోరుబాటకు వెళ్ళె నేతలను పోలీసులు గృహ నిర్భంధం చేశారు. ఆరిలోవ పోలీసులతో వైసీపీ ప్రభుత్వం అరెస్టులు చేసి నిర్భందిచడాన్ని టీడీపీ నాయకులు ఖండించారు. నగరంలో 36 మంది టీడీపీ నాయకులను కైలాసగిరి వద్ద ఉన్న కళ్యాణమండపంలో నిర్బంధించారు. అదే విధంగా ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న టీడీపీ ముఖ్యనాయకులు ఒమ్మి సన్యాసిరావు, మద్దిల రాజశేఖర్, ఒమ్మి పోలరావు, ఒమ్మి అప్పలరాజుతో పాటు పలువురిని హౌస్ అరెస్ట్ చేసి నిరసన కార్యక్రమాలకు వెళ్ళకుండా గృహనిర్బంధం చేసి వాళ్ళు కదలికలపై నిఘా పెట్టామని పోలీసులు తెలపారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని టీడీపీ నాయకులు ఆరోపించారు. రుషికొండలో అక్రమ నిర్మాణాలు బయటపడతాయని టీడీపీ నేతలు వెళ్లకుండా వైసీపీ ప్రభుత్వం గృహనిర్భంధం చేస్తుందని అవేదన వ్యక్తం చేశారు.



## ఫార్మసీటీ నిర్వాసితులకు పట్టాల మంజూరు చేయండి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

అగనంపూడి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాదు శుక్రవారం విశాఖ కలెక్టర్ మల్లికార్జున ని కలవడం జరిగింది జిల్లాల కలెక్టర్‌ని కలిసి ఫార్మాసిటీ పలు సమస్యలను వారికి వివరించారు. అందులో భాగంగా 2010 సంవత్సరాలకు 18 సంవత్సరాలు నిండిన మేజర్ సన్స్ కు ఇంటిస్థలం పట్టా మంజూరు చేయాలని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి మన జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది కలెక్టర్ ఈ విషయంపై స్పందించి ఆల్రెడీ గా మేజర్ సన్స్ కు 2010 వరకు మేజర్‌లకు ఇంటి స్థలాలు ఇవ్వడం కొరకు గవర్నమెంట్ కు సిసిఎల్ కలెక్టర్ లేఖ రాయడం జరిగింది. త్వరలో అక్కడి నుంచి ఆర్డర్ వస్తుంది వచ్చిన వెంటనే 2010వరకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కి తెలియజేసి త్వరలో ఫార్మాసిటీలో 2010కి మేజర్ అయిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జరగబోతున్న కార్యక్రమాలకు అందరు సహకరించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇల్లపు వాసు ఎడ్ల రమణ గొల్లపల్లి, పైడి రాజు పాల్గొన్నారు.

## చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

### జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నగరంలో చెత్త నిర్వ హణలో నిర్లక్ష్యం వహిం చరాదని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం క్షేత్ర పర్యటనలో భాగంగా జోన్ 3 పరిధి 20వ వార్డులో కార్పొ రేటర్ నక్కెల్ల లక్ష్మీతో కలిసి కమిషనర్ పెద వాల్తేరు, గాంధీజంక్షన్, చేపల బజార్ తదితర ప్రాంతాల్లో పర్యటిం చారు. వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను కార్పొరేటర్ లక్ష్మీ, కమిషనర్ రాజాబాబు దృష్టికి తీసుకొనివెళ్లారు. చెత్త తరలించే వాహనాలు ప్రతి రెండు రోజులకు ఒక్కసారి రావడంతో వ్యర్థాలు డస్ట్‌బిన్ల చుట్టూ పోస్తున్నారని, దీంతో దోమలు, కుక్కలు, పందులతో పాటు దుర్వాసన వస్తున్నందున సమీప ప్రజలు ఇబ్బందులు కలుగు తున్నాయని ఆమె వివరించారు. స్పందించిన కమిషనర్, క్లాప్ వాహనం ప్రతి రోజు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వార్డులో మొక్కలు ఏపుగా పెరిగినందున వీధిదీపాల వెలుగు రోడ్డుపైకి రాక పోవడంతో చీకటిగా వుంటోందని, చెట్లను ట్రిమ్మింగ్ చేయించాలని కమి షనర్ ఆదేశించారు. డ్రైయినేల్లలో పూడి కలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ విజయ లక్ష్మీ, ఏసీపీ వెంక టేశ్వర్లు, ఎఎంహెచ్ఓ శర్మ, ఈఈ శ్రీనివా సరావు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్-09551
ఉక్కునగరం, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్,
విశాఖపట్నం-31. ఫోన్: 0891-2546811

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 15.06.2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 10,52,089.14 (అక్షరాల పది లక్షల యాభై రెండు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మరియు పద్నాలుగు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ. వక్కలగడ్డ ఈశ్వరరావు & శ్రీమతి వక్కలగడ్డ అరుణ** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించినఆస్తిని **25-10-2022వతేదీనస్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టీల్‌ప్లాంట్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 10,52,089.14 (అక్షరాల పది లక్షల యాభై రెండు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మరియు పద్నాలుగు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం సందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**ప్రైమరీ సెక్యూరిటీ:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, విశాఖపట్నం గాజువాక సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, విశాఖపట్నం, కూర్మన్నపాలెం గ్రామం, పట్టా నెం. 163ఎ, సర్వే నెం. 130/10, శ్రీ రాజా నగర్ లేఅవుట్‌లో ప్లాట్ నెంలు. 2,3,6&7లో 888.66 చ.గ.లు లేదా 743.035 చ.మీ.ల విస్తీర్ణం గల ఆస్తి. స్థలానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.4 & 5 ఖాళీ స్థలం, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.1 & 9 లోని ఖాళీ స్థలం, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు: 80.00 అడుగులు లేదా 24.38 మీటర్లు, దక్షిణం: 100.00 అడుగులు లేదా 30.48 మీటర్లు, పశ్చిమం: 80.00 అడుగులు లేదా 24.38 మీటర్లు, ఉత్తరం: 100.00 అడుగులు లేదా 30.48 మీటర్లు.

పైన పేర్కొన్న స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 35.54 చ.గ॥ లేదా 29.716 చ॥మీ॥ వాటాతో "అంజనా స్టీల్ సిటీ" సందు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ కారు పార్కింగ్ ఏరియా మరియు రెండవ అంతస్తులో అసంపూర్తిగా నిర్మించిన 900 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణంతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.301. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: ఒపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం: ఉమ్మడి లిఫ్ట్ & శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: ఒపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

తేది: 25.10.2022
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## టీడీపీ నేత బుజ్జికి సన్మానం

నక్కపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక డి.ఆర్.బి.దుర్గాభవానీ పీఠంలో శుక్రవారం పలువురిని ఘనంగా సత్కరించారు. శుక్రవారం దుర్గా భవానీ పీఠాన్ని ఉపమాక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ సతీష్, టీడీపీ నేత కొప్పిశెట్టి బుజ్జి, అయ్యప్ప దీక్షాపరులు కొప్పిశెట్టి హరిబాబు (డీలర్), ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి సత్యనారాయణ, నరిశే దిలీప్, మామిడి నూక రాజు, ఎన్ని నాగు, గోర్స సురేష్ తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి బుజ్జి, బ్యాంకు మేనేజర్ సతీష్, అయ్యప్ప దీక్షా పరులు సత్యనారాయణ, హరిబాబులను గురు భవానీ దవరసింగి రాంబాబు అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. పీఠం దర్శించుకోవడం వల్ల ఆనందంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## బలపం పంచాయితీ సమస్యలు పరిష్కారానికి స్పందనలో ఫిర్యాదు

### ఎంపిటిసి సభ్యురాలు మచ్చమ్మ, సర్పంచ్ రమేష్ నాయుడు

చింతపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త



బలపం పంచాయితీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయాలని పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ రోణంకి నిర్వహించిన స్పందనలో ఎంపిటీసీ సభ్యురాలు బచ్చెల మచ్చమ్మ, సర్పంచ్ రమేష్ నాయుడు లిఖితపూర్వకంగా స్పందనలో ఫిర్యాదు చేశారు. గడిచిన 15 ఏళ్లుగా అనేక సమస్యలతో బలపం పంచాయితీ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 15 ఏళ్ళ పాటు సర్పంచ్ లేకపోవడంతో అభివృద్ధి చేయలేమంటూ ప్రభుత్వాలు పాలకులు అధికారులు సాకులు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారని, నేడు రాజ్యాంగబద్ధంగా సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించి ఆ పంచాయితీ సమస్యలు పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని పాడేరు ఐటిడిఏ అధికారులు తమకు సహాయ సహకారాలు అందించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అటు కోరుకొండ కేంద్రం నుంచి జోహారు వరకు, ఇటు కోరుకొండ నుంచి బురద మామిడి, తూరు మామిడి, బూరుగుబయులు, వీరవరం, కుడుములు, సుర్తిపల్లి, కొత్తపూరు వరకు అదేవిధంగా కోరుకొండ నుండి చెరువూరు, దిగజనభ, ఎకజనభ, లమడంపల్లి అదే క్రమంలో చెరువూరు, తడ్డపల్లి, సబ్బపల్లి గిల్లల బంధ, లాసేరు వరకు రాళ్లగడ్డ కేంద్రం నుంచి గుంజీవీధి, మండిపల్లి, తోకపాడు, తూరుమామిడి, గొడుగుమామిడి వరకు రహదారి నిర్మాణం చేపడితే రహదారి రవాణాతో పాటు విద్యా వైద్యానికి ఎంతో సులభతరంగా ఉంటుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా బలపంగి పంచాయితీలలో అవసరమైన ప్రాంతాలలో జియో సెల్ టవర్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. అదే క్రమంలో తమ పంచాయతీలో విద్యుత్ సౌకర్యం అంతంత మాత్రంగా ఉంటుందని ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించి నిరంతరం విద్యుత్తు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బలపం పంచాయితీ ప్రజలకు నిత్యావసరాలు, బియ్యం నిలువ చేసుకునేందుకు జిసిసి గోడౌన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రస్తుతం జీసీసీ సరుకులు నిలువ చేసే అద్దె భవనం మరమ్మతులకు గురైందన్నారు. అంబులెన్స్ వాహనం తరచు మరమ్మతులకు గురవడంతో అత్యవసర రోగులు గర్భిణీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నూతన అంబులెన్స్ మంజూరు చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో ఏర్పాటు చేసిన నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి చింతపల్లి మీదుగా కోరుకొండ వరకు బస్సు సౌకర్యం రద్దు చేయడంతో అత్యవసర నిత్యవసర సమయాలలో రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి చింతపల్లి మీదుగా కోరుకొండ వరకు నర్సీపట్నం డిపో నుంచి బస్సు సర్వీస్ పునరుద్ధించాలని పిఓను కోరారు. వినతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన బలపం పంచాయితీని ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు అధికారులంతా సన్నద్ధమవుతున్నారని ప్రజాప్రతినిధులుగా మీరు ధైర్యంగా ఉండాలని, రాబోవు మూడు నెలలలో అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి నిర్వహించేందుకు కార్యచరణలు సిద్ధం చేస్తున్నామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు బచ్చల బాబురావు, వార్డు సభ్యులు బచ్చెల చిట్టిబాబు, గెమ్మెలి చిట్టిబాబు, వంచురభు ఆనందరావు పలువురు పాల్గొన్నారు.

## కోక్ ఒవెన్‌లో 3 మిలియన్ పార్క్ ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



స్వచ్ఛత 2.0 ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశాఖ ఉక్కు కర్మాగారంలో కోక్ ఒవేన్ లో 3 మిలియన్ పార్క్ ప్రారంభం నుంచి 3 మిలి యన్ కోక్ ఒవేన్ పుషింగ్స్ దాటిన సందర్భంగా 3 మిలియం పార్క్‌గా నామకరణం చేశారు. అలాగే బ్లాస్ట్ ఫర్నేస్ 3 దగ్గర స్వచ్ఛత ఉద్యాన్ పార్కుని కూడా విశాఖ ఉక్కు సిఎండి అతుల్ భట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో విశాఖ ఉక్కు కర్మాగారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఏకె సక్సే నా, వర్క్స్ ఇన్‌ఛార్జి, చీఫ్ జనరల్ మేనేజర్ అభిజిత్ చక్రవర్తి, మెయింటనెన్స్ అండ్ ఐరన్ చీఫ్ జనరల్ మేనేజర్ బికె మొహంతి, కోక్ ఒవెన్ హెచ్‌సిడీ ఎస్.ఎస్.సింహ్, బిఎఫ్ హెచ్ఓడి రం జన్ మెహంతీ అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు. అతుల్ భట్ మాట్లాడుతూ స్వచ్ఛత స్పెష ల్ క్యాంపెయిన్ 2.0లో భాగంగా యావత్ విశాఖ ఉక్కు కర్మాగారం ప్లాంట్‌లోను, దేశ వ్యాప్తంగా ఉన్న విశాఖ ఉక్కు మార్కెటింగ్ ఆఫీసులోను, మైన్స్ ఆఫీసులలోను అనేక స్వచ్ఛతా కార్యక్ర మాలు చేపట్టామన్నారు. అత్యంత తక్కువ సమయంలో బ్లాస్ట్ ఫర్నస్, కోక్ ఒవెన్ విభాగ సిబ్బం ది అందమైన పార్కులు తయారు చేసినందుకు అతుల్ భట్, సక్సేనా అభినందించారు.

## వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

జి.మాడుగుల, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మహిళా పోలీసులు నాటు సారాపై ఉక్కుపాదం మోపారు. సుమారు వెయ్యి లీటర్ల పులుపు (బెల్లం ఊట)ను ధ్వంసం చేసి సారా తయారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని వంతల పంచాయితీ కేంద్రంలో రహస్యంగా భూమిలో దాచిన పులుపును మహిళా పోలీసులు శుక్రవారం వెలికి తీసి పారబోశారు. గ్రామంలో ఎవరైన సారా తయారీ చేస్తే చర్యలు తప్పవని గ్రామస్తులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు కోటేశ్వరి, నూకరత్నం, కల్పన, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## గ్రామాలకు రహదారి వెంటనే మంజూరు చేయాలి

### పాడేరు ఐటిడిఏ ఆవరణలో సర్పంచ్ ముర్ల సత్యవతి డిమాండ్

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలంలో అమ్మవారు దారకొండ పంచాయితీ పరిధిలో గొల్లపల్లి, పెబ్బంపల్లి, తడక పల్లి గ్రామాలకు రహదారి కల్వర్టులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరుతూ అమ్మవారి దారకొండ పంచాయితీ సర్పంచ్, ముర్ల సత్యవతి, వైస్ సర్పంచ్ చంటిబాబు ఆ ప్రాంత ప్రజలతో కలిసి పాడేరు ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణను కలిసి దరఖాస్తు అందించారు. ఈ మేరకు వైస్ సర్పంచ్ ముర్ల చంటిబాబు మాట్లాడుతూ మూడు గ్రామాలలో సుమారు 850 మంది జానాభా కలిగి ఉన్నారని బ్రిడ్జి లేక వర్షాకాలంలో ప్రజల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడి చాలా ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. గత మూడు నెలలుగా కురిసిన వర్షాల కారణంగా వాగులు ఉప్పొంగి వెలుసూరి లక్ష్మయ్య, కృష్ణమూర్తిలు అనే ఇద్దరు గిరిజనులు గెడ్డదాటికి కొట్టుకుపోయి, ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రహదారి కల్వర్టులు మంజూరు చేసి ప్రమాదాల బారి నుండి గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కనీస మౌలిక సదుపాయాలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని అందుకు ఉదాహరణ మా గ్రామాలేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి రహదారి మంజూరు చేయాలని కోరుతూ పాడేరు ఐటిడిఏ నందు డిమాండ్ చేశారు. సూపర్ సర్పంచ్ ముర్ల రామారావు, వండలం చిన్నబ్బాయి, లోచలి బుజ్జిబాబు, పొత్తూరు కొండబాబు, మూర్ల నాగేశ్వరరావు, కొరబు చంటిబాబు, కృష్ణ, బాబూరావు, ప్రసాద్, నాగరాజు, సోమలింగం, వెంకటేష్, చిట్టిబాబు మల్లేష్, పాల్గొన్నారు.

## పిల్లల వైద్య నిపుణులు నంబాల మృతి

మాధవధార, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మాధవధారలో శుక్రవారం సాయంత్రం తన నివాసంలో ఉన్న పిల్లల వైద్య నిపుణులు డా.నంబాల రాంప్రసాద్(50) గుండెపోటు కారణంగా అకస్మాత్తుగా మరణించారు. ఉచిత వైద్య సేవలతో పేదలకు వైద్యసేవలు అందించేవారు. అతని భార్య డా.భూలక్ష్మి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో పని చేశారు. ఆయన మృతి తీరనిలోటని అన్నారు. ప్రస్తుతం ఆమె మెడికోవర్ ఆసుపత్రిలో గైనకాలజిస్టుగా పనిచేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామ స్తులు డా.నంబాల మృతిని జీర్ణించుకోలేకపోయారు.

## లంకపాకలు పంట పొలాలను పరిశీలించిన ఏవో మధుసూదన్ రావు

### రైతులెవరు అపోహలకు గురి కావద్దు: ఏవో

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో లంకపాకలు గ్రామంలో వరిపొలాలను గూడెంకొత్తవీధి వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరిలో అగ్గి తెగులు, ఆకుముడత పురుగు ఆశించినట్లు గుర్తించడం జరిగిందని రైతులు వరిలో అగ్గి తెగులు నివారణకు గాను ట్రైసైక్లోజోల్ 0.6 గ్రామ్స్ ఒక లీటరు నీటికి, ఆకు ముడత పురుగు ఆశించిన వాటికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేయాలని రైతులకు తెలియజేయడం జరి గింది. వరి పంటలో తెగుళ్ళు సోకినట్లు అయితే తగు నివారణ చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా వెంటనే రైతూ భరోసా కేంద్రం వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు తెలియజేస్తే వెం టనే నివారణ చర్యలు చెప్పటం జరుగుతుంది కావున రైతులు తగినటువంటి యాజమాన్య పద్ధ తులు పాటించాలని లేకుంటే పంటలు నాశనం అవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులెవరు అపోహలకు గురి కావద్దని సమయానుసారంగా పిచికారి చేస్తే పంటలు మంచి దిగుబడి ఆశించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ బలరాం, విహెచ్ఏ పరమేష్, రైతులు పాల్గొన్నారు.

## దారకొండ దారాలమ్మ ఆలయంలో భారీ చోరీ

### సుమారు 80 లక్షల నగలు 3 లక్షల నగదు అపహరణ

### -అంతరాష్ట్ర ముఠా పనిగా అనుమానిస్తూ దర్యాప్తు చేస్తున్న పోలీసులు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం దారకొండ దారాలమ్మ తల్లి రాష్ట్ర నలుమూలల భక్తుల ఆరాధ్య దైవం కోరికలు తీర్చే మహాతల్లిగా ప్రసిద్ధిగాంచిన దారాలమ్మ గర్భగుడిలో భారీ చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే మంగళవారం సూర్యగ్రహణం ఉదయం శ్రీ దారాలమ్మ తల్లి దర్శనాలు నిలిపి వేసి పూజారులు తలుపులకు తాళాలు వేసి ఇంటికి పయనమయ్యారు. బుధవారం సూర్యగ్రహణం వీడిన తర్వాత సంప్రోక్షణ చేసి ఆలయం తలుపులు తెరిచారు. తెల్లవారితే కార్తీక మాసం మొదటి రోజు ప్రారంభం. భక్తులంతా ఎంతో ఆనందంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నా రు. కానీ ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. బుధవారం అర్ధరాత్రి అమ్మవారి గర్భగుడిలో దొంగలు పడి దొరికిన మొత్తాన్ని దోచుకు పోయారన్న పిడుగులాంటి వార్త భక్తుల చెవిన పడింది. దారాలమ్మ తల్లి గుడిలో చోరీ పోలీసులకు సవాల్‌గా మారింది. బుధవారం అర్ధరాత్రి దారా లమ్మ తల్లి దేవాలయంలో దొంగలు చొరబడి వెనుకవైపు ఇనుప ఊచలు కట్టర్ సహాయంతో తొలగించి గర్భాలయంలోకి ప్రవేశించి అమ్మవారి వెండి కిరీటం, మెడలో ఉన్న బంగారు ఆభరణాలు హుండీలో నగదు బంగారం సుమారు 80 లక్షల వరకు దోచుకు పోయారు. గురు వారం తెల్లవారు జామున గుడి పరిసరాలు శుభ్ర పరచడానికి అక్కడే నివశిస్తున్న అమ్మవారి సేవకుడు లేచే సరికి గుడి తలుపులు తీసి ఉండడాన్ని గమనించి పూజారికి, కొబ్బరి కాయలు విక్రయించే వ్యక్తికి సమాచారం ఇవ్వడంతో అందరూ గుడిలోకి వెళ్లి చూశారు. కనీసం అమ్మవారి ముక్కుపుడక కూడా వదలకుండా తీసుకుపోయినట్టు గర్తించి పోలీసు అధికారులకు ఫోను ద్వారా సమాచారం అందించారు. దేవదాయ శాఖ అధికారులు మాత్రం ఫోన్ స్విచ్ ఆపు చేసు కొని ఉన్నారు. నగలు లేని అమ్మవారి ముఖం బోసిపోయింది. అది చూసిన భక్తులు ఆవేదనకు గురయ్యారు. అంతరాష్ట్ర దొంగలే చోరీకి పాల్పడి ఉంటారని పలువురు భావిస్తున్నారు. ఈ కేసుని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ సీలేరు ఎస్సై రామకృష్ణ నేతృ త్వంలో దర్యాప్తు చేపడుతున్నామని అన్నారు.

## జోడోయాత్రకు సంఘీభావంగా దారకొండలో భారీ ర్యాలీ

### కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ : పిసిసి అధ్యక్షుడు వంతల సుబ్బారావు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం దారకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దారకొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ పరిపాలన వచ్చినప్పుడే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా అమలు జరుగుతాయని గత కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రస్తుతం అమలులో ఉన్నాయని ఆయన అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని ఈ విషయం ప్రజల ముంగిటకు తీసుకువెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుండి విశేష ఆదరణ వస్తుందని ఈ నేపథ్యంలోనే ఆయనకు సంఘీభావంగా మద్దతు ప్రకటిస్తూ దారకొండలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఆర్మీ అటాచ్డ్ ట్రైనింగ్ క్యాంపులో సత్య కళాశాల విద్యార్థులు

మాధవధార, అక్టోబర్ 28 ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్సిసి సీనియర్ వింగ్ విద్యార్థులు అయిన మిస్టర్ సిహెచ్ ప్రవీణ్ ఫైనల్ బీఎస్సి సునీల్ ఫైనల్ బీఎస్సీ మిస్టర్ ఎం.గణేష్ ఫైనల్ బీకాం మిస్టర్ పి.మోహన్ ఫైనల్ బీకాం ఇటీవల సికింద్రాబాద్ లో జరిగిన ఆర్మీ అటాచ్డ్ ట్రైనింగ్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణరావు ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి.సాయి దేవమణి కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి ఏం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపునాయుడు పాల్గొన్నారు.

## రాబోయేది టీడీపీ ప్రభుత్వమే: మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, అక్టోబర్28, ప్రభాతవార్త



బుషికొండ భూముల్లో జరిగిన అక్రమాలను నిలదీయడానికి వెళ్తున్న తెలుగు దేశం పార్టీ అరకు నియోజక వర్గ ఇన్‌చ్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వారి బృందాన్ని పోలీసులు వెళ్ల నివ్వకుండా గృహనిర్బంధం చేయడం తెలిసిందే. అయితే ఇందుకు నిరసనగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కాంప్ కార్యాలయం ఆరుబయట కుర్చుని నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రంలో అవినీతి అక్రమాలు భూదందాలు పెరిగిపోయాయని ఆరోపించారు. విశాఖలో ప్రసిద్ది ప్రాధా న్యత గల బుషికొండను వైసిపి కబ్జా చేయడం దారుణం అని మాజీ మంత్రి ఆరోపించారు. సమస్యల మీద పోరాడుతుంటే తెలుగుదేశం పార్టీ నాయకుల గొంతు నొక్కుతున్నారని అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని వైసిపి ప్రభుత్వ అక్రమ నిర్భంధాలకు భయపడేది లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో కూడా అక్రమ మైనింగ్‌లు జరుగుతున్నాయని కేంద్ర అటవీ శాఖ, పర్యావరణ శాఖ గ్రామసభలు, పిసా కమిటీల తీర్మానాలు లేకుండానే చింతపల్లి ప్రాంతాల్లో హైడ్రాల్ పవర్ ప్రాజెక్ట్‌కు వైసిపి ప్రభుత్వ సహకారంతోనే భూపరిశీలన చేస్తున్నారని ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలు చేస్తున్నారన్నారు. అరెస్టులతో నిర్బందలతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వంపై మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారయణ, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, బి.బొడ్డపుట్టు సూపర్ సర్పంచ్ పాడి బాలన్న, తాడేపుట్టు సూపర్ సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి శిరగం సూర్యకాంతం, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి కొర్ర నాగేశ్వరరావు, గూడ వార్డు మెంబర్ రాంబాబు, అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బెట్టి శివసాగర్ టీడీపి సీనియర్ నాయకులు మర్రిచెట్టు అప్పలనాయుడు, త్రినాథ్, మురళి, రాజు, రామమూర్తి, జర్సింగి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకూ పరిష్కారం.. అదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ధ్యేయం

### గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామాలు : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



గిరిజనులు ఏ సమస్య ఎదుర్కొన్నా తక్షణమే స్పందించడం.. వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని పాడేరు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలోని దబ్బాపుట్టు, జి.కొత్తూరు, వంతలగుమ్మి, పాము రేయులు, గుత్తులపుట్టు గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. పాడేరు శాసనసభలు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో భాగం గా మొత్తం 382 గడపలను శాసనసభ్యులు సందర్శించారు. ఈ మూడేళ్లకాలం పాటు ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాలనలో సరికొత్త విప్లవాన్ని తీసుకొచ్చినటువంటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆమె పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం దశగా గ్రామ సచివాల యాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కొత్త వేదికను ఏర్పాటు చేశారని భాగ్యలక్ష్మి తెలి పారు. గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామ సచివాలయ వ్యవస్థ పని చేస్తుందని ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులను తీసుకొచ్చినటువంటి ఘనత జగన్మో హన్ రెడ్డిదే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఇదివరకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తలుపుతట్టు మరీ అర్హు లకు సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర లేదని, అది కేవలం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమైం దని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం బాక్సైట్ ఒప్పందం రద్దు చేయడం, ఎప్పుడూ లేని విధంగా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను అందజేయడం వంటివి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక అంశాలని ఆమె అభివర్ణించారు. గిరిజన ప్రాంతంలో ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందిస్తున్నటువంటి ఈ ప్రభుత్వానికి ప్రజలంతా ఏక మొత్తంలో మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దూసూరు సన్యాసిరావు, ఎంపీపీ కనకాలమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నా పాత్రుడు, సీదరి రాంబాబు, వంతల రాంబాబు, కుర్రబోయిన సన్నిబాబు, వనుగు బసవన్నదొర, ఎంపిటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, చిట్టెమ్మ, కుంతూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీదరి మంగన్న దొర, సూరిబాబు, బొంజుబాబు, సిరగం దశమూర్తి, లకే రామసత్యవతి, వార్డ్ మెంబర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, కూడా సుశీల తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 85 ఫిర్యాదులు

పాడేరు అక్టోబరు 28 ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 86 ఫిర్యాదులు అందాయి. ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్‌కలెక్టర్ వి.అభిషేక్, డి.ఆర్.ఓ, బి.దయానిధి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అనంతగిరి మండలం చిలకల గెడ్డ పంచాయితీ వెంకయ్యపాలెం గ్రామంలో మూతబడిన పాఠశాలను తిరిగి ప్రారంభించాలని జె.దారకొండమ్మ, జి.సన్యాసిరావు వినతిపత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం రేవళ్లు పంచాయితీ నిమ్మలపాలెం గ్రామస్తుడు మెట్టడం వీరయ్య తను కొత్తగా నిర్మించిన ఇంటికి విద్యుత్తు కనెక్షన్ ఇప్పించాలని కోరారు. మారేడు మిల్లి మండలం డివి కోట, డిసిహెచ్ పాలెం పంచాయితీ సిరిపురం నుండి వేటుకూరు వరకు 15 కిలోమీటర్లు, సనిలపరం నుండి గాలిగోపురం వరకు ఏడు కిలోమీటర్లు రోడ్డు నిర్మించాలని వైస్ఎంపిపి టి.లత, సర్పంచ్ ఎ.సోమిరెడ్డి వినతిపత్రంలో పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం అరడపల్లి గ్రామానికి చెందిన జె.నిర్మల సికిల్‌సెల్ ఎనిమియాతో బాధపడుతున్నానని పింఛను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. చింతపల్లి మండలం అంజలి శనివారం గ్రామస్తులు ఎస్.వెంగళరావు తదితరులు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెం పంచాయితీ నిమ్మగెడ్డ గ్రామానికి చెందిన గూడెపు శివ శంకర సత్యనారాయణ ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, అరకు డివిజన్ ఇఇ కె.వేణుగోపాల్, పంచాయితీరాజ్ పిఐయు ఇఇ కె.లావణ్యకుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, రహదారులు భవనాల శాఖ ఇఇ బాలసుందర బాబు, డివిజినల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి : ఎమ్మెల్యే

ముంచంగిపుట్టు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మాట ఇవ్వడంతో పాటు హామీల నెరవేర్పులో ఎంతో చిత్తశుద్ధిని పాటించి పథకాలన్నీ లబ్ధిదారుల గుమ్మాలకు చేర్చారని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పేర్కొన్నారు. గత టిడిపి హయాంలో లాగా ప్రజలను మోసగించే ప్రభుత్వం ఇది కాదని, అన్ని సామాజిక వర్గాలను సమన్వయ పాలనతో సంక్షేమాన్ని అందించడమే జగన్ పరిపాలన ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మండలంలోని ఏనుగురాయి పంచాయితీ, సచివాలయం (కోడ్: 10390739) పరిధికి చెందిన ఏనుగురాయి, గాదెలబురుగు, నడుమూరు, ఆల్దముల్ద గ్రామాల్లోని 277 గడపల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన నేత అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హాజరై, ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆపై ప్రజా సమస్యలను అడుగి తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు చూపించి అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల అనంతరం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున నిధులను మంజూరు చేసి గ్రామ అభివృద్ధి పనులకై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో తిరుగులేని ముఖ్యమంత్రిగా ప్రఖ్యాతి గడిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అందుకుంటున్న గిరిజన వాసులు రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి తమ నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ పూర్తి మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నట్లు వారి అభిప్రాయంగా వెలిబుచ్చారు. మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, ఏనుగురాయి సర్పంచ్ నర్సింగ్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ కూడా మత్స్యలింగం, జోలాపుట్ ఎంపిటీసి కమల, ఎంపిటీసీ నబో, బీసీ సెల్ డైరెక్టర్ మణి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వంతల కొండలరావు, జాలాపుట్ సర్పంచ్లు జనం తిరుపతి, నీలకంఠం ఎంపిడిఓ కిరణ్ కుమార్, విర్ఓ చెండారమేష్, సీనియర్ నాయకులు గాశిరం, జగబంధు, కొండలరావు, సన్యాసి, జయో, సాలోమోను, అప్పారావు, దాసు పులిరాజు, పెదబాబు, ఉదయ్, పిత్ బాస్, బాలరాజు, ప్రసాద్, రఘునాద్, సచివాలయం సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించండి -లేకుంటే చర్యలు తప్పవు

అరకులోయ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



అరకులోయ ప్రధాన రహదారిలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ ఆక్రమణకు గురవుతుందని, తక్షణమే ఆక్రమణదారులు స్వచ్ఛందంగా వాటిని తొలగించాలని లేకుంటే చర్యలు తప్పవని స్థానిక తహశీల్దార్ వేణుగోపాలరావు హెచ్చరించారు. శుక్రవారం అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో ఈవో రాజ్‌కుమార్ అధ్యక్షతన ఫుట్ పాత్ ఆక్రమణలపై వ్యాపారస్తులతో రెవెన్యూ ఎంపీడీవో, పోలీసు శాఖలకు సంబంధించిన అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్ వేణుగోపాలరావు వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడారు. పర్యాటక కేంద్రమైన అరకులోయలో మండల ప్రజలు, పర్యాటకులు సౌకర్యార్థం రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటుచేసిన ఫుట్‌పాత్ ఆక్రమణకు గురవుతుందని దీనివలన పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఫుట్ పాత్ ఆక్రమణల వలన పలు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వలన సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు తెలియజేశారు. ఎంపీడీవో వెంకటేష్, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, ఎంపిటీసి దురియా ఆనంద్‌లు మాట్లాడుతూ అరకులోయలో వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారస్తులు ఫుట్‌పాత్‌లు ఆక్రమించకుండా, చట్టాలకు లోబడి తమ వ్యాపారాలను సజావుగా చేసుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేలా సహకరించాలన్నారు. నిబంధనలకు ఎవరైనా వ్యతిరేకంగా వ్యవహరించినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈవో రాజకుమార్ మాట్లాడుతూ వ్యాపారస్తులు ఫుట్ పాత్ సమస్యను పెద్దది చేయకుండా ఆక్రమణలను తొలగించాలన్నారు. డిటి, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

జి.మాడుగుల, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మహిళా పోలీసులు నాటు సారాపై ఉక్కుపాదం మోపారు. సుమారు వెయ్యి లీటర్ల పులుపు (బెల్లం ఊట)ను ధ్వంసం చేసి సారా తయారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని వంతల పంచాయితీ కేంద్రంలో రహస్యంగా భూమిలో దాచిన పులుపును మహిళా పోలీసులు శుక్రవారం వెలికి తీసి పారబోశారు. గ్రామంలో ఎవరైన సారా తయారీ చేస్తే చర్యలు తప్పవని గ్రామస్తులకు హెచ్చరించారు. మహిళా పోలీసులు కోటేశ్వరి, నూకరత్నం, కల్పన, ఉమామహేశ్వరి, పాల్గొన్నారు.

# మంత్రిగారూ ఇక ఆపండి..
## చింతన్ శివిర్లో హార్యానా 'హోం'పై
# అమిత్షా అసహానం

**చండీగర్, అక్టోబర్28:** పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశంలో హరియాణా హోంమంత్రి అనిల్ విజ్ ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నారు. మీ ప్రసంగం ఇక ఆపండి అని స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయను హెచ్చరించాల్సి




వచ్చింది. విజన్ 2047కి సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేయడమే ప్రధాన అజెండాగా హరియాణ్యాలోని సూరజ్కుండ్లో కేంద్ర హోంశాఖ నేతృత్వంలో చింతన్ శివిర్ను నిర్వహిస్తున్నారు. దీనికి పలు రాష్ట్రాలు ముఖ్యమంత్రులు, హోంమంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి అమిత్షా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రం తరపున మంత్రి అనిల్ విజ్ ప్రసంగించారు. ఆయనకు ఇచ్చిన సమయం అయిదు నిమిషాలు. అయితే ప్రసంగం ప్రారంభమైన కొద్దిసేపటికే అది కాస్త దారి మళ్లింది. హరియాణా చరిత్ర, హరిత విప్లవం, ఆటల్లో ఆ రాష్ట్రం సాధించిన విజయాలు, ఆయన ప్రతివారం నిర్వహించే గ్రీవెన్స్ డే గురించి మాట్లా డుకుంటూ పో యారు. ఆయనకు కొంచెం దూరంలో కూర్చున్న అమిత్ షా ఆయన మాటలను జాగ్రత్తగా విన్నారు. కానీ అప్పటికే గడువు ముగిసి పోయింది. దాంతో ఇక ముగించాలని ఆయనకు సూచించారు. కానీ అనిల్ మాత్రం మాట్లాడుతూనే ఉన్నారు. తర్వాత షా మైక్ తట్టి శబ్దం చేశారు. అయినా లాభం లేకపోయింది. అనిల్ జీ మీకిచ్చిన అయిదు నిమిషాలు పూర్తయింది. మీరు ఇప్పటికే ఎనిమిదిన్నర నిమిషాలు మాట్లాడారు. మీ ప్రసంగాన్ని ముగించండి. సుదీర్ఘంగా మాట్లాడేందుకు ఇది వేదిక కాదు అని కాస్త గట్టిగానే చెప్పారు. అయితే రాష్ట్ర మంత్రి మరికొంచెం సమయం అడిగారు. అందుకు అనుమతివ్వగానే విజయాల చిట్టా మొదలుపెట్టారు. దీంతో కేంద్ర మంత్రి అసహానానికి గురయ్యారు. అనిల్జీ నన్ను క్షమించండి. ఇది సరికాదు. ముగించండి అని చెప్పారు. అయినా ప్రసంగాన్ని కొనసాగించారు. దీంతో ఇకచాలు ఇక ముందుకెళ్దాం అని మరో అవకాశం ఇవ్వకుండా అమిత్ షా ఆయన ప్రసంగాన్ని కట్ చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని హరియాణా ముఖ్యమంత్రి మనోహర్లాల్ ఖట్టర్ అప్రమత్తమయ్యారు. ఆయనకిచ్చిన సమయంలో కేవలం మూడు నిమిషాలు మాత్రమే వినియోగించుకున్నారు.

# వన్నేషన్ వన్ పోలీస్ యూనిఫాం



## రాష్ట్రాలపై ఏకపక్షంగా రుద్దబోం
## చింతన్-శిబిర్లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశవ్యాప్తంగా పోలీస్ శాఖకు ఒకే యూనిఫామ్ ఉండాలన్న లక్ష్యంతో వన్ నేషన్ వన్ యూనిఫాం విధానం అమలుకు తీసుకురావాలని ప్రధానిమోడీ సూచించారు. విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఫరీదాబాద్లో జరుగుతున్న చింతన్శివిర్ సమావేశాల్లో వర్చువల్గా ప్రసంగించిన మోడీ నక్సలిజం ఏరూపంలో ఉన్నా నిర్మూ లించాల్సిందేనని, నక్సల్స్ తుపాకులు, అవసరమైతే పెన్నులు కూడా పట్టుకోవచ్చున్నారు. యువతను నక్సలైట్లు తప్పుదారిపట్టిస్తున్నారన్నారు. దేశ సమైక్యతకు భంగం వాటిల్లచేసే శక్తులను సమైక్యంగా మట్టుబెట్టాల్సిన అవసరం ఉందని, యువత భావజాలాన్ని తప్పుదోవ పట్టించేశక్తులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రాలు ఎక్కడ ఏ సంఘటన జరిగినా తక్షణమే పరిశీలించాలని సూచించారు. న్యాయం, రాజ్యాంగం, చట్టం వంటి వాటిపై పూర్తి అవగాహనను పెంపొందించాలన్నారు. సెక్యూరిటీ దళాలు అలాంటిశక్తులను గుర్తించి తక్షణమే ఏరిపారేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇకపై వన్నేషన్ వన్ పోలీస్ యూనిఫాం ఉండాలని సూచించారు. రాష్ట్రాలు ఇందుకు సంబంధించి కసరత్తులుచేయాలని, అయితే కేంద్రం భావాలను రాష్ట్రాలపై రుద్దలేమని ఆయన అన్నారు. పోస్ట్బాక్స్ తరహాలో ఒకే గుర్తింపు ఉండాలన్న లక్ష్యంతోనే పోలీస్ యూనిఫాంలు కూడా అంతర్జాతీయంగా గుర్తింపుపొందాలని అన్నారు. సోషల్ మీడియాను తక్కువ అంచనా వేయవద్దని మోడీ తెలిపారు. బోగస్ వార్తలవల్ల అలజడిపెరుగుతుందని అన్నారు. రిజర్వేషన్ల సమస్యల్లో ఇలాంటి బోగస్ వార్తలు హింసను ప్రేరేపించిన అంశాన్ని గుర్తుచేసారు. పదివనరులనుంచి వార్తాసేకరణ జరిపేముందు పరిశీలనచేయాలని కోరారు. బోగస్ వార్తల సమాజాన్ని కట్టడిచేసేందుకు సాంకేతిక విజ్ఞాన వ్యవస్థను పెంపొందించాలనికోరారు. ఉగ్రవాదంపై పోరుపరంగా మోడీ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడిచట్టం మంచి ఫలితాలిచ్చిందని, ఉగ్రవాదంపై పోరునకు దర్యాప్తు సంస్థలకు ఎంతోమేలు జరుగుతోందన్నారు. అభివృద్ధిపరంగా దేశంలో ఎన్నోసవాళ్లను ఎదుర్కొంటున్నదని, కొన్ని శక్తులు ముందు నిన్ను పరిహసిస్తాయని, అయినా కూడా మీరు ప్రగతిపథంలో వెళితే వారంతా నిన్ను శత్రువులా చూడటం ప్రారంభిస్తారన్నారు. వీరంతా కూడా ఉత్పత్తిరంగంలోకాని, మరే ఇంతర రంగంలోకానీ భారత్ అభివృద్ధిచెందడం ఓర్వలేరని అన్నారు. ఇపుడు వారంతా ఆలోచించుకోవాలని, భారత్ ఒక ఉత్పత్తిరంగ హబ్గా మారుతున్నదని గుర్తుచేసారు. ఇపుడు మన ఉత్పత్తులు అన్నీ కూడా ఎక్కడకు వెళుతున్నాయి? ఇలాంటి శత్రువుల వల్ల ప్రగతికి ఎట్టిపరిస్థితుల్లోను ఆటంకాలు రాకూడదని అన్నారు.

## ప్రపంచదేశాల్లో ఆగని కరోనా వ్యాప్తి
## 63.47 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు
### 65.89 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 28:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ విస్తరిస్తోంది. రోజురోజుకూ కొత్తకేసులు నమోదవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 63.47 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.89 లక్షలమంది చనిపోయారు. మరో 36,157 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.39 లక్షలమంది చనిపోయారు. మరో 7732 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.66 కోట్లమందివరకూ కోలుకోగా మరో 55.12 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.77 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.51 లక్షలమంది చనిపోయారు. మరో 7762 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.31 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 30.25 లక్షలమంది ఇప్పటికీ వైరస్తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9515 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.66 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.32 లక్షలమందిచనిపోయారు. మరో 10,147 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,27,974 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,795 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో ఇప్పటివరకూ 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,560 మందిచనిపోయారు. మరో 1.23 కోట్లమందిరికవరీకాగా 2,44,055 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.

## మోడీ గొప్ప దేశభక్తుడు
## ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, అక్టోబరు 28:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ప్రశంసల జల్లు కురిపించారు. నరేంద్ర మోడీ దేశభక్తుడని, ఆయన నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. భారత ప్రధాని మేకిన్ ఇండియా ఆలోచన ఆర్థికంగా, నైతికంగా ఎంతో గర్వించదగినదని, మోడీ గొప్ప విజన్ ఉన్న నాయకుడు అంటూనే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనుసరిస్తున్న స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ప్రశంసించారు. నరేంద్రమోడీ ప్రధాని అయినప్పటి నుంచి భారత్ అన్ని రంగాల్లో శక్తివంతం అవుతుందన్నారు. మాస్కోలో జరిగిన ఒక కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, అనేక అంశాలపై స్పందించారు. ప్రపంచ రాజకీయాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బ్రిటీష్ కాలం నుంచి ఆధునిక రాజ్యంగా మారడంలో విపరీతమైన పురోగతిని సాధించిందని అన్నారు. భారత్లో రష్యాకు ఎలాంటి సమస్య లేదని, అన్ని విషయాల్లో పరస్పరం సహకరించుకుంటున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోరినట్లుగా ఎరువుల సరఫరాను పెంచామని, ఇది భారత్లో వ్యవసాయ రంగ ప్రగతికి ఎంతోఉపయోగపడుతుందన్నారు. ప్రవన్నత ం... భారత్కు 7.6... రెట్లు అదనంగా ఎరువులు అందిస్తున్నామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ఎంతో గర్విస్తోందని, ఆ దేశ భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. భారత్తో రష్యాకు ప్రత్యేకమైన బంధాలున్నామని పుతిన్ పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య బలమైన స్నేహం ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య ఎప్పుడూ ఏ సమస్య కూడా రాలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఇరు దేశాలు సహకరించు కుంటున్నాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా రెండు దేశా లు ఇదే అనుబంధాన్ని కొనసాగిస్తాయని పుతిన్ అన్నారు. ఉక్రెయిన్పై అణ్వాయుధాలను ప్రయోగించాలన్న ఉద్దేశం తమకు లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. ప్రపంచంపై ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు పశ్చిమ దేశాలు సాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఉక్రెయిన్ సంక్షోభం తలెత్తిందన్నారు. ఇతర దేశాలపై తమ పెత్తనం సాగించేందుకు ప్రమాదకరమైన, క్రూరమైన ఆట ఆడుతున్నాయంటూ అమెరికా సహా దాని మిత్రపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జి 20 సదస్సు సైడ్లైన్స్లో
## మోడీ, రిషి సునాక్ ప్రత్యేక భేటీ ఖరారు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రధాని నరేంద్రమోడీతో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ భేటీ ఖరారైంది. ఇండోనేషియాలోని బాలిలో నవంబర్లో జరగనున్న జి 20 లీడర్షిప్ సదస్సు సందర్భంగా సైడ్లైన్స్లో ప్రత్యేకంగా భేటీ కావాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. దీనిపై బ్రిటన్ ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ' గొప్ప ప్రజాస్వామ్య దేశాలైన భారత్, బ్రిటన్లు ప్రపంచ ఆర్థిక శక్తులుగా బలోపేతమయ్యేందుకు కలిసికట్టుగా పని చేయాలని అధినేతలు అంగీకరించారు. ఇండోనేషియాలో జరిగే జి 20 సదస్సులో



వీరిరువురూ చర్చలు జరుపుతార్ను అని ఆ ప్రకటన పేర్కొన్నది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రధాని మోడీ గురువారం ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఫోన్ సంభాషణలో ఇరువురు నేతలు ఇరు దేశాల వ్యూహాత్మక సంబంధాలపై చర్చించుకున్నారు. ఇరు దేశాల మధ్య 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ల్(ఎఫ్టిఏ) విషయంలో విధి, విధానాల ఖరారుపై త్వరగా ఓ తుది నిర్ణయానికి రావాల్సి ఉందని ఇరువురు నేతలు అంగీకరించారు.

ఈ ఒప్పందం దీపావళికి ముందే జరగాల్సి ఉండగా, బ్రిటన్లో రాజకీయ నాయకత్వం విషయంలో అస్థిరత నెలకొనడంతో ఆ దిశగా జరగాల్సిన కసరత్తు నిలిచిపోయింది.



## దక్షిణ ఫిలిప్పీన్స్లో వరదల బీభత్సం
## 31 మంది మృతి, మరికొందరి ఆచూకీ గల్లంతు

**కోటాబాటో(ఫిలిప్పీన్స్,అక్టోబరు 28**

దక్షిణ ఫిలప్పీన్ప్రావిన్స్లో సంభవించిన ఆకస్మిక వరదలు, కుంభవృష్టి వర్షాల కారణంగా 31 మంది చనిపోయారు. మరో తొమ్మిది మంది ఆచూకీ గల్లంతయింది. ఇప్పటికీ కొందరు నివాసితులు తమ ఇళ్లపైకప్పులపైనే నివసిస్తున్నట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. వరదనీటి ఉధృత ప్రవాహానికి కొందరు కొట్టుకునిపోయారని తేలింది. అలాగే కొండచరియలు విరిగిపడటం, బురద మట్టిచరియలు పడటం వల్లకూడా కొందరు ఆచూకీ గల్లంతయిందని తేలింది. అంతర్గత వ్యవహారాల మంత్రి ఐదు ముస్లిం స్వయంప్రతిపత్తి ప్రావిన్స్ల చీఫ్ అయిన నాగుయిబ్ సినారింబో మాట్లాడుతూ మాగ్యూందానావ్ ప్రావిన్స్లో మరింత నష్టం వాటిల్లిందని అన్నారు. రాత్రికి రాత్రే వరదనీరు ఉధృతంగా వచ్చిపడిందని, పర్వతశ్రేణుల దిగువప్రాంతాల్లో భారీ ప్రవాహంతో నదులు పొంగి ప్రవహించాయని సినారింబో తెలిపారు. శుక్రవారం ఉదయంనుంచి వర్షాలు కొంత తగ్గుముఖం పట్టాయని కొన్ని పట్టణాల్లో వరదలు కూడా తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. మేయర్లు, గవర్నర్లనుంచి వచ్చిన ఫిర్యాదులమేరకు 26మంది చనిపోయారని, ఇరుగుపొరుగు కోస్తా పట్టణాల్లోనే సంభవించినట్లు తెలిపారు. దాతు ఓడిన్ సినసువాత్, దాటు బ్లాహ సిన్సువాత్ మరో ఇతర ప్రాంతాల్లో ఈ మరణాలు సంభవించాయి. ఈ ప్రాంతాలన్ని కూడా మాగ్యూయిన్దానావ్ ప్రావిన్స్లోనే ఉన్నాయి. లోతటు ప్రాంతాల గ్రామాల్లో వరదనీరు మరింత ఉధృతంగా ప్రవహిస్తున్నదని, ప్రజలు తమ ఇళ్లపైకప్పులపైకి చేరుకుని రక్షణకోసం అల్లాడు తున్నారని తెలిపారు. వీరందరినీ ఆర్మీ, పోలీస్, వలంటీర్లు రక్షించారని సినారింబో చెప్పారు. 180 కిలోమీటర్ల వేగంతో తుపాను సంభ వించింది. ఉత్తర సమర్ప్రావిన్స్లో గంటకు 85 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు వాతావరణశాఖప్రకటించింది. రాజధాని మనీలాలోని కొన్ని ప్రాంతాల్లోకూడా తుపాను ప్రభావం కనిపించింది. చేపలవేట, రవాణా పడవలు వెళ్లేందుకు వీలులేదని ఆదేశాలు జారీచేసారు.

**E-Auction for Disposal of Damaged Materials / Salvage**

E-Auction forms are invited from interested buyers for disposal of offered materials/ salvage strictly on "AS IS WHERE IS" & "No Complaint Basis" for **DISPOSAL / SALE WATER AFFECTED CORN Belonging to M/S. SIERENTZ GLOBAL MERCHANTS INDIA PRIVATE LIMITED, LOCATION :- AUROILE LOGISTICS PVT LTD, (Known at LMI2 warehouse), DOOR NO 7I78,5/1, PLOT NO 2, ZONE9 B, MULAGADA VILLAGE, PORI EXIM PARK AREA, VISAKHAPATNAM 530014.**

The offered goods can be inspected between **31/10/2022 to 05/11/2022** (Both Inclusive), after the prior appointment with Mr. Atul Mishra at +91 7489505380 &Indian salvage settler at +91 9414113109

For participating in above E-auction to be held on **07/11/2022**, please contact **+91 9414113109/ +91 9829509009** of **INDIAN SALVAGE SETTLER** (Auctioneers) at D-94, Chitrakut Nagar, Sanganer Road, Bhilwara (Raj) 311001 or Download from website **www.indiansalvagesettler.com** Last date for submission for the form is **07/11/2022** before 02.00 PM.

## భిల్వారాలో ఆడపిల్లల వేలంపై మహిళా కమిషన్ ఫైర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** అప్పుల చెల్లింపులకు ఆడపిల్లలను వేలం వేసిన ఉదంతం రాజస్థాన్ భిలావర్ జిల్లాలో వెలుగు చూసింది. ఈ ఉదంతంపై వచ్చిన ఆరోపణలతో రంగంలోకి దిగిన జాతీయ మహిళా కమిషన్ చెల్లింపుల పేరుతో నిర్బంధంలో ఉన్నవారిని విడుదల చేయించింది. భిల్వారాలో చాలా చోట్ల రుణాల చెల్లింపుకు ఆడపిల్లలను వేలం వేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని మీడియా వెల్లడించిందని మహిళా కమిషన్ పేర్కొంది. అమ్మాయిల అమ్మకాలు స్టాంప్ పేపర్ల ద్వారా జరుగుతున్నాయని వివిధ రకాల నివేదికలు వెల్లడించాయన్నారు. కొన్ని కేసుల్లో అయితే కులపంచాయతీల్లో వారి తల్లులపై అత్యాచారం చేసేందుకు కూడా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్నారు. ఇంతటి భయంకరమైన వివాదంపై మహిళా కమిషన్ రెండు బృందాలు పరిశీలన చేపట్టాయని,దారుణమైన ఈ నేరంపై తక్షణమే స్పందించాలని జాతీయ మహిళా కమిషన్ చైర్పర్సన్ రేఖా శర్మ రాజస్థాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ రాసారు. ఈ దారుణ సంఘటనపై పూర్తి వివరాలతో పాటు ఈ ఉదంతాలపై ఎటువంటి చర్య తీసుకుంటున్నారో పూర్తి వివరాలతో నాలుగు వారాలతో లోపు నివేదిక ఇవ్వాలని రాజస్థాన్ ప్రభుత్వ కార్యదర్శిని జాతీయ మానవహక్కుల కమిషన్ ఆదేశించింది. గ్రామపంచాయతీలు, పంచాయతీరాజ్ చట్టాలు మహిళలు, బాలికల హక్కులకు ఎటువంటి భరోసా కల్పిస్తున్నాయో రాష్ట్ర ప్రభుత్వం తెలపాలని కమిషన్ పేర్కొంది. ఈ వివాదాలకు పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల ప్రకారం తక్షణమే అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కమిషన్ రాజస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ను ఆదేశించింది. అదేవిధంగా ఈ వివరాలతో ఒక కాపీని భిల్వారా సూపరింటెండెంట్ పోలీస్కు కూడా పంపించినట్లు చెప్పారు. బాలల హక్కుల రక్షణ, బాలల హక్కుల జాతీయ కమిషన్ చైర్పర్సన్ ప్రియాంక కనూంగో ఈ వివాదాలపై పూర్తి స్థాయి సమీక్షకు నవంబర్ 7న భిలావర్లో పర్యటిస్తారన్నారు. ఈ వివాదాలతో ఎన్నో గ్రామాలు, అనేక మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనుంగో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లల అమ్మకాల వివాదాన్ని రాజస్థాన్ మంత్రి ప్రతాప్ ఖచారియావాస్ ఖండించారు. ఆడపిల్లలను వేలం వేసి అమ్మటం రాష్ట్రంలో జరగలేదని, ఈ విషయంపై నిజాలు తేలాల్సి ఉందని ఖచారియా అన్నారు. ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ మొదట పోలీసులతో విచారించాలన్నారు. అప్పుల చెల్లింపు లావాదేవీలకు సంబంధించి 8 నుండి 18 ఏళ్ల వయసు ఆడపిల్లలను వేలం వేసి అమ్ముతున్నారన్న ఉదంతాన్ని ఒక హిందీ దినపత్రిక అక్టోబర్ 25 న వెల్లడించింది. అందుకు నిరాకరించిన వారి తల్లులపై అత్యాచారాలు జరగడాన్ని కుల పంచాయతీల్లో సెటిల్మెంట్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయని కూడా ఆ పత్రిక పేర్కొంది.

వేలంలో కొన్న ఆడ పిల్లలను ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ముంబయి, ఢిల్లీలకు తరలించడమే కాక విదేశాలకు కూడా పంపి స్తున్నారని పత్రికలో ప్రత్యేక కథనం వెలుగు చూడటంతో ఈ వివాదం మరింత రాజుకుంది.



## దీపావళి బాణసంచాతో
# పెరిగిన కాలుష్యం

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దీపావళిరోజున దేశంలో వాతావరణ కాలుష్యం అంచనాలు దాటేసింది. పిఎం.2.5 కాలుష్యం వల్ల సిఒ, ఎన్హెచ్3, ఎన్ఒ, ఎన్ఒ2, ఎస్ఒ2 స్థాయిలు మరింతగాపెరిగాయని కాలుష్య నివారణ మండలి అంచనావేసింది. ఇప్పటికే దీపావళిరోజున వివిధ బాణాసంచాల కాల్పులపై నిషేధం, కొన్ని రాష్ట్రాల్లో కఠిన అంక్షలు కూడా అమలుచేసారు. భారత్లోని ఉత్తర ప్రాంతాల్లోని నగరాలు, దక్షిణ,పశ్చిమ రాష్ట్రాల్లోరికార్డుస్థాయిలో వాతావరణ కాలుష్యం పెరిగిందని అంచనాలునానయి. 2016లోనే చెస్ట్ రీసెర్చి ఫౌండేషన్ దీపావళి సామగ్రి కాల్చడంపై వచ్చే వాతావరణ కాలుష్యంపై పరిశోధనలుచేసి హెచ్చరికలు కూడా చేసింది.

వీటివల్ల ఛాతి, ఊపిరి తిత్తులసమస్యలు కూడా పెరుగుతాయని తేల్చింది. అంతేకాకుండా ఇప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో జైలుశిక్షలు వంటి కఠిన శిక్షలు అమలవుతున్నా, 25వేలవరకూ జరిమానాలు విధిస్తున్నా సాంప్రదాయ వేడుకల్లో ఈ బాణాసంచాల కాల్పులు ఇప్పటికీ ఆగడంలేదు. జరిమానావేస్తే చెల్లిస్తాం అన్నట్లుగా వారి భావన పెరిగింది. మతసాంప్రదాయాలకు అనుగుణంగా కాలుస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నట్లు పరిశోధనల్లో తేలింది. మరింత కఠిన కార్యాచరన అవసరమని వివిధ రాష్ట్రాల కాలుష్యనివారణ మండళ్లకు కేంద్రం సూచనలు జారీచేసింది.

## యుపిలో విషాదం.. టీ తయారీలో
## పొరపాటు వల్ల ఐదుగురి మృతి

**మెయిన్పురి, అక్టోబరు28:** ఉత్తర్ప్రదేశ్ మెయిన్పురిలోని ఓ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. టీ తయారు చేయడంలో జరిగిన ఓ పొరపాటు వల్ల ఐదుగురు చనిపోయారు. ఇంట్లో టీ తాగిన తర్వాత తీవ్ర అస్వస్థకు గురై ఇద్దరు చిన్నారులు సహ ఐదుగురు మృతి చెందిన ఘటన నాగ్లాకన్హయి గ్రామంలో జరిగింది.

జిల్లా ఎస్పి కమలేశ్ దీక్షిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటనలో శివానందన్(35), ఆయన కుమా రులు శివంగ్(6), దివ్యాన్ష్(5), మామ రవీంద్ర సింగ్(55), పొరుగింటి వ్యక్తి సోబ్రాన్(42) చని పోయారు. టీ తాగిన అనంతరం వీరు ఐదుగురు అస్వస్థకు గురి కాగా, వీరందరినీ ఆస్పత్రికి తరలించారు.

అప్పటికే రవీంద్రసింగ్, శివాంగ్, దివ్యాన్ష్ ప్రాణాలు విడిచారు. సోబ్రాన్, శివానందన్లు చికిత్స పొందుతూ చనిపోయారు. శివానందన్ భార్య రమామూర్తి ఇంట్లో టీ చేస్తుండగా, ఆమెకు సహాయకుడిగా వెళ్లిన ఆమె కుమారుల్లో ఒకరు పొరపాటున టీ పొడికి బదులు పొలంలో పిచికారీ చేసే క్రిమిసంహారకాన్ని అందు లో వేశాడు. దాంతో, టీ విషపూరితమై ఈ విషా దానికి కారణమైనట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిం దని ఎస్పి తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2199, మృతులు 3
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,49,088

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్28:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2199 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,49,088కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,00,691 మంది కోలుకోగా 19,398మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,999కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,30,866కి చేరగా,79,80,696మంది వరకు కోలుకున్నారు.1,48,382మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,906కి చేరింది.అందులో 67,46,082మంది కోలుకున్నారు.71,370మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,388కి చేరింది.అందులో 40,26,177మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.



## గిల్గిట్ బాల్టిస్టాన్, పిఒకెలు
## భారత్ పరిధిలోకి రావాల్సిందే
### జమ్ములో రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్

**జమ్ము, అక్టోబరు 28:** పాక్ ఆక్రమిత కాశ్మీర్తోపాటు గిల్గిట్ బాల్టిస్టాన్లు భారత్ పరిధిలోకి వచ్చినతర్వాతనే 1994 ఫిబ్రవరి 22వ తేదీన భారతపార్లమెంటులో చేసిన తీర్మానానికి సార్థకత చేకూరుతుందని రక్షణ మంత్రి రాజ్నాథ్సింగ్ పేర్కొన్నారు. ఇపుడు ఈసాహసయాత్రను చేపట్టామని, ఈ ప్రాంతాలన్నీ భారత భూభాగంలోకి వచ్చినతర్వాతనే వీటన్నింటినీ భారత్ తమభాగాలుగా ప్రకటించినప్పుడే ఆనాటి తీర్మానానికి సార్థకత చే కూరుతుందని తెలిపారు. పిఒకెతోపాటు గిల్గిట్బాల్టిస్టాన్ ఇతర ప్రాంతాలు ఆనాటి పాక్ గిరిజన దాడుల్లో హస్తగతంచేసుకుని అక్కడి భారతీయులపై హింసాకాండను నేటికీ కొన సాగిస్తున్నాయని, జమ్ముకాశ్మీర్పై మొసలి కన్నీరు కారుస్తూ, మానవహక్కుల ఉల్లంఘన అంటూ ప్రసంగిస్తున్న పాకిస్థాన్ వాస్తవానికి ఈ ప్రాంతంలోనే హక్కుల ఖననంచేస్తోందని రాజ్నాథ్ విమర్శించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్లో ఇప్పటికీ ప్రజలు హింసకు లోన వుతున్నారని, ఈప్రాంతంలో అరాచక బీజాలను పాక్ నాటిందని అవి ఇప్పటికీ కొనసాగు తున్నాయన్నారు.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

**Finkurve Financial Services LTD.**, through his facilitated partner **Augmont Gold Tech Pvt. Ltd.**, వారి వద్ద తనఖా పేట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : **02.11.2022** వ సమయం **10** గంటలకు **12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**DWARAKANAGAR VIZAG : DWAR-TR2S.**

**SRIKAKULAM VIZAG: SRIK-Y4U4, SRIK-VVA1, SRIK-7FUU, SRIK-LQ4M, SRIK-LOYW, SRIK-R8XC, SRIK-PXSX, SRIK-64735, SRIK-99040, SRIK-57116. VIZAG : LRKYH6UG, LRKITIO5, LRKYE2SQ, LRKY1OFM, LRKYOLQX, LRKTNYI6, VIZA-LEVN, VIZA-KUXY, VIZA-S4DZ, VIZA-9JW7, VIZA-O6K2, VIZA-D3BO, VIZA-1OHO, VIZA-JS1N, VIZA-7FNO, VIZA-9AT1, VIZA-2XO3, VIZA-I66R, VIZA-54YE, VIZA-9ODU, VIZA-OCO2, VIZA-XPF7, VIZA-SY8N, VIZA-7JL8, VIZA-XLO4, VIZA-L84W, VIZA-YIVO, VIZA-7Q6Q, VIZA-E7HV, VIZA-HLJS, VIZA-74463.**

**For More Details, Please Contact: VEERA BHADRARAO, Mob. 8106610946**

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

## చెన్నైలో 'వారసుడు' చిత్రీకరణ

విజయ్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, పివిపి బ్యానర్‌పై పరమ్ వి.పొట్లూరి, పెరల్‌వి.పొట్లూరి సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం వారసుడు. చెన్నైలో షూటింగ్ జరుపుకుంటోంది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన పది స్టిల్స్ ఒకేసారివిడుదలచేశారు. సోషల్‌మీడియాలో ఇవి వైరల్



అవుతున్నాయి.. వారసుడులో కొత్త లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. విజయ్‌తోపాటు రష్మిక మందన్న, కూడ కొత్తలుక్స్‌లోకన్పించారు.. అలాగే విజయ్, సీనియర్ నటి జయసుధ, దర్శకుడు వంశీ పైడిపల్లి షూటింగ్‌లొకేషన్ వర్కింగ్ స్టిల్స్ కూడ ఆకట్టుకుంటున్నాయి. 2023 సంక్రాంతి కానుకగా వారసుడు చిత్రం విడుదల చేస్తున్నట్టు దీపావళి రోజున మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడులో కూడ సంక్రాంతి కానుకగా ఈచిత్రం రాబోతోంది.. ప్రభు, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్,షామ్, యోగిబాబు , సంగీత, సంయుక్త ఈసినిమాలో నటిస్తున్నారు. థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు..

**వెల్లివిరిసిన మంచితనం**

## తిమ్మాపూర్ గ్రామం దత్తత



ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్ ది కాశ్మీర్‌ఫైల్స్, కార్తికేయ2 వంటి సౌత్ బ్రేకింగ్‌చిత్రాలతో పాటు తన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో కూడ పేరుతెచ్చుకున్నారు.కోవిడ్ 19 మహమ్మారి సమయంలో చాలా సామాజిక సేవ చేశారు. ఇపుడు మరోఅడుగు ముందుకు వేశారు.. రంఎడు బ్లాక్ బస్టర్లతోమంచి లాభాలను ఆర్జించిన ఈ యువ నిర్మాత ఓగ్రామానిన దత్తత తీసుకో వాలని నిర్ణయించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్‌గ్రామాన్ని దత్తత తీసుకుంటు న్నారు. యాధృచ్ఛకంగా తిమ్మాపూర్ కేబినేట్ మంత్రి కిషన్‌రెడ్డి జన్మస్థలం.. అభిషేక్ అగర్వాల్ , కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మధ్యమంచి అనుబంధం ఉంది.. వివిధ ఈవెంట్లలో చాలాసార్లు వీరు కన్పించిన సంగతి తెలిసిందే.. అభిషేక్ అగర్వాల్, ఆయన కుటుంబం చంద్రకళ ఫౌండేషన్‌ను స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారు. తనతండ్రి తేజ్‌నారాయణ్ అగర్వాల్ 60వ పుట్టినరోజు , దివంగత అమ్మమ్మ శ్రీమతి చంద్రకళ 90వ జయంతి సందర్భంగా తిమ్మాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నారు.. చంద్రకళ ఫౌండేషన్ 3వ సార్ధక్ దివస్ అక్టోబర్ 30న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలోజరగనుంది.. హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ వేదిక కానుంది.

## ఐస్‌ల్యాండ్ లొకేషన్స్‌లో 'స్పార్క్' చిత్రీకరణ



విక్రాంత్ హీరోగా పరిచయం అవుతున్న భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్ స్పార్క్.. చార్మింగ్ బ్యూటీస్ మెహ్రీన్‌ఫిర్జాదా, రుక్సర్ ధిల్లాన్ ఇందులో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రతి నాయకుడిగా మిన్నల్ మురళి ఫేమ్ గురు సోను సుందరం నటిస్తున్నారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్ నిర్మిస్తోంది.. అనౌన్స్‌మెంట్ రోజు నుంచే అందరిని దృష్టిని ఆకర్షించింది.. తాజాగా ఐస్‌ల్యాండ్‌లోని బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో ఈ మూవీకి సంబంధించిన రొమాంటిక్ సాంగ్ చిత్రీకరణ పూర్తిచేశారు.. అద్భుతమైన విజువల్స్‌తో చిత్రీకరించిన ఈ పాట ప్రేక్షకులకు కనుల పండవ చేయనుంది.. ఈచిత్రం ద్వారా అరవింద్‌కుమార్ రవివర్మ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు.. నాజరల్, సుహాసిని మణిరత్నం, షూటింగ్‌లో జాయిన్ అయ్యారు.

## క్రేజీ ప్రాజెక్టులతో బిజీ!

ఆసక్తికరంగా ఉండే కమర్షియల్ చిత్రాలుచేస్తూ ప్రేక్షకుల్లోతనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుల్లోయువ హీరోసంతోష్ శోభన్ ఒకరు. గోల్కొండ హైస్కూల్ చిత్రంలో అరంగేట్రం చేసిన సంతోష్ తను నేను చిత్రంతో హీరోగా అడుగుపెట్టారు.. తొలి చిత్రంతోనే ప్రతిభగల నటుడిగా పేరు తెచ్చుకున్నారు.. డైలీ లైఫ్‌లో కన్పించే కుర్రాడిగా కన్పించటం, సంతోష్ కున్న అడ్వాంటేజ్..పేపర్ బోయ్‌తో క్రిటికల్ అక్లెమ్ తెచ్చుకుని ఏక్‌మినీ కథ, మంచి రోజులు వచ్చాయి, సినిమాలతో కమర్షియల్‌హిట్స్ అందుకున్నారు. మారుతి లాంటిపేరున్న దర్శకులతో పనిచేయటం ఎంతో ఆనందానిన ఇచ్చిందని చెబుతుంటారాయన.. సినిమాలో బిజీగా ఉంటూనే ఓటిటిలో ప్రాజెక్టులు చేస్తూ మరో సెక్షన్ ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. సంతోష్ శోభన్ నటించిన ద గ్రిల్, ద బేకర్ అండ్‌ద బ్యూటీ మూవీస్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం ప్రేమ్‌కుమార్ అనే సినిమాతోపాటు యూవీ క్రియేషన్స్‌లో రెండు ప్రాజెక్టులకు ప్లానింగ్ జరుగుతోంది.. ఒక సినిమా ఆల్ రెడీ షూటింగ్ కంప్లీట్ చేసుకుని రెడీ అయ్యిం ది.. మరో సినిమా షూటింగ్ దశలో ఉంది.. స్వప్న సినిమా పతాకంపై ప్రియాంక దత్ నిర్మాణంలో నందినీరెడ్డి దర్శకత్వంలో అన్ని మంచి శకునములే అనే సినిమాలో సంతోష్ నటిస్తు న్నారు. ఆయన నటించిన కొత్త సినిమా లైక్ షేర్‌అండ్ సబ్‌స్క్రైబ్ నవంబర్ 4న రిలీజ్‌కాబోతోంది.. ఈ క్రేజీ ప్రాజెక్టు లపై భారీ అంచనాలు నెలకొన్నాయి.






**దర్శకుడు మేర్లపాక గాంధీ, ప్రామిసింగ్ హీరో సంతోష్ శోభన్‌ల తాజా చిత్రం లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి ఆముక్త క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన జాతిరత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది... నవంబర్ 4న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో హీరోయిన్ మీడియాతో మాట్లాడారు**

## డైరెక్షన్ ఇపుడే కాదు



**ఈచిత్ర కథలో మిమ్మల్ని అకర్షించిన అంశాలు ఏంటి?**
ఇది చాలా మంచి కథ. బిగినింగ్ నుంచి ఎడింగ్ దాకా చాలా లేయర్స్ ఉన్న స్క్రిప్టు.. నాకు ప్రయాణం అంటే చాలా ఇష్టం..లైక్ షేర్‌అండ్‌సబ్‌స్క్రైబ్ కథ ట్రావెలింగ్ నేపథ్యంలో ఉంటుంది.. అలాగే ఇందులో నా పాత్రలోచాలా మలుపులు , ఎత్తుపల్లాలు ఉంటాయి.. ఇందులో ప్రతి పాత్రకు ఒక నేపథ్యం ఉంటూ కథలో భాగం అవుతుంది..

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**
ఇందులో ట్రావెల్ వాగర్‌గా కన్పిస్తా... వీడియోస్ కోసం దేశమంతా తిరిగే పాత్ర ఇది.. ఈ ప్రయాణంలో హీరోని కలుస్తా. తను కూడ ఒక ట్రావెల్ వ్లాగర్... కథ చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. ఈచిత్రం ప్రయాణంలో మర్చిపోలేని జ్ఞాపకాలున్నాయి.. జీవితంలో మొదటి విదేశీ ప్రయాణం ఈసినిమా వలనే జరిగింది. థాయి లాండ్‌లో ఒక పాట షూట్ చేయటం కోసం వెళ్లాను. మర్చిపోలేని జ్ఞాపకం ఇది.

**హీరో సంతోష్ శోభన్ గురించి?**
సంతోష్ శోభన్ చాలా హార్డ్ వర్క్‌చేస్తారు. చాలా ఫ్యాషనేట్‌గా పనిచేస్తారు. సంతోష్ శోభన్‌తో నటిం చటం ఆనందంగా ఉంది.

**దర్శకుడు మేర్లపాకతో పనిచేయటం ?**
మేర్లపాకగారితో పనిచేయటం డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్..చాలా క్లారిటీతోడైరెక్టుచేస్తారు.ఆయన ఫన్ కూడ చాలానాచురల్‌గా ఉంటుంది.. ఆయన్ని బ్లైండ్‌గా ఫాలో అయిపోయా.. షూటింగ్‌ను ఎంజాయ్ చేశా..

**మరో రెండేళ్లలో ఇలా ఉండాలనే టార్గెట్స్ ఏమైనా ఉన్నాయా?**
రెండేళ్లు కాదు కానీ,, మరో ఐదేళ్లతో పాన్‌వరల్డ్ ఉండాలని కోరుకుంటున్నాను.. ప్రస్తుతం తమిళంలో సుసీందిరన్ దర్శకత్వంలో విజయ్‌అంటోనీ హీరోగా ఒక సినిమాచేస్తున్నా.. ఆయన ఎంతో గౌరవం చూపిస్తారు. 25ఏళ్ల ఇండస్ట్రీలో పక్కాగా ఉంటానని వారు చెప్పటం గొప్ప సంతోషాన్నిచ్చింది..

**ఇకపై ఎలాంటి పాత్రలు ఎంచుకోవాలని అనుకుంటున్నారు? లిమిటేషన్లు ఏమైనా ఉన్నాయా?**
లిమిటేషన్లు ఏమీ లేవు.. యాక్షన్, సూపర్ నాచురల్, సైకోథ్రిల్లర్స్. ఇలా అన్ని పాత్రలు చేయాలని ఉంది.. అయితే ఏ పాత్రను చేసినా రిలేటిబుల్‌గాఉండాలి.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
రవితేజగారితో రావణాసుర, ఒక తమిళమూవీ, ఒక హిందీ సిరీస్ చేస్తున్నా.

**దర్శకత్వంపై ఆసక్తి ఉందని చెప్పారు కదా.. ఎలాంటి సినిమాలు చేస్తారు?**
నాకు ఆర్ట్ ఫిలిమ్స్ అంటే చాలా ఇష్టం.. అలాగే మ్యూజికల్ ఫిలిమ్స్ కూడ ఇష్టం.. అయితే దర్శకత్వం ఇపుడు కాదు.. మరో పదేళ్లు పడుతుంది.

## 'పసివాడి ప్రాణం' రిలీజ్‌కు రెడీ

గతంలో మెగాస్టార్ చిరంజీవి హిట్ పిక్చర్ పసివాడి ప్రాణం గురించి తెలిసిందే.. ఇపుడు అదే టైటిల్‌తో మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించటానికి వినూత్నమైన టెక్నాలజీతో ధన్‌శ్రీ ఆర్ట్స్ బ్యానర్‌పై నూతన హీరో అల్లు వంశీ, దక్షిణాదితార ఇతి ఆచార్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఎన్ఎస్ మూర్తి దర్శక,నిర్మాతగా మరోచిత్రాన్ని నిర్మించారు. సెన్సార్ పూర్తిచేసుకుని నవంబర్‌నెలలోవిడుదలకుసిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది. చిత్ర



దర్శక, నిర్మాత ఎన్ఎస్ మూర్తిమాట్లాడారు.. టాలీవుడ్‌లో ఇంతవరకు రానటువంటి వినూత్నమైన లైవ్ కం యానిమేషన్ చిత్రం అన్నారు. అధునాతన గ్రాఫిక్స్ టెక్నాలజీతో నిర్మితం అవుతోంద న్నారు.. 3డి టెడ్డీబేర్, 2డి బేబీ క్యారెక్టర్లు , మిగిలిన నటీనటులతో పోటీగా ప్రేక్షకులను మెప్పించటం ఈ సినిమా ప్రత్యేకంగా తెలిపారు. అప్పట్లో పసివాడి ప్రాణం చిత్రంలో బేబీగా నటించిన సుజిత గారు ఇపుడు బుల్లితెరపై బిజీగా ఉన్నప్పటికీ మా చిత్రంనచ్చి ఇందులో అతి ముఖ్యమైన తల్లిపాత్రలోనటిస్తున్నారని అన్నారు. హీరోఅల్లు వంశీ మాట్లాడుతూ,నాకు ఈసినిమాలో హీరోగా అవకాశం కల్పించిన ఎన్ఎస్ మూర్తిగారికి రుణపడి ఉంటానన్నారు.. ఈచిత్రంలో సాయి, యోగి, రుబినా, ఎఫ్‌ఎం బాబాయ్ తదితరులు నటిస్తున్నారు.

## వీరసింహారెడ్డి' భారీ ఫైట్



నటసింహ నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని , మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వీరసింహారెడ్డి టైటిల్ పోస్టర్‌తో అందరినీ అలరించింది.. బాలకృష్ణకు వీరాభిమాని అయిన గోపీచంద మలినేని ఈచిత్రాన్ని పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు.. ప్రస్తుతం బాలయ్య, విలన్ బ్యాచ్‌పై ఉత్కంఠ భరితమైన భారీ పోరాట సన్ని వేశాన్ని చిత్రీకరిస్తున్నారు. కథలోకీలమైన సమయంలో రానున్న ఈ యాక్షన్ ఎపిసోడ్‌ను దర్శకుడు అద్భుతమైన రీతిలో తెరకెక్కిస్తున్నా రు.. ఈసినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈచిత్రం కథ, యదార్ధ సంఘటనల ఆధారంగా రూపు దిద్దుకుంటోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై భారీ ఎత్తున రూపొందుతున్న ఈ ప్రాజెక్టులో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మి శరత్ కుమార్ ఇతరకీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని., వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ బుర్రా సాయిమాధవ్ డైలాగులు అందిస్తున్నారు. 2023 సంక్రాంతికి ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది..

## 'నటసింహ' తొలి బ్రాండ్ కమర్షియల్..

నందమూరి బాలకృష్ణ తన తొలి బ్రాండ్‌కమర్షియల్‌తో వాణిజ్యరంగంలోకి అడుగు పెట్టారు.. బాలకృష్ణ తన స్టార్‌డమ్‌కు తగ్గ బ్రాండ్‌ను ఎంచుకున్నారు. సాయి ప్రియాగ్రూప్ వెంచర్ అయిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు 116 పారమౌంట్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఆమోదం తెలిపారు. కాగా



బాలయ్య నటించిన రెండు కమర్షియల్ యాడ్స్ విడుదలయ్యాయి.. వీటి కాన్సెప్ట్‌లు యునిక్‌గా ఆకర్షణీయంగా ఉన్నాయి. బాలకృష్ణ రెండు గెటప్‌లలోమెరిశారు.. మొదటి యాడ్‌లో బాలయ్య రాయల్ అవతార్‌లో కన్పించగా, రెండో యాడ్‌లోసాధారణ మధ్యతరగతి వ్యక్తిగా కన్పించారు. లాంచింగ్ ఈవెంట్‌లోనందమూరి బాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

## 'రామ్‌సేతు'తో సక్సెస్ జోష్‌లో సత్యదేవ్



భిన్న పాత్రల్లో నటిస్తూ హీరోగా తనదైన గుర్తింపు పొందారు సత్యదేవ్.. రీసెంట్‌గా విడుదలైన రామ్‌సేతుతో బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టారాయన.. ఈచిత్రంలో అక్షయ్ కుమార్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ఈచిత్రం ప్రేక్షకులతోపాటు విమర్శకుల ప్రశంసలను అందుకుంది.. అద్భుతమైన రామ్‌సేతు కట్టడం, నాశం కాకుండా కాపాడే ఆర్కియాలజిస్ట్ పాత్ర లో అక్షయ్ నటించి మెప్పిం చారు.. అక్షయ్‌తోపాటు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సుస్రత్ బరువా నటించిన ఈ మూవీ లో సత్యదేవ్ కీలకపాత్రలో నటించారు. నిజాయతీతో కూడా స్టోరీలైన్, అక్షయ్ కుమార్ నటనతోపాటు సత్యదేవ్ నటనకు కూడ భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులు , సినీ అభి మానులుఫిదా అయ్యారు. ఇప్పటి వరకునటించని ఓ డిఫరెంట్ పాత్రలో సత్య దేవ్ నటిం చారు. ట్విట్టర్ సహా పలుసోషల్ మీడియాల్లో అభిమానులు సత్యదేవ్ నటన బాగుందని అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.. మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం గాడ్ ఫాదర్ చిత్రంలో విలన్‌గా నటించి మెప్పించారు..

## నిఖిల్ చే 'తగ్గేదే లే' ట్రైలర్ రిలీజ్

ఓ అమ్మాయిని ఎవరో దారుణంగా చంపేసుంటారు. ఆ హత్యను ఎవరు చేశారని పోలీసు ఆఫీసర్లు దర్యాప్తు చేస్తుంటారు. నవీన్‌చంద్రను అనుమానిసు్తంటారు.. మరోవైపు ఓ హంతకుల ముఠా హత్యలు చేయటానికి పథకాలు చేస్తుంటుంది.. అసలు చనిపోయిన అమ్మాయి ఎవరు? హంతకుల



ముఠాకీ, నవీన్ చంద్రకు ఏంటి సంబంధం? అనే విషయం తెలియాలంటే తగ్గేదే లే సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్.. శుక్రవారం ఈ ట్రైలర్‌ను హీరో నిఖిల్ విడుదలచేశారు.. సీట్ ఎడ్జ్ మూమెంట్స్‌తోరూపొందిన క్రైమ్‌థ్రిల్లర్ తగ్గేదేలే భద్ర ప్రొడక్షన్స్ బ్యానర్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. యువ కథానాయకుడు నవీన్ చంద్ర లీడ్‌రోల్‌లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని దండుపాళ్యం ఫేమ్ ఎనివాస్ రాజా తెరకెక్కిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఇంట్రెస్టింగ్ టీజర్, నైనా గంగూలీ నర్తించిన స్పెషల్ సాంగ్‌కు అమేజింగ్ స్పందన వచ్చింది. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు.. దివ్యా పిళ్లై, అనన్యసేన్ గుప్తా హీరోయిన్లుగా నటిస్తున్నారు.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

29-10Pg6exHMNWJQE:Layout 1 10/29/22 12:44 AM Page 1



## గిరిజన భూముల్లో గిరిజనేతరులు కడుతున్న ఇళ్లపై హైకోర్టు స్టేటస్‌కో

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనులకు ప్రభుత్వం కేటాయించిన భూమిని అక్రమించి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేటలో గిరిజనేతరులు నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలంటూ ఏపీ హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసు విచారణను ఆరువారాల పాటు వాయిదా వేసింది.గిరిజనులకు చెందిన భూమి ఆక్రమించారంటూ గౌరీదేవిపేట సర్పంచి శివ కనకరాజ్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.శుక్రవారం ఈ కేసును విచారించే సందర్భంలో ఫిర్యాది తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాధిస్తూ గ్రామంలో 15 ఎకరాల 23 సెంట్ల భూమిని ఆక్రమించారని హైకోర్టుకు తెలిపారు, గిరిజనుల చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులు ప్రభుత్వ భూమిని ఆక్రమించటం చట్టరీత్యా నేరమని శ్రావణ్‌కుమార్ కోర్టులో వాదించారు.ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారని ఆయన కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు.దీంతో తక్షణమే కట్టడాలను నిలిపివేయాలంటూ హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వుల జారీ చేసింది.



## తండ్రి కర్మకాండలకు వెళ్లి కుమారుడు మృతి

**హిరమండలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబర్ 28 ప్రభాతవార్త:**విధి ఆ కుటుంబంతో ఆటలాడుకుంది. ఇంట్లో తండ్రి చనిపోయిన నాలుగు రోజులకే కుమారుడిని బలి తీసుకుంది. వివరాల్లోకి వెళితే హిరమండలం మేజర్‌పంచాయతీలోని సుభలయ మేజర్ పంచాయతీలోని సుభలయ ఆర్‌ఆర్ కాలనీకి చెందిన దువ్వారపు సూర్యారావు ఆర్‌ఎంపి వైద్యులు. ఈయన గుండెపోటుతో సోమవారం చనిపోయారు. అయితే ఆయన కుమారుడు లలిత్‌సాగర్ (30) శుక్రవారం ఉదయం పితృకర్మకాండల్లో భాగంగా నిత్యనిధి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వంశధార నది గొట్టాబ్యారేజ్ క్రింద స్నానం చేస్తూ గల్లంతై మృతి చెందాడు. గత ఈతగాళ్ల వెంటనే రంగంలోకి దిగి వెదకగా గంట తర్వాత మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పాతపట్నం పోస్టుమార్టంకు తరలించారు. మృతునికి భార్య సుమ, పది నెలల కుమార్తె ఉన్నారు. వీరికి రెండేళ్ల క్రితమే వివాహం జరిగింది. లలిత్ సాగర్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. తండ్రి చనిపోయిన కొద్ది రోజులకే ఒక్కగాన కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగకుండా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర అటవీశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.విజయవాడలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సెమినార్ ముగింపు కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కీలక ప్రసంగం చేస్తూ మానవాళి మను గడకు అడవులు అత్యంత కీలకమన్నారు.ఇతర దేశాల్లో ప్రభుత్వాలు అడవుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అటవీ ప్రాంత పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.మన రాష్ట్రంలో అటవీశాఖ విస్తీర్ణం పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో 23శాతం ఉన్న అడవుల విస్తీర్ణంను 33శాతంకు పెంచాలి గత ఏడాది ఆగస్టు 5వ తేదిన జగనన్న పచ్చతోరణం ప్రారంభం సందర్భంగా సీఎం జగన్ ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా అడవులను పెంచుతున్నామన్నారు. మన




అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

రాష్ట్రంలో అపూర్వమైన ఎర్రచందనం వృక్షాలు విస్తారంగా ఉన్నాయన్నారు,స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో అటవీశాఖ మంత్రిగా పనిచేసిన సందర్భంలో ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టేందుకు కీలకచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎర్రచందనం విస్తరించిన 24 డివిజన్‌లకు 1+4 పోలీస్ పోర్పును నియమించడం,నూతనంగా 300వాహనాలను అటవీ సిబ్బందికి సమకూర్చానన్నారు.దాని వల్లే ఎర్రచందనంపై నిఘా పెరగడం ప్రారంభమైందన్నారు. ఎర్రచందనాన్ని ఆదాయవనరూ మార్చుకుని స్మగర్లు ఎం తకైనా తెగించి మరీ అక్రమ రవాణా చేస్తున్నారన్నారు.దీనిని ఉక్కుపాదంతో అణచివేయాలని కోరారు. ఎర్రచందనం రాష్ట్ర సరిహద్దులు దాటి విదేశాలకు అయ్యే పరిస్థితిని పూర్తి అరికట్టాలని అన్నారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన బయోట్రిమ్ ద్వారా పట్టాభూముల్లో ఎర్రచందనం మొక్కల పెంపకం ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ నిషేదంపై సీఎం జగన్ సీరియస్ ఉన్నారన్నారు.అట వీశాఖను బలోపేతం చేసేందుకు 32 ప్రాదేశిక,12సామాజిక అటవీవిభాగాలను, 14ఫంక్షనల్ స్పెషల్ విభాగాలుగా పునర్ వ్యవస్థీకరించామన్నారు. పిసిసిఎఫ్. హెచ్ఓఎఫ్‌వై. మధుసూదన్ రెడ్డి, అటవీశాఖప్రత్యేక ప్రధానకార్యదర్శి నీరబ్‌కుమార్ సమావేశంలో పాల్గొన్నారు.



విద్యుత్‌ఘాతగానికి మృతి చెందిన అన్నదమ్ములు, సంఘటన వివరాలను తెలుసుకుంటున్న డిఎస్పీ వంశీధర్ గౌడ్, మృతికి కారణమైన విద్యుత్ వైర్లు

# విద్యుదాఘాతంతో ముగ్గురు దుర్మరణం

**చాపాడు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ జిల్లా చాపాడు మండలం చియ్యపాడు గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు వరి పొలంలో విద్యుత్ వైర్లు తగిలి ముగ్గురు మృతి చెందారు. వివరాలలోకి వెళ్తే అదే గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డి, పెద్దిరెడ్డి బాల ఓబుల్ రెడ్డిలు కౌలు రైతులు మీరు ఇరువురు అదే గ్రామం సమీపంలోని కొంత వరిపొలం కౌలుకు, చేసుకుంటూ ఉండేవారు శుక్రవారం అదే గ్రామానికి మల్లికార్జున రెడ్డి అనే యువకుడ్ని వరి పొలానికి తెగులు నివారణ కోసమూ మందులు పిచికారి చేసేందుకు ముగ్గురు కలిసి వెళ్ళారు. తమ వరి పంట పొలంలో విద్యుత్ స్తంబం దగ్గర విద్యుత్ తీగ తగిలి మొదట మల్లికార్జున రెడ్డి మృతిచెందగా అది గమనించిన ఓబుల్ రెడ్డి బాల ఓబుల్ రెడ్డిలు రక్షించేందుకు వెళ్లి చూడగా ముగ్గురు విగత జీవులై పడి ఉన్నారు. సంఘటన స్థలానికి మైదుకూరు డిఎస్పీ వంశీధర్ గౌడ్, చాపాడు ఎస్.ఐ డాక్టర్ నాయక్‌లు చేరుకొని ఘన పూర్వపరాలు పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాలను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చాపాడు పోలీసులు తెలిపారు. **వీడని అనుబంధం :**చియ్యపాడు గ్రామంలో విద్యుత్‌ఘాతంతో మృతిచెందిన పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డి, బాల ఓబుల్‌రెడ్డి స్వయాన అన్న దమ్ములు కావడంతో ఇరువురు ఏ పనిచేసినా కలసి చేసే వారని విద్యుత్‌ఘాతంతో ఒకేసారి మృతి చెందడంతో అన్నదమ్ముల బంధం మరణంలో కూడా వీడనిబంధమని గ్రామస్తులుచర్చించుకుంటున్నారు. మల్లికార్జున రెడ్డి అవివాహితుడు కాగా, పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డికి ఇరువురు కుమార్తెలు ఒకే గ్రామంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా గ్రామం శోక సముద్రంలో మునిగిపోయింది.



కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న కేంద్ర మంత్రి ఇరాని

# శివయ్య సేవలో కేంద్రమంత్రి స్మృతి ఇరాని

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని సన్నిధిలో శుక్రవారం కేంద్ర స్త్రీశిశు సంక్షేమ, మైనారిటి వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి స్మృతి ఇరాని కుటుంబసభ్యులతో మహిమాన్వితమైన కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆమెకు శ్రీకాళహస్తి నియోజకవర్గంతో ఎనలేని బంధం ఉంది.ఏర్పేడు వద్ద ఐఐటి,ఐసర్ ఏర్పాటుతో పాటు భవనాల నిర్మాణానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసారు.ఆమె ఎప్పుడు తిరుమలేశుని దర్శనానికి వచ్చినా శాంతి సౌఖ్యాలను అందించే ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శించుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆమె కుటుంబసభ్యులతో శివయ్యసేవకు వచ్చారు. కేంద్ర మంత్రి స్మృతి ఇరాని కుటుం బసభ్యులతో వచ్చిన సందర్భంగా రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున స్వాగతం బోర్డులను ఏర్పాటు చేసారు. ఆలయంలోని పరిపాలనా భవనాల వద్ద ఆనంద్‌కుమార్ వారికి పూల బోకేలతో స్వాగతం పలికారు. ఆలయం దక్షిణగోపురం వద్ద ఆమెకు ఆల యాధికారులు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ, కాలస ర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా వెం టనే ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఏర్పాట్లను చేసారు. విఐ పిలకు పూజలు నిర్వహించే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు పూజలు జరిపించారు. పూజల అనం తరం వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు. ఆమెకు స్వాగతం చెప్పిన వారిలో బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్, భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, వజ్రం కిషోర్, తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైరెన్ అంజూరు తారక శ్రీనివాసులు శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి తనయ పవిత్ర ఉన్నారు.



# నవంబర్ 1నుంచి తిరుపతిలో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

### నాలుగురోజులు రోజుకు 25వేల టోకెన్లు! ఏరోజు దర్శనం టోకెన్లు అదేరోజు

**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులు సులభంగా ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సత్వరం,సాఫీగా దర్శనం చేసుకునేందుకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు నవంబర్ 1వతేదీ నుంచి జారీకి టిటిడి చర్యలు తీసుకుంది. ఈ టోకెన్లు జారీని గతంలోలాగా రోజువారీగా కేటాయించడం గాక ఏ రోజు సర్వదర్శనానికి అదే రోజు టోకెన్లు మంజూరుచేస్తారు. కోటా పూర్తయితే కౌంటర్లు మూసివేస్తారు. వారంలో రెండు రకాల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి అమలుచేసేందుకు నిర్ణయించింది. వారాంతం శని, ఆది వారాలతోబాటు సోమ, బుధవారాల్లో రోజుకు 20వేల నుంచి 25వేల వరకు టోకెన్లు, మంగళ, గురు, శుక్రవారాల్లో రోజుకు 15వేల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేయనున్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు 2లోని కౌంటర్లలో టోకెన్లు జారీకి అన్ని ఏర్పాట్లుచేసినట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. టోకెన్లు జారీచేసే కౌంటర్లలో కంప్యూటర్లు, కెమెరాలు, ఆధార్‌నమోదు వ్యవస్థ, తాగునీరు,క్యూలైన్లు తదితర ఏర్పాట్లుకు సిద్ధమయ్యారు. టోకెన్లు లేని, దొరకని భక్తులు ఇప్పటిలాగే నేరుగా తిరుమలకు చేరుకుని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 2 ద్వారా ఆలయంలోనికి చేరుకుని గోవిందుని దర్శనం చేసుకోవచ్చున్నారు. శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి వద్ద టిటిడి ఉద్యోగుల వాహనాల పార్కింగ్ షెడ్డును ప్రారంభించిన అనంతరం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోని పలు ప్రాంతాలనుంచి తిరుమలకు వచ్చే భక్తులు రోజువారీగా సుమారుగా 90వేలమంది వరకు ఉంటుంది. ఇంతమంది కొండపైకి చేరుకుంటే సర్వదర్శనం సమయం కూడా 12గంటలు పైగానే పడుతుంది. ఈ నేపథ్యంలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ విధానాన్ని అమలుచేసేందుకు నిర్ణయించామన్నారు. నవంబర్ 1నుంచి తిరుపతిలో టోకెన్లు జారీ మొదలవుతుందని తెలిపారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సాఫీగా, సంతృప్తిగా తక్కువ సమయంలో ఇష్టదైవమ్ దర్శనం చేయించేలా దీనివల్ల దోహదపడుతుందన్నారు. టోకెన్లు పొందిన భక్తులు అదే రోజు ఆ సమయానికి కొండకు చేరుకుంటే వసతి ఇబ్బందులు తగ్గుతాయనేది టిటిడి అభిప్రాయం. సామాన్యభక్తులు సులభంగా స్వామివారిని దర్శనం చేసుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు. సామాన్యభక్తులకు సత్వరందర్శనం చేయించేందుకు వీలుగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీ జరుగుతుందన్నారు. భక్తులు తమకు సంబంధించి ఆధార్‌కార్డుతో తిరుపతికి వస్తే టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు అందుకునేలా చూస్తారు.



## ప్రాణదాన ట్రస్ట్‌కు కోటి విరాళం

**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పేదరోగులకు మెరుగైన వైద్యసేవల్లో భాగంగా శస్త్రచికిత్సలు, ఇతరత్రా వైద్యసేవలందించేందుకు వీలుగా అమలు చేస్తున్న ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాకు చెందిన పారట్ హోసియార్ సంస్థ అధినేత సంజయ్‌రాఠి కోటి రూపాయలు విరాళాలను అందించారు.టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఈ చెక్కును రాఠికుటుంబంతోకలసి అందజేశారు. దాతకు శ్రీవారి దర్శనంలో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు.

## శ్రీవారి బూందీపోటు యాంత్రీకరణ! సాధ్యాసాధ్యాలపై సుదీర్ఘచర్చ



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకన్నదర్శనం తరూవాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదం తయారీలో వినియోగించే బూందీతయారీకి యాంత్రీకరణ అవసరంపై తిరుమలలో శుక్రవారం సమీక్షించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి నేతృత్వంలో ముగ్గురు సభ్యులు కమిటీ నరసింహామూర్తి. జగన్నాధరావు, శేషశైలేంద్ర, బాంబినో ఎండి సుబ్రమణ్యం, హీట్ కంట్రోల్ ఇండస్ట్రియల్ ఎక్విప్‌మెంట్ ,వేదిక్ ప్యాక్ సిస్టమ్స్ ప్రతినిధులతో తిరుమల అన్నమయ్యభవనంలో సుదీర్ఘంగా చర్చించారు. బూందీ తయారీలో యాంత్రీకరణకు గల అవకాశాలు, ఆపరేటింగ్ మెకానిజంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ జగన్మోహన్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, డిప్యూటీ ఇఓ హరీంధ్రనాథ్, పోటు ఎఇఓ పార్ధసారధి పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభం

**రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ ఐ.పోలవరం నుండి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల మీదుగా రూపుదిద్దుకోనున్న 516 ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభమైనాయి. ఈజాతీయ రహదారి నిర్మాణ పనులను రంపచోడవరం డివిజన్‌లో మొదటిగా కాంట్రాక్టరు శుక్రవారం జెడ్డంగి గ్రామంలో పూజలను చేసి ప్రారంభించారు. రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున మడేరు సమీప ప్రాంతంలో పాతరోడ్డు ప్రక్కన ప్రొక్లయిన్‌తో పనులను చేపట్టారు. రహదారి కుడిప్రక్కన ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. గ్రామశివారున కొలతలు ప్రకారం రోడ్డు వెడల్పుకు



జెడ్డంగి గ్రామశివారున రోడ్డు పనులను చేస్తున్న దృశ్యం

అవసరమైన పనులను చేస్తున్నారు. ఈసందర్భంగా హైవే ఏఇ చక్రవర్తి మాట్లాడుతూ అనంతపూర్‌కు చెందిన ఎస్.ఆర్.సి వారికి హైవే రహదారి నిర్మాణానికి టెండరు ఖరారు అయ్యిందన్నారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి పాత విశాఖజిల్లా కాకరపాడు వరకూ 71.12 కి.మీ. జాతీయ రహదారి నిర్మాణంలో పొలాలు, చెట్లు, ఇళ్ళు తొలగింపునకు ఇచ్చే నష్టపరిహారాల చెల్లింపులు అన్నీ కలిపి రూ.568.12 కోట్లు వెచ్చించడం జరుగుతుందన్నారు. ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి మండల శివారు వరకూ 164 ఎకరాల ప్రవేటు భూములు, 350 ఎకరాల ప్రభుత్వ భూములు, 7 కి.మీ,అటవీప్రాంతం, 2,700 చెట్లు తొలగించాల్సి ఉంటుందని అధికారులు ఇప్పటికే ధ్రువీకరించారు. సుమారు 100 సం. చరిత్ర గల ఆర్‌అండ్‌బి రోడ్డు జాతీయ రహదారి రూపాంతరం చెందనుంది.

# రైల్వేజోన్ పరిధిలో కీలక సెక్షన్లలో తుది స్థితి సర్వేలు

### - పడమటి గుంతకల్లు-మల్లప్పగేట్ మధ్య ఫ్లైఓవర్ సర్వేకై రూ.24 లక్షలు

### - గుంతకల్లు-బళ్లారి నంచెర్ల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.42 లక్షలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్‌పరిధిలో ఇప్పటికే రూ.29.011 కోట్లరూపాయల వ్యయంతో రైలుమార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణకై తుది సర్వే పనులను చేపట్టేందుకు రైల్వే శాఖ నిర్ణయించిన విషయం విధితమే. రైల్వేజోన్‌పరిధిలోని సికింద్రాబాద్, నాందేడ్, గుంతకల్లు డివిజన్ల పరిధిలో కీలకమైన సెక్షన్లను గుర్తించి, వీటిలో చేపట్టనున్న తుది స్థితి సర్వే పనుల వివరాలను రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల మేరకు.. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని సికింద్రాబాద్-వాడి సెక్షన్‌లోని సనత్ నగర్-లింగంపల్లిల మధ్య 14.12 కిలోమీటర్ల 3వ రైల్వే లైన్‌ను నిర్మించేందుకు భూ సేకరణ తుది సర్వే పనులకై రూ.28.24 లక్షలు, ధరూల్-తాండూరుల మధ్య 20.64 కి.మీ.ల 3వ రైల్వే లైన్ సర్వేకై రూ.41.28 లక్షలు, చిట్‌గిద్ద, వికారాబాద్‌ల మధ్య 9.93 కి.మీల 3వ రైల్వే లైన్ సర్వేకై రూ.19.86 లక్షలు, నవాన్దిగి-మల్‌ఖైడ్‌రోడ్‌ల మధ్య 29.50 కి.మీల 3వరైల్వేలైన్ సర్వేకై రూ.59 లక్షలు, సికింద్రాబాద్-సనత్‌నగర్‌ల మధ్య 19.18 కి.మీ.ల 3వ రైల్వే లైన్‌సర్వేకై రూ.38.36లక్షల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది. వెరసి మొత్తం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ముఖ్యమైన 05 రైల్వే సెక్షన్లకు సంబంధించి మొత్తం 93.37 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాలకు తగిన ప్రాధాన్యతనిచ్చి రూ.01,86,74000లను రైల్వే బోర్డుమంజూరు చేసింది. అలాగే సికింద్రాబాద్-ఖాజీపేట సెక్షన్‌లో రఘునాథపల్లె-ఆలేర్‌లమధ్య 28 కి.మీ.ల 3వ రైల్వే లైన్ సర్వే పనులకై రూ.56లక్షలు, భువనగిరి-బీబీనగర్‌లమధ్య 15కిమీ.ల డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించిన సర్వే పనులకై రూ.38 లక్షలు, పోకనరసింహ-గంగాఖేర్‌ల మధ్య 19 కి.మీ.ల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.38 లక్షలు, గంగాఖేడ్-వడ్గావన్నిల మధ్య 15 కి.మీల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.30 లక్షలు, వడ్గావున్నిల-పర్లీలమధ్య 17 కి.మీల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.34 లక్షలు, వికారాబాద్ రైల్వే స్టేషన్లలో 03 కి.మీ బైపాస్ రైల్వేలైన్ సర్వేకై రూ.06 లక్షలు, గుంతకల్లు-బళ్లారి రైలు మార్గాన్ని అనుసంధానం చేసే నంచెర్ల 21 కి.మీ.ల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.42 లక్షలు, పడమటి గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య నూతనంగా నిర్మించనున్న 12 కి.మీల ఫ్లైఓవర్ సర్వేకై రూ.24 లక్షలు, పర్లీ వైద్యనాథ్‌లో 3 కి.మీల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.6లక్షల చొప్పున మొత్తం 10 పనులకు సంబంధించి 152 కిలోమీటర్ల సర్వే పనులకై 03.04 కోట్ల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది. ఈ సర్వే పనులు తగిన ప్రాధాన్యతనిచ్చి త్వరిత గతిన పూర్తి చేయాల్సిందిగా రైల్వే బోర్డు ఈ మేరకు ఆదేశించింది.

## మన్మాడ్-ముద్ఖేడ్-డోన్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా కామారెడ్డి-మనోహరబాద్ మధ్య విద్యుత్ రైలు మార్గాన్ని పూర్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** దక్షిణమధ్య రైల్వేలోని మున్మాడ్-ముద్ఖేడ్6డోన్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ డివిజన్‌లోని కామారెడ్డి-మనోహరబాద్‌ల మధ్య 67 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గం పనులు పూర్తయ్యాయి. మిషన్ విద్యుదీకరణలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జోన్‌పరిధిలో విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మన్మాడ్-ముద్ఖేడ్-డోన్‌ల మధ్య 783 కిలోమీటర్ల రైలు మార్గాన్ని విద్యుదీకరించేందుకు 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ.865 కోట్ల రూపాయలతో మంజూరు చేసింది. ఇందులో భాగంగా, ఇప్పటికే సికింద్రాబాద్-ఉందానగర్, ఉందానగర్-మహబూబ్‌నగర్, డోన్-కర్నూలుల మధ్య విద్యుత్ రైలు మార్గంపనులు పూర్తయ్యాయి. కాగా ప్రస్తుంక ఆమారెడ్డి మనోహరబాద్‌ల మధ్య 67 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గంపనులను దక్షిణ మధ్య రైల్వేపూర్తి చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులో భాగంగా నిజామాబాద్- జనకంపేట-బోధన్లమధ్య 26 కిలోమీటర్లను ఈఏడాదిమార్చిలో పూర్తి చేసిన విషయం విధితమే.

# బంగారు విభూదిపట్టీ మాయం ఘటనపై సమగ్ర విచారణ

### - దోషులపై చర్యలు తప్పవు
### - రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి కొట్టు సత్యనారాయణ

**కాణిపాకం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి భక్తులు సమర్పించిన బంగారు విభూది పట్టీ మాయం ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొంటామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. కాణిపాకం ప్రధాన ఆలయ మహా కుంభాభిషేకం సందర్భంగా ఆగస్టు 21వ తేదీ తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన బంగారు గుడి స్వామిజీ శ్రీ నారాయణి అమ్మన్ సుమారు 18 లక్షల రూపాయల విలువైన 320 గ్రాముల బంగారు విభూది పట్టీని స్వయంగా స్వామి వారికి కానుకగా సమర్పించారు. కుంభాభిషేకం రోజున స్వామి వారు కుంభాభిషేక ఉత్సవాల్లో పాల్గొని ఈ విభూది పట్టీని స్వామి వారికి అలంకరించడానికి ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ నిబంధనల ప్రకారం భక్తులు సమర్పించిన కానుకలు, విరాళాలకు సంబంధించి అప్పటికప్పుడే రసీదులను అందజేయాల్సివుంది. అయితే ఆగస్టు 21వ తేదీ ప్రముఖ స్వామి నారాయణి అమ్మన్ అందించిన భారీ కానుక బంగారు విభూది పట్టీకి ఎటువంటి రసీదు ఇవ్వకుండా ఆలయ అర్చకుడు తన వద్ద వుంచుకొన్నాడు. నెల రోజులైనా తమ కానుకలకు రసీదు ఇవ్వకపోవడంతో వేలూరు శ్రీపురం బంగారుగుడి నిర్వాహకులు దీనిపై ఆరా తీశారు. దీంతో అప్పటికప్పుడు ఆలయ అధికారులు ఈ విభూది పట్టీ ఎక్కడ వుందనే విషయంపై అర్చకులను ప్రశ్నించడంతో విభూది పట్టీని తన వద్ద వుంచుకొన్న అర్చకుడు ఆలయ అధికారులకు అప్పగించాడు. దీంతో సెప్టెంబర్ 21వ తేదీ బంగారు విభూది పట్టీకి సంబంధించి ఆలయ అధికారులు రసీదు అందజేశారు. ఈ విషయంను మీడియాకు తెలియకుండా ఆలయ అధికారులు సైతం గోప్యంగా వుంచారు. ఎట్టకేలకు గత నాలుగు రోజుల క్రితం ఈ విషయం బయటికి పొక్కడంతో కాణిపాకం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను పత్రికా విలేకరులు విభూది పట్టీ మాయం ఘటనను ఆయన దృష్టికి తీసుకువచ్చి వివరణ కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ కానుకకు సంబంధించి రసీదు ఇవ్వడానికి ఎందుకు ఆలస్యం అయ్యిందనే విషయంపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకొంటామన్నారు. బాధ్యులపై తీసుకున్న చర్యలను మీడియాకు వెల్లడిస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. అలాగే గత కొద్ది రోజుల క్రితం ఆలయంలో స్వామి వారి ప్రత్యేక అభిషేకం టిక్కెట్టు ధరలను రూ.700 నుండి రూ.5 వేలకు పెంచడానికి ప్రజాఅభిప్రాయ సేకరణ పేరిట నోటీసులు విడుదల చేసిన ఆలయ ఇఓను వెంటనే బదిలీ చేసి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆలయంలో ఆర్జిత సేవా టిక్కెట్టు ధరలను మంత్రి, కమీషనర్ అనుమతి లేకుండా పెంచరాదని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అలాగే అన్నదాన భవన్‌లో భక్తులకు ఆకుల్లో అన్నప్రసాద వితరణ చేయాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ రోజు నుండి ఈ కార్యక్రమం అమలులోకి రావాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే స్వామి వారికి సంబంధించిన ఆస్తులు, సొత్తులు వంటి వాటిని స్వామి వారికే చెందాలనేది తన అభిప్రాయమని ఆ మేరకే చర్యలు వుంటాయని మంత్రి సత్యనారాయణ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు ఎంఎస్ బాబు, ఆరణి శ్రీనివాసులు, ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఓ రాణాప్రతాప్‌పాల్గొన్నారు.

# రాయలసీమ ఆత్మగౌరవ ప్రదర్శన కాదు.. రాజకీయ ప్రదర్శన

### - ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి నేతలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** నేడు నగరంలో స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో జరిగే రాయలసీమ ఆత్మగౌరవ మహా ప్రదర్శన కేవలం రాజకీయ ప్రదర్శన తప్ప ఇందులో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు జి.భానుప్రకాష్‌రెడ్డి,సామంచి శ్రీనివాస్‌లు స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు బిజెపి జిల్లా కార్యదర్శి వరప్రసాద్,లీగల్ సెల్ కన్వీనర్ అజయ్‌కుమార్‌లతో కలిసి మాట్లాడుతూ తిరుపతిలో జరగబోయేది రాయలసీమ ఆత్మగౌరవ ప్రదర్శన [illegible] రాయలసీమకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన నయవంచన ప్రదర్శన అని మండిపడ్డారు.ఎన్నిలకు ముందు అమరావతే ఏకైక రాజధాని అని ప్రజలను నమ్మించి గద్దెనెక్కి అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానులంటూ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.ఈ మూడున్నరేళ్లలో రాయల సీమలో ఎన్ని ప్రాజెక్టులను పూర్తి చేశారు?వాటికి మీరు విడిల్చిన నిధులెంత అని ప్రశ్నించారు.2019లో కడప స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన చేసి మూడున్నరేళ్లు దాటినా ఎందుకు దానిని పూర్తి చేయలేకపోయారన్నారు.కృష్ణా యాజమాన్య బోర్డును రాయలసీమకు రానీయకుండా విశాఖకు ఎందుకు తరలించారో చెప్పాలన్నారు.రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు గతంలో రాష్ట్రాన్ని పాలించారు.ఇక్కడ ఏం అభివృద్ధి జరిగింది?వారి కోవలోనే నేడు జగన్ పాలన సాగుతోంది.సకాలంలో కాలువల నిర్మాణం చేసి ఉంటే 6 నుండి 7 టిఎంసిల వరదనీరు సముద్రం పాలయ్యేవా,వేల ఎకరాల భూములు ఎండిపోయేవా అని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వనందునే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు నిలిచిపోవడం వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం చేసే ర్యాలీలు,సభలకు ప్రజలను బెదిరించి, ప్రలోభాలకు గురిచేసి రప్పించుకుంటున్నారు తప్ప ప్రజలు స్వచ్ఛందంగా రావడానికి ఇష్టపడటంలేదన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులకు సాగు,తాగునీరు అందించాలని ఏమాత్రం సోయిలేదని అన్నారు. అమరావతిలో ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ, అమరావతిని కమ్మరావతి అని గేలి చేస్తూ, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ధ్వజమెత్తారు.



29-10Pg10exHMNWJQE:Layout 1 10/29/22 12:06 AM Page 1



# టి20 ప్రపంచకప్‌కు వరుణుడి శాపం



GROUP 1

| POS | TEAM | NET RR | POINTS |
|---|---|---|---|
| 1 | NEW ZEALAND | +4.450 | 3 |
| 2 | ENGLAND | +0.239 | 3 |
| 3 | IRELAND | -1.169 | 3 |
| 4 | AUSTRALIA | -1.555 | 3 |
| 5 | SRI LANKA | +0.450 | 2 |
| 6 | AFGHANISTAN | -0.620 | 2 |

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో వర్షం ఆధిపత్యం కొనసాగుతోంది. వరుణుడి ఆటంకంతో దిగ్విజయంగా నాలుగోమ్యాచ్ కూడా మిగిలిపోయింది ఒక్కరోజే రెండు మ్యాచ్‌లు రద్దుచేయించాడు. ఆస్ట్రేలియా ఇంగ్లండ్ జట్ల మ్యాచ్ ఒకటి అయితే ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ జట్లమధ్య జరగాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా ఒక్క బంతి పడకుండానే రద్దయ్యాయి. మెల్‌బోర్న్ వేదికగానే జరగాల్సిన ఈరెండు మ్యాచ్‌లు వర్షానికి తోడు నిర్వాహకులు అలసత్వం కారణంగా జరగలేకపోయాయని క్రికెట్ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఈప్రపంచ కప్‌ను వర్షం శాసిస్తోందని, ఇలా వర్షం కారణంగా

## ఒకేరోజు రెండు మ్యాచ్‌ల రద్దు

ఇన్ని మ్యాచ్‌లు రద్దవడం ఇదే తొలిసారని అభిమానులు కామెంట్‌చేస్తున్నారు. ఒక్కగ్రూప్‌వన్‌లోనే మూడు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దవడంతో గందరగోళం నెలకొంది.

ముఖ్యంగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు సెమీస్ అంచుకు చేరుకోలేని పరిస్థితి ఉంది. అంతేకాకుండా ఐర్లాండ్ వంటి చిన్నదేశాలకు మార్గం సులువయింది. మూడుమ ఆ్యచ్‌లు రద్దవడంతో గ్రూప్‌వన్‌లో మూడు జట్లు ఏడేసి పాయింట్లతో సూపర్12ను ముగించే అవకాశం ఉంది. దాంతో సెమీస్ చేరేజట్లు మెరుగైన రన్‌రేట్‌సాధించడం కీలకమైంది. ప్రస్తుతం గ్రూప్‌వన్‌లో కివీస్ మూడు పాయింట్లతో టాప్‌లో ఉంటే ఇంగ్లండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ నాలుగు జట్లు ఒక్కో విజయం సాధించడంతోపాటు రద్దయిన మ్యాచ్‌లుకారణంగామరోపాయింట్ సాధించాయి. రెండుపాయింట్లతో శ్రీలంక ఐదోస్థానంలో ఉండగా ఆఫ్ఘన్ రెండుమ్యాచ్‌లు రద్దవడంతో చివరిస్థానంలో ఉంది. వర్షం కారణంగా మూడు మ్యాచ్‌లు రద్దవడం కారణంగా సెమీస్ ఛాన్స్‌లు న్యూజిలాండ్ ఆసీస్‌లకే ఎక్కువ ఉన్నాయి. కివీస్‌కు 61శాతం, ఆసీస్‌కు 37శాతం శ్రీలంకకు 34శాతం ఉంది. కివీస్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో శ్రీలంక, ఇంగ్లండ్, ఐర్లాండ్‌లతో ఆడుతుంది. ఈమూడుజట్లలో ఇంగ్లండ్‌తో కివీస్‌కు గట్టిపోటీ ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల్లో మెరుగైన రన్‌రేట్‌తో రెండు గెలిచినా కివీస్‌కు ఛాన్స్ ఉంటుంది. ఒకటికంటే ఎక్కువ ఓడినా రద్దయినా ఇంటిదారిపడుతుంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంకతో ఆడుతుండగా ఈరెండు మ్యాచ్‌లను భారీ తేడాతో గెలవాల్సి ఉంది. వర్షంకారణంగా కివీస్‌తో మ్యాచ్‌రద్దవడంతో ఆసీస్ అన్యాహ్యంగారేసులోకి వచ్చింది. కీలక ఇంగ్లండ్‌తో ఆడాల్సిన మ్యాచ్ వర్షంతో రద్దయింది. ఇకపై మ్యాచ్‌లు ఐర్లాండ్, ఆఫ్ఘన్‌లతో తలపడుతుంది. ఈరెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలుసాధిస్తే ఆసీస్‌కు తిరుగుండదు. గ్రూప్‌వన్‌లో సేఫ్‌గా ఉన్న జట్టు కివీస్ అయితే ఇంగ్లండ్, ఆస్ట్రేలియాకు ఛాన్స్ ఉంది. ఎలంక అనూహ్య విజయాలుసాధిస్తే రేసులోకి వస్తుంది.




## ఇలాగే ఉంటే సెమీస్‌కు కూడా చేరలేం

### పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ నిర్వేదం

**పెర్త్:** టి20 ప్రపంచకసప్ 2022 రసవత్తరంగా సాగుతోంది. మద్యమద్యలో వర్షం అడ్డుపడుతున్నప్పటికీ ఆజోష్ మాత్రం తగ్గట్లేదు. ప్రత్యేకించి చిన్నజట్లు తడాఖా చూపుతున్నాయి. గతంలో ఐర్లాండ్ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించగా ఇప్పుడిక జింబాబ్వే వంతువచ్చింది. టైటిల్ హాట్‌ఫేవరేట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. ఈ రెండు విజయాలు టి20 ప్రపంచకప్ 2022 దశదిశను మార్చేసాయి. వర్షం కూడా దీనికి తోడు కావడంతో పాయింట్ల పట్టిక తలకిందులైంది. పాకిస్థాన్‌కు జింబాబ్వే ఇచ్చిన షాక్ మామూలుస్థాయిలో లేదు. తేరుకోలేకపోతోంది బాబర్ ఆజమ్‌సేన.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ప్రభావం జట్టుపై తీవ్రంగాపడింది. భారత్ చేతిలో పరాజయాన్ని చవిచూడటం ఒక ఎత్తయితే జింబాబ్వేను గెలవలేకపోవడం మరోఎత్తుగా ఉంది. ఓటమిని జీర్ణించుకోలేకపోతోంది. జట్టు మొత్తాన్ని నిరుత్సాహానికి గురిచేసింది ఈ పరాజయం. ఓటమి మిగిల్చిన నిరాశ ఆవరించింది ఆజట్టుకు డ్రెస్సింగ్‌రూమ్‌లో. ఈస్థితిలో పాక్ తన తదుపరిమ్యాచ్‌ను 30వ తేదీ ఆడుతోంది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆరంభం అవుతుంది. పెర్త్‌స్టేడియంలో నెదర్లాండ్స్‌ను ఢీకొడుతోంది. టి20 ప్రపంచకప్‌లో తనజట్టు ప్రస్థానంపై బాబర్ మాట్లాడుతూ సెమీ ఫైనల్స్‌కు వెళ్లలేమని అది కష్టం అని తేల్చిచెప్పేసాడు. నిజాయితీగా ఒప్పుకుంటున్నట్లు తెలిపాడు. సెమీస్ చేరే అవకాశాలు లేవన్నాడు. టోర్నమెంట్‌లో ముందడుగు వేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి ఉందని దానికోసం కష్టపడుతున్నామని వరుస ఓటములు తమను నిరాశకు గురిచేశాయనే విషయం అంగీకరిస్తున్నట్లు బాబర్ చెప్పాడు.

## చీటింగ్ చేసినా గెలవలేకపోయిన పాక్




**మెల్‌బోర్న్:** భారత్‌తోజరిగిన ఉత్కంఠపోరులో చివరి బంతికి ఓడిన పాకిస్థాన్ జింబాబ్వేపైనా చివరి బంతికి ఓటమి పాలయింది. తొలిమ్యాచ్‌లో టార్గెట్‌ను కాపాడుకోలేకపోయిన పాక్ రెండోమ్యాచ్‌లో లక్ష్యాన్ని ఛేదించడంలో తడబడింది. జింబాబ్వేపై ఆరుబంతుల్లో పాక్ విజయానికి 11 పరుగులు అవసరం కాగా తొలి బంతికి మూడు రెండో బంతికి నాలుగు మూడో బంతికి ఒకపరుగు వచ్చాయి. మూడు బంతుల్లో 3 పరుగులుచేస్తే పాక్‌దే విజయం. నాలుగో బంతి డాట్‌బాల్‌కావడంతో ఐదో బంతికి మిడాఫ్ మీదుగా భారీ షాట్ ఆడేందుకుయత్నించి నవాజ్ క్యాచౌట్ అయ్యాడు. ఒత్తిడికి లోనయిన పాక్ చివరి బంతి విజయానికి మూడు పరుగులు అవసరం అయ్యాయి. ఎలాగైనా రెండుపరుగులుతీసి మ్యాచ్‌ను టైగా ముగించాలని పాక్ బ్యాటర్లు భావించారు. షాహీద్ ఆఫ్రదీకి బౌలర్ బంతిని వేయడానికిముందే నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న మహ్మద్ వసీం జూనియర్ క్రీజ్‌వదిలి రెండుగజాల దూరం ముందుకువెళ్లాడు. షాహీన్ షాట్ ఆడగానే వసీం వేగంగాపరుగుపూర్తిచేసి మరో రన్‌కోసం వెనుదిరిగాడు. ఫీల్డర్ బంతిని స్ట్రైకర్ ఎండ్‌కు విసరడంతో షాహీన్ రనౌట్ అయ్యాడు. ఒక్కపరుగు తేడాతో మ్యాచ్ జింబాబ్వే సొంతం అయింది. గతంలో ఇంగ్లీష్ బ్యాటర్‌ను భారత క్రికెటర్ దీప్తిశర్మ మన్కడింగ్‌ద్వారా రనౌట్‌చేస్తే పాక్‌మాజీలు అభిమానులు ఆమెను తప్పుపట్టారు. ఇపుడు మాత్రం విజయం కోసం పాక్‌బ్యాటర్‌క్రీజ్‌వదిలి ముందుకు వెళ్లినా ఎవరూ నోరుమెదపడంలేదు. అదే మన అశ్విన్‌చేసి ఉంటే ఎన్ని విమర్శలు చేసేవారో చెప్పలేమని భారతఫాన్స్ ధ్వజమెత్తుతున్నారు.



## పాక్ బ్యాడ్ కెప్టెన్ బాబర్

### షోయబ్ అక్తర్ ధ్వజం

**మెల్‌బోర్న్:** జింబాబ్వేచేతిలో ఒకే ఒక్క పరుగుతేడాతో ఓటమి చవిచూసిన పాక్‌జట్టుపై ఆదేశ అభిమానులు మాజీ క్రికెటర్లు ధ్వజమెత్తుతున్నారు. కెప్టెన్ బాబర్‌ఆజమ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. బాబర్ తీరు వల్లేతమ జట్టు ఓడిందని ఆరోపిస్తున్నారు. జింబాబ్వే చేతిలో ఓటమి తనను తీవ్రంగా బాధించిందన్నాడు. పాకిస్థాన్ సెమీస్ చేరే అవకాశాలు మూసుకుపోయాయయని అక్తర్ అభిప్రాయపడ్డాడు. జట్టులో యావరేజ్ ఆటగాళ్లు ఉన్నందువల్లే ఇలాంటి ఫలితం వచ్చిందన్నాడు. అలాంటి వాళ్లను పక్కనపెట్టాలని తాను రెండునెలలముందే సూచించినప్పటికీ మేనేజ్‌మెంట్ వినిపించుకోలేదన్నాడు. పాకిస్థాన్‌కు ఓ బ్యాడ్‌కెప్టెన్ ఉన్నాడు. ఆతడి సారథ్యంలో నిలకడగా విజయాలు సాధించలేమని అక్తర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. ఫకర్‌జమాన్‌లాంటి ఆటగాడిని ఓపెనర్‌గా రానీయకుండా బాబర్ పక్కనపెట్టాడని అక్తర్ ఆరోపించాడు. నవాజ్‌చివరిబౌలింగ్ వేసిన మూడు మ్యాచ్‌ల్లోను పాక్ ఓడిందని అక్తర్ గుర్తుచేసాడు.

## రెండుదేశాల జట్లలో ఆడిన రిప్పన్ రికార్డ్

**మెల్‌బోర్న్:** న్యూజిలాండ్‌క్రికెటర్ మైకేల్ రిప్పన్ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. రెండుదేశాలు అంటే న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన తొలి క్రికెటర్‌గా రికార్డుల కెక్కాడు. మైకెల్ రిప్పన్ దక్షిణాఫ్రికాలోజన్మించాడు. చిన్నతనంలోనే కటుంబం నెదర్లాండ్స్‌కు వలసవెళ్లింది. ఇక రిప్పన్ నెదర్లాండ్స్‌లోక్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. 2012లో తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడిన మైకెల్‌రిప్పన్ 2013లో నెదర్లాండ్స్‌తరపున అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. డచ్ జట్టుతరపున తొమ్మిది వన్డేలు, 18 టి20 మ్యాచ్‌ల్లోప్రాతినిధ్యం వహించాడు. అయితే ఇటీవలే కుటుంబంతో న్యూజిలాండ్‌లో స్థిరపడిన మైకెల్ రిప్పన్ స్కాట్లాండ్‌తో మ్యాచ్ సందర్భంగా కివీస్ తరపున డెబ్యూమ్యాచ్ ఆడాడు.

## జింబాబ్వే వికెట్ల కింగ్ సికిందర్ రజా



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే ఎవరూ ఊహించని టాలెంట్‌చూపిస్తోంది. క్వాలిఫయర్ మ్యాచ్‌ల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్‌లపై గెలిచి సూపర్12కు అర్హత సాధించిన జింబాబ్వే పెద్దజట్లకు షాకిచ్చే ఆటతీరు కనబరుస్తోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా పాకిస్థాన్‌పై ఒక్క పరుగు తేడాతో గెలుపొంది సంచలనం సృష్టించింది. జింబాబ్వే విజయాల్లో కీలకపాత్ర ఆజట్టు స్పిన్ ఆల్‌రౌండర్ సికందర్‌రజాది. టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే గెలిచిన మూడు మ్యాచ్‌ల్లో సికందర్ రజానే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో 48బంతుల్లో 82 పరుగులుచేసిన సికందర్ జింబాబ్వే 174/7 చేయడంలో కీలకపాత్రపోసించాడు. ఆమ్యాచ్‌లో మూడు ఓవర్లు బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చిన రజా ఒక వికెట్ తీసాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో జింబాబ్వే ఓడినప్పటికీ రజా మూడు వికెట్లు తీసాడు. బ్యాటర్లు వైఫల్యంతో మ్యాచ్‌చేజారింది. స్కాట్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో నాలుగుఓవర్లలో 20 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసిన రజా బ్యాటింగ్‌లోనూ అదరగొట్టాడు. 23 బంతుల్లో 40 పరుగులుచేసి జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. రజా దూకుడుగా ఆడటంతో 133 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే 18.3 ఓవర్లలో ఛేదించింది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో రజా డకౌట్‌కాగా ఆమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ విఫలం అయినా వరుస బంతుల్లో షాదాబ్, హైదర్ ఆలీని పెవిలియన్‌చేర్చిన సికిందర్ మరుసటి ఓవర్‌లో తొలిబంతికి షాన్‌మసూద్‌ను ఔట్‌చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

# వాణిజ్యం

## మారుతి సుజుకి నికర లాభం రూ.2,062 కోట్లు

**ముంబై, అక్టోబరు 28:** భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి బంపర్ లాభాలను సాధించింది. ఈ యేడాది రెండవ త్రైమాసికంలో నికర లాభం నాలుగు రెట్లు పెరిగి రూ.2,062 కోట్లకు చేరుకుంది. రూ.1,935 కోట్ల అంచనాలను అధిగమించింది. త్రైమాసికంలో ఆదాయం దాదాపు 46శాతం పెరిగి రూ.29,931 కోట్లకు చేరుకుంది. అనుకున్న అంచనాల కంటే రూ.29,558 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. త్రైమాసికంలో మొత్తం అమ్మకాల పరిమాణం మునుపటి సంవత్సరం కంటే 36శాతం ఎక్కువగా ఉంది. అంటే నికరంగా 5,17,395 యూనిట్లు పెరిగింది. వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచన కంటే ముందు ఆదాయాలు మూడు రెట్లు పెరిగి 2,770 కోట్ల రూపాయలకు చేరుకోవడంతో కార్యాచరణ పనితీరు పూర్తిగా మెరుగుపడింది. అయితే ఈ యేడాది సమీక్షిస్తున్న త్రైమాసికంలో




ఆపరేటింగ్ మార్జిన్ 509 బేసిస్ పాయింట్లు 9.25 శాతానికి పెరిగింది. త్రైమాసికంలో కంపెనీ నిర్వహణ పనితీరులో కూడా మంచి మెరుగుదల కనిపించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ మార్జిన్లు మంచి జంప్‌ను నమోదు చేశాయి. త్రైమా సిక ఫలితాల తర్వాత స్టాక్‌లో కూడా కొనుగోళ్లు కనిపించాయి. చివరి గంట ట్రేడింగ్‌లో ఈ షేరు 3శాతానికి పైగా పెరిగింది. అమ్మకాల శాతం ప్రకారం ముడిసరుకు ధర సంవత్సరానికి 390 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇతర ఖర్చులు 190 బిపిఎస్ తగ్గాయని కంపెనీ తెలిపింది. మెరుగైన వినియోగం, లాభదాయకత మెరుగుపడిన డిమాండ్ కారణంగా పెరిగిన విక్రయాలతో మంచి లాభాలను అందుకున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,746.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 203.01 పాయింట్లు పెరిగి 59,959.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 49.85 పాయింట్లు లాభపడి 17,786.80 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్ర బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. భవిష్యత్తుపై సానుకూల వృద్ధి అంచనాల నేపథ్యంలో నారాయణ హృదయాలను




షేరు ఇంట్రాడేలో 9శాతానికి పైగా పెరిగింది. చివరకు 4.77 శాతం లాభపడి 766 రూపాయల వద్ద నిలిచింది. ఇన్ఫీబీమ్‌కు పేమెంట్స్ లైసెన్స్ ఇవ్వడానికి ఆర్‌బిఐ అంగీకరించింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 19.72 శాతం పెరిగి 17.30 రూపాయలకు చేరింది. సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించిన టాటా కెమికల్స్ షేరు 4.73 శాతం క్షీణించి 1,132 రూపాయల వద్ద స్థిరపడింది.

## నిరాశపరచిన అమెజాన్ ఫలితాలు

**ముంబై, అక్టోబరు 28:** అమెరికాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలను అందుకోలేకపోయింది. అలాగే నాలుగో త్రైమాసికంలో స్వల్ప వృద్ధిని అంచనా వేసింది. దీంతో మార్కెట్ అనంతర ట్రేడింగ్‌లో ఆ కంపెనీ షేరు విలువ 13 శాతం మేర పడింది. ఈ క్రమంలో నియామకాలను కూడా తగ్గించుకోవాలని ఆ కంపెనీ చూస్తోంది. అమ్మకాల్లో క్షీణత, మాంద్యం భయాల




నేపథ్యంలో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా సంస్థలు నియామకాలను తగ్గించుకుంటామని ప్రకటించడం విశేషం. మూడ త్రైమాసిక ఫలితాల్లో అమెజాన్ 127.10 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ప్రకటించింది. ఆదాయం 19శాతం వృద్ధిని నమోదు చేసినప్పటికీ, వాల్‌స్ట్రీట్ అంచనాలు అందుకోలేకపోయింది. దీనికి తోడు నాలుగవ త్రైమాసికంలో రెవెన్యూ 140 బిలియన్ డాలర్ల నుంచి 148 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని కంపెనీ అంచనా వేసింది. అనలిస్టుల 155.15 బిలియన్ డాలర్లు అంచనాలకు ఇది దూరంగా ఉండడం నిరాశపరిచింది. దీంతో షేరు విలువ కుంగింది. ఈ క్రమంలోనే కొన్ని వ్యాపారాల్లో నియామకాలను నిలిపివేయాలని అమెజాన్ నిర్ణయించింది. మూడు త్రైమాసికంలో మధ్యస్థాయి అమ్మకాలు నమోదు కావడం, విదేశీ కరెన్సీ ద్వారా ఎదురవుతున్న సవాళ్లు నాలుగో త్రైమాసికంపై ప్రభావం చూపనున్నాయని అమెజాన్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బ్రెయిన్ ఒల్సావ్స్కీ చెప్పారు.

## ట్విట్టర్ మాజీ సిఇఒకు రూ.3.37 లక్షల కోట్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రపంచ బిలియనీర్, ఎలాన్ మస్క్ మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్నారు. అయితే ఈ డీల్‌ను పూర్తి చేసిన వెంటనే కీలక ఎగ్జిక్యూటివ్ లపై వేటు వేయడం సంచలనం సృష్టించింది. 44 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.3.37 లక్షల కోట్లు టేకోవర్ డీల్ తర్వాత ట్విట్టర్ మాజీ సిఇఒ పరాగ్ అగర్వాల్, సిఎఫ్‌వో నెడ్ సెగల్, చీఫ్ లీగల్ ఆఫీసర్ విజయ గద్దె తొలగింపు తర్వాత భారీ మొత్తం అందుకోబోతున్నారు. ముఖ్యంగా భారత సంతతికి చెందిన పరాగ్ అగర్వాల్‌కు సుమారు 42 మిలియన్ డాలర్ల అత్యధిక చెల్లింపును అందుకోబోతోన్నారు. మొత్తంగా తొలగించిన టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 88 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఐఐటి బాంబే, స్టాన్‌ఫోర్డ్ పూర్వ విద్యార్థి పరాగ్ అగర్వాల్ 2011లో ట్విట్టర్‌లో చేరారు. 2017 నుంచి ట్విట్టర్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసరుగా ఉన్న ఆయనకు గత యేడాది నవంబర్‌లో సిఇఒ నియమించింది కంపెనీ. 2021 నాటికి పరాగ్ మొత్తం పరిహారం 30.4 మిలియన్ డాలర్లు. కాగా ట్విట్టం స్వాధీనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ట్విట్టర్ సిబ్బందిలో 75శాతం లేదా 5,600



మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గతంలో నివేదికలు పేర్కొన్నాయి. ట్విట్టర్ పునర్వ్యవస్థీకరణతో పాటు, ఉద్యోగులపై వేటు తప్పదనే అంచనాలొచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని ఇటీవల ట్విట్టర్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మస్క్ ట్విట్టర్ ఉద్యోగులతో హామీ ఇచ్చారు. అయితే మస్క్ టేకోవర్, కీలక ఉద్యోగులపై వేటు తర్వాత ఉద్యోగులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు.

## 65% మెటా షేర్ల పతనం

**వాషింగ్టన్, అక్టోబరు 29:** సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. కంపెనీ వరుసగా రెండో త్రైమాసికంలోనూ తక్కువ ఆదాయాలను నమోదు చేయడంతో కంపెనీకి కష్టాలు మరింత పెరిగాయి. పైగా కంపెనీ ఆదాయం గతంతో పోలిస్తే 4 శాతం మేర తగ్గింది. ప్రస్తుతం ఇది 27.71 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో మెటా షేర్లు వాల్‌స్ట్రీట్‌లో భారీగా పతనం అవుతున్నాయి. ఒక్కరోజే మెటా షేర్ ఏకంగా 25 శాతం పతనమైంది. దీంతో



ఈ యేడాది కంపెనీ షేర్లు ఏకంగా 65 శాతం వరకు పతనం అయ్యాయి. కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా ఆవిరై 67 బిలియన్ డాలర్లకుపైగా విలువ హరించుకుపోయింది. ఈ క్రమంలో మెటావర్స్‌పై కంపెనీ వృధా ఖర్చు చేస్తోందంటూ ఆల్టిమీటర్ కేపిటల్ సిఇఒ బ్రాడ్ గర్స్నర్ మార్క్ జుకర్‌బర్గ్‌కు లేఖ రాశారు. దేశంలోని ప్రఖ్యాత ప్రైవేట్ రంగం బ్యాంకు కోటక్ మహీంద్రా హెడ్ ఉదయ్ కోటక్ ఫేస్‌బుక్‌పై తొలిసారిగా ట్విట్టర్‌లో స్పందించారు. కేవలం ఒక్కరోజు షేర్లు 25శాతం పతనమయ్యాయని, అమెజాన్ షేర్లు కూడా ఇదే దారిలో పయనిస్తాయన్నారు.

## ట్విట్టర్‌ను కైవసం చేసుకున్న మస్క్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నేపథ్యంలో భారతప్రభుత్వం స్పందించింది. యజమానులు ఎవరైనా సరే, దేశ చట్టాలను అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది. యజమానులతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమ సంస్థలు అనుసరించాల్సిన నిబంధనలు, చట్టాలు అలాగే కొనసాగుతాయి అని ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించినట్లు తెలిసింది. అలాగే ట్విట్టర్‌లో నిషేధం ఎదుర్కొంటోన్న వారి గురించి ప్రభుత్వం ఏం ఆలోచిస్తుందని అడగ్గా, మంత్రి పరోక్షంగా స్పందించారు.



కొన్ని నెలల సంప్రదింపులు తర్వాత అతి త్వరలో సవరణ చేసిన కొత్త ఐటి నిబంధనలు విడుదల కానున్నాయని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న నకిలీ వార్తలను ప్రసారం చేసేలా ఉన్న కొన్ని కంటెంట్లను, ఖాతాలను సామాజిక మాధ్యమం నుంచి తొలగించాలని ట్విట్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ రెండేళ్లలో పలుమార్లు ఆదేశించింది. అయితే వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమం అంగీకరించడం లేదని కేంద్రం ఆరోపిస్తోంది. ఇది ప్రభుత్వం, సామాజిక మాధ్యమ సంస్థ మధ్య విభేదాలకు దారితీసింది. కాగా వివిధ పరిణామాల మధ్య ఎట్టకేలకు ఆ సంస్థ కొనుగోలు ప్రక్రియను మస్క్ పూర్తి చేశారు.

## సెంచరీ టెక్స్‌టైల్స్ నికర లాభం రూ.70కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ సెంచరీ టెక్స్‌టైల్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 59శాతం పెరిగి రూ.70కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో కేవలం 44 కోట్ల రూపాయలు ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా 1,034 కోట్ల రూపాయలు నుంచి 1,242 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే మొత్తం వ్యయాలు 972 కోట్ల రూపాయల నుంచి రూ.1125 కోట్లకు చేరాయి. కంపెనీ టెక్స్‌టైల్స్, పల్ప్, పేపర్, రియాల్టీ బిజినెస్‌లను నిర్వహిస్తున్న విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.